ఆదివారం గత వారంలోని ముఖ్యాంశాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 340, పేజీలు : 10+6 వెల : 6.50


చైనాలో జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు, 19 మంది మృతి

జోషిమఠ్ వైపరీత్యంపై ఉన్నతస్థాయి సమీక్ష

5లో

## శిశుమరణాల నియంత్రణకు
# ఇక ప్రత్యేక చర్యలు



- పిహెచ్‌సిలకు అందుబాటులోకి రానున్న ఇన్‌క్యుబేటర్లు
- గర్భిణులకు నిర్దేశిత పౌష్టికాహారం
- అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి వ్యాక్సినేషన్
- పిల్లలకు 9+1 వ్యాక్సిన్‌లు అందజేత: సిఎం జగన్

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపి ప్రభుత్వం రాష్ట్రంలో శిశు మరణాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. పిల్లల్లోను, తల్లుల్లోను రక్తహీనత సమస్యను తగ్గించే దిశలో కార్యాచరణ చేపట్టింది. గ్రామీణ, పట్టణ, నగరాల ప్రాంతాల్లో ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతే కాకుండా కాన్పులు కచ్చితంగా ప్రభుత్వాస్పత్రుల్లో జరగడానికి వీలుగా చర్యలు చేపట్టింది. ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకున్న గర్భిణీలకు రూ. నాలుగువేలకు పైగా ఖర్చుల నిమిత్తం ఇస్తోంది. బిడ్డ సంరక్షణకు అవసరమైన అన్ని అనుబంధ వస్తువులను అందజేస్తోంది. రాష్ట్రంలో శిశు మరణాలను నియంత్రిచేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రసూతి వైద్యసేవలను పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. శిశు మరణాలను గణనీయంగా తగ్గించడానికి వీలుగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఇన్‌క్యుబెటర్లు వంటి సదుపాయాలు విస్తృతంచేయాలని సూచించారు. అంతేకాకుండా కాన్పు సమయానికి గర్భిణీలను సమీపఆస్పత్రులకు చేర్చేందుకు వీలుగా రవాణా సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రసూతి వైద్యసేవలను పూర్తి స్థాయిలో అందుబాటులో గర్భిణీలకు ఆస్పత్రుల్లో ప్రసవాలు జరగడానికి వీలుగా అనువైన రీతిలో ప్రాథ

≫2



ఆదివారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కళ్యాణ్

## జిఒ-1పై టిడిపి, జనసేన
# ఉమ్మడి పోరాటం

ఆ చీకటి జిఒను ఉపసంహరించేదాకా ఉద్యమం

జగన్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై కేంద్రం జోక్యం కోరుతాం

హైదరాబాద్‌లో చంద్రబాబుతో పవన్ భేటీ

కుప్పం అంశంపై బాబుకు పవన్ సంఘీభావం

నేడో, రేపో భవిష్యత్కార్యాచరణ ప్రకటించే అవకాశం

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల తీసుకొచ్చిన జిఒ నెంబర్ 1ను విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది చీకటి జీవో అని, దీనిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న విపక్షాలు పోరాటానికి సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారంనాడు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో టిడిపి అధినేత నివాసంలో ఈ సమావేశం జరిగింది. సుమారు రెండున్నర గంటల పాటు వీరిద్దరి భేటీ కొనసాగింది. ఇటీవల కుప్పంలో జరిగిన ఘటనల దృష్ట్యా చంద్రబాబుకు ఆయన కలుసుకున్న పవన్ సంఘీభావం తెలిపారు. ఏపీలోని తాజా రాజకీయ పరిణామాలపై వీరిద్దరూ చర్చించుకున్నారు అనంతరం చంద్రబాబు, పవన్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌ను

≫2

# ఆలయ నిధులు స్వాహా?

## నందలూరు ఆలయంలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

టిటిడిలో విలీనమవుతుందని తెలిసే చేశారా!



**రాజంపేట అర్బన్, జనవరి 8 ప్రభాతవార్త :** భక్తులు తమ ఇష్టదైవానికి హుండీలో సమర్పించిన సొమ్ముకు లెక్కలు లేవు. ఇష్టారాజ్యంగా నిధులు ఖర్చు చేశారు. ఆలయాన్ని టిటిడిలో విలీనం చేస్తారని ముందే వార్తలు వెలువడడంతో బరితెగించారు. ఖర్చుల పేరుతో స్వామి సొమ్ము దిగమింగారు. పాలకవర్గం ఉన్నా లెక్కలు చెప్పలేదు. పాలకవర్గం ఫిర్యాదు చేసినా దిక్కులేదు. కీలక స్థానంలో ఉన్న ఇద్దరు అధికారులు అక్రమాల విషయం తెలిసినా ప్రేక్షకపాత్ర పోషించారు. ఫలితంగా భక్తుల సొమ్ము కర్పూరంలా కరిగిపోయింది. విలీనం తంతు ముగియడంతో అక్రమాల భాగోతం బయట పడు తోంది. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా దేవుని సొమ్మే దిగమింగిన వివరాల్లోకి వెళితే రాష్ట్రంలోనే వైష్ణవ ఆలయాల్లో ప్రాచీనమైన పురాతనమైన ఆలయంగా అన్నమయ్య జిల్లాలోని నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం ఒకటి. కోరిన కోర్కెలు తీర్చే దేవునిగా సౌమ్యనాథుని భక్తులు నమ్ముతారు. ఆలయం చుట్టూ 108 సార్లు ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. అందుకే ఇష్టదైవానికి కానుకలు సమర్పిస్తారు. ఇలా సమర్పించిన కానుకలనే కొందరు అక్రమమార్కులు దుర్వినియోగం చేసినట్లు సమాచారం. గత రెండేళ్లుగా సౌమ్యనాథస్వామి ఆలయాన్ని తిరుపతి తిరుమల దేవస్థానంలో విలీనంచేసేందుకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లి కార్జునరెడ్డి ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే తండ్రి మేడా రామక్రిష్ణారెడ్డి టిటిడి పాలకమండలి సభ్యునిగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రయత్నం జరుగుతోంది. తర్వాత ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కూడ పాలకమండలి సభ్యునిగా నియమించినప్పుడు విశ్వప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నమే గత యేడాది నాటికి ఫలించింది. తిరుమల తిరుపతి దేవస్థానం గత యేడాది నవంబరు 20న సౌమ్యనాథ ఆలయాన్ని టిటిడిలో విలీనం చేసే ప్రక్రియ ముగిసింది. ఆలయంలో కీలక అధికారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్. పాలకవర్గం ఉన్నా చెక్

≫2

## విశాఖ పౌరుడినవుతా..

అది నా చిరకాల వాంఛ: చిరంజీవి



**విశాఖపట్నం, జనవరి 8:** తాను విశాఖపట్నంలోనే స్థిరపడి, విశాఖ పౌరుడినవుతానని మెగాస్టార్ చిరంజీవి తన మనసులో మాటను బహిర్గతం చేశారు. ఇటీవలే తాను ఇంటిస్థలం కూడా కొనుగోలు చేశానని చిరంజీవి వెల్లడించారు. భీమిలీ రోడ్డులో ఇల్లు కట్టుకుంటానని కూడా మెగాస్టార్ స్పష్టం చేశారు. విశాఖ పౌరుడు కావాలన్నది తన చిరకాల వాంఛ అని ఆయనఅన్నారు. విశాఖవాసులు విశాల మనస్కులని ఆయన అన్నారు. త్వరలోనే మరో సారి విశాఖ

≫2

## హైదరాబాద్ పరిశ్రమలో
# భారీ అగ్నిప్రమాదం

ముగ్గురు కార్మికులు మృతి

**పటాన్‌చెరు, జనవరి 8, ప్రభాతవార్త:** మైలాన్ పరిశ్రమలోని గిడ్డంగిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చందిన ఘటన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని గడ్డపోతారం గ్రామ పరిధిలోని మైలాన్ పరిశ్రమలో చోటుచేసుకుంది. పరిశ్రమలోని గిడ్డంగిలో రామెటీరియర్ డ్రమ్ములో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. మృతుల వివరాలు పశ్చిమ బెంగాల్‌కి చెందిన పరితోష్ మెహాతా (40), బీహార్‌కి చెందిన రంజిత్ కుమార్ (27), అసిస్టెంట్ మేనేజర్ లోకేశ్వరారవు (38) లు చెందినట్లు పోలీసులు తెలిపారు.

స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని, అగ్నిమాపక సిబ్బంది మండలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక సీఐ సురేందర్‌రెడ్డి నేతృత్వంలోని పోలీసుల బృందం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కాగా ఇలాంటి సంఘటనలు ఈ మధ్య కాలములో సర్వ సాధారణంగా మారాయని వెలుగులోకి వచ్చిన సంఘటనలే తెలుస్తున్నాయని, లోలోపల జరిగిన ఘటనల విషయాలను పరిశ్రమల యాజమాన్యాలు గాని సంబంధిత అధికారులు గాని బయటకు పోకుండా చుస్తున్నా రని స్థానికులు ఆరోపిస్తున్నారు.



## ఉత్తర భారతంలో పెరిగిన
# చలి తీవ్రత

ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

**న్యూఢిల్లీ, జనవరి 8:** ఉత్తర భారత రాష్ట్రాల్లో చలి తీవ్రం కావడంతో ఆయా రాష్ట్రాలు పాఠశాలల సెలవుల్ని పొడిగించాయి. ఢిల్లీలో ఆదివారం కనిష్ఠ ఉష్ణోగ్రత 1.9 డిగ్రీలు నమోదైంది. దాంతో, అనేక విమానాలను రద్దు చేశారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. తాజాగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల సెలవుల్ని ఈ నెల 15 వరకూ పొడిగించాలని ఆదేశించింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు ఈనెల 15 వరకూ చలి కాలపు సెలవుల్ని ప్రకటించారు. తాజా ఉత్తర్వులు జారీకాని పక్షంలో ప్రైవేట్ పాఠశాలల్ని ఈ నెల 9న తెరవాలని గత షెడ్యూల్ ప్రకారం నిర్ణయించారు. చలికితోడు పొగమంచు అధికం కావడంతో ఢిల్లీతోపాటు పంజాబ్, హర్యానాలకు రెడ్ అలర్ట్, రాజస్థాన్, బీహార్‌లకు ఆరెంజ్ అలర్ట్‌ను భారత వాతావరణశాఖ (ఐఎండి) ప్రకటించింది. దాంతో, హర్యానాలోనూ పాఠశాలల సెలవుల్ని ఈ నెల 15 వరకూ పొడిగించారు. కాగా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాల్లోనూ పాఠశాలల సెలవుల్ని ఈ నెల 14 వరకూ పొడిగించారు.

# 'వైకుంఠా'నికి సామాన్య భక్తులు దూరం!

## దర్శనాలు ఇక మూడు రోజులే..

టోకెన్లు ఉన్నా, సగటున 20 వేల మంది తిరుమలకు రాలేని భక్తులు!



**తిరుమల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర మైన ధనుర్మాసంలో కలి యుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామి కొలువైన తిరుమల ఆల యంలో మోక్షమార్గం వైకంఠద్వార దర్శనాలకు రోజువారీగా ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులే రావడం లేదని టిటిడి వర్గాలు ఒక అంచనాకు వచ్చాయి. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 1వతేదీ నుంచి నిరంతరాయంగా రోజుకు 50వేల టోకెన్లు లెక్కన పదిరోజులకు 5లక్షల టోకెన్లు టిటిడి అధికారులు జారీ చేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేల టిక్కెట్లు లెక్కన పదిరోజుకు 2.50లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి ట్రస్ట్ క్రింద రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేలు, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు రోజుకు వెయ్యిమందికి ఉచిత దర్శనాలు ఇలా కేటాయిం చారు. ఇందులో ఎంతో విశేషమున్న జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3వ తేదీ వైకుంఠ ద్వాదశి పర్వదినాల రోజుల్లో కూడా భక్తుల నుంచి ఆశించిన స్పందన కనిపించ లేదు. ఆ రెండురోజులు ప్రత్యేకించి రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు స్వయంగా వచ్చిన వారికి తగిన ప్రాధాన్యతను బట్టి వైకుంఠ దర్శనాలు కల్పించారు. జనవరి 4వతేదీ నుంచి పూర్తిస్థాయిలో సిఫార్సు లేఖలు రద్దుచేసి, విఐపి దర్శనాలను నిలుపుదలచేశారు. ఇందుకు తగ్గట్లు తిరుమలలో భక్తుల రద్దీ లేకున్నా ఏకంగా వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో దాదాపు నాలుగైదు గంటలు నిరీక్షింపజేసి ఆ తరువాత భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఇదీ సామాన్యభక్తులు కొండకు రావడానికి వెనుకడుగు వేశారనే చర్చ ఉంది. ఇక రెండవ కారణంగా ఏకంగా 1వతేదీ నుంచి వరుసగా 6వతేదీ వరకు జారీచేసేసిన వైకుంఠద్వార దర్శన టోకెన్లను అందుకున్న తెలుగురాష్ట్రాలకు చెందిన భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తిరుపతిలో నాలుగు రోజులు ఉండటానికి వీలులేక వెనుదిరిగిన వారు ఉన్నారనేది తెలుస్తోంది. ఇంకా పలు కారణాలతో సామాన్యభక్తులు తిరుమలకు చేరుకోలేకపోయారని భావిస్తు న్నారు. గత వారంరోజులుగా వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే ఆదివారం సాయంత్రం 7గంటల వరకు 44వేలమంది భక్తులు వైకుంఠ దర్శనం చేసుకున్నారు. శనివారం 7వతేదీ రాత్రి 62,856 మంది భక్తులు వైకుంఠ దర్శనం చేసుకోగలిగారు. 6వతేదీ శుక్రవారం 45,887మంది, 5వతేదీ గురువారం 47,781మంది, 4వతేదీ బుధవారం 61,116మంది, 3వతేదీ మంగళవారం 71,924మంది,

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

2లో






ఆదివారం హర్యానాలోని కురుక్షేత్రలో రాహుల్ పాదయాత్ర దృశ్యం

# ఉమ్మడి పోరాటం

≫ గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు. ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలుత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కుప్పంలో జరిగిన ఘటనల నేపథ్యంలో చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు కలిశానని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, శాంతిభద్రతలు తదితర అంశాలపై చర్చించామని తెలిపారు. ప్రజల వదవదలు వెళ్లకుండా ప్రతిపక్ష నేతలను నియంత్రించేందుకే జీవో నెంబర్ 1 పేరుతో చీకటి జీవో తెచ్చారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జ్ఞాన లేని మంత్రి వ్యవహారం. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న విధానాలపై వారి దగ్గరకు వెళ్తుంటే సీఎం జగన్ పోలీసు రాజ్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్సార్సీపీ నేతలు చేసే విమర్శలన్నింటికీ ఈనెల 12న జరిగే సభలో సమాధానమిస్తామని, ప్రభుత్వ విధానాలను టిడిపితో కలిసి ఉమ్మడిగా అడ్డుకుంటామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాలపై ఎలా పోరాడాలనేదానిపైనే ప్రధానంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో చర్చించినట్లు టిడిపి అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్యంలో జరగకూడనివి జరుగుతున్నాయని, విశాఖలో ఆంక్షలు పేరుతో పవన్ కళ్యాణ్‌ను హింసించారని,ఇప్పటంలో అక్కడి ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లినా అలాగే వ్యవహరించారని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్యం సజావుగా ఉంటే ఎన్నికల్లో పొత్తులు గురించి ఆలోచించవచ్చుని, ఇప్పుడు ప్రజా వ్యతిరేక ప్రభుత్వం ఆటకట్టించాలన్నారు.ఇందుకు జనసేనతో కలిసి సమిష్టిగా కృషిచేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై కేంద్ర జోక్యం కోరతామని,ఇక్కడ జరుగుతున్న ఆటవిక విధానాలను కేంద్ర పెద్దలకు వివరిస్తామన్నారు. ముఖ్యమంత్రి పోలీసు రాజ్యం చేస్తున్నాడన్నారు. అతన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలనే దృక్పథంతో పవన్‌తో చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని ఇప్పటికే ఈ ఇద్దరు నేతలు కొద్ది నెలల కిత్రం విజయవాడ నోవాటెల్ హోటల్‌లో చర్చించుకున్నారు. మీడియా వేసిన ప్రశ్నలకు స్పందిస్తూ రాజకీయంగా పొత్తు మాటలు ఎలా ఉన్నా,ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కలిసి పోరాటం చేస్తామని ప్రకటించారు.

ఇదిలా ఉండగా, టిడిపి నిర్వహించిన కందుకూరు, గుంటూరు పార్టీ కార్యక్రమాల్లో విషాదం చోటు చేసుకుంది. 11 మంది మరణించారు. ఈ ఘటన అనంతరం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై జాతీయ, రాష్ట్ర, మున్సిపల్ పంచాయతీరాజ్ రహదారులపై సభలు, ర్యాలీలకు అనుమతించేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు కచ్చితమైన షరతులతో అనుమతి ఇవ్వొచ్చునని పేర్కొంది. ఈ మేరకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీరాజ్, రహదారులు పూర్తిగా ప్రజల రాకపోకలు,సరుకు రవాణా కోసమే ఉపయోగించాలని స్పష్టంచేసింది. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో సభల నిర్వహణకు ప్రత్యామ్నయ ప్రదేశాలను ఎంపిక చేయాలని, రహదారులకు దూరంగా, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సరైన ప్రదేశాలను ఎంపిక చేయాలని పేర్కొంది. కాగా, జీవో నెంబర్-1పై న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ఇక ప్రత్యేక చర్యలు

≫మిక ఆరోగ్యకేంద్రాలను విస్తృతం చేస్తున్నారు. ప్రసవానికి ముందు, అనంతరం చూలింతలు, బాలింతలకు వైద్య సేవలు మెరుగైన దిశలో తీసుకోవాలనిరాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రులకు వైద్య సేవలకు వెళ్లే గర్భిణులు ఇకపై ఆటో కోసమో, బస్సు కోసమో ఎదురు చూడాల్సిన పనిలేదు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఇంటివద్దకే వాహనాన్ని పంపించే ఏర్పాట్లు చేస్తోంది. ఆపదలో ఉన్న వారికోసం ఇప్పటికే 108 వాహనాలు పని చేస్తున్నాయి. పల్లెల్లో మందులివ్వడానికి 104 వాహనాలున్నాయి. ప్రసవానంతరం తల్లిబిడ్డలను ఇంటికి తీసుకెళ్లేందుకు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు నడుస్తున్నాయి. గర్భిణులు ప్రసవానికి ముందు ఆస్పత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే రవాణా సౌకర్యం లేదు. దీనికోసం ఇప్పుడు కొత్తగా వాహనాలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. గర్భిణులు 9 నెలల కాలంలో విధిగా నాలుగు దఫాలు వైద్య పరీక్షలకు వెళ్లాలి. దీన్నే యాంటీనేటల్ చెకప్స్ అంటారు. ఈ సమయంలో ప్రతిగ్రామంలో ఉన్న గర్భిణులకు ఇంటివద్దకే వాహనాలను పంపిస్తారు. గర్భిణి ఎప్పుడు వైద్యసేవలకు వెళ్లాలో స్థానికంగా ఆశా వర్కర్‌కు, ఎఎన్ఎంకు అవగాహన ఉంటుంది. వీళ్లు ఆ సమయానికి మెడికల్ ఆఫీసర్‌కు ఫోన్‌చేసి, వాహనాన్ని ఇంటివద్దకే రప్పించి దాన్లో ఆస్పత్రికి పంపిస్తారు.

వైద్య పరీక్షలు పూర్తయ్యే వరకు వాహనం అక్కడే ఉండి తిరిగి ఇంటివద్దకు చేరుస్తుంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసారు. గర్భిణులకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించే వాహనాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉంటాయి. ఎఎన్ఎం లేదా ఆశా కార్యకర్త ఎవరైనా డాక్టరుకు ఫోన్ చేయగానే ఆ గర్భిణీ ఇంటివద్దకే వాహనాన్ని పంపిస్తారు. గర్భిణీ ప్రయాణానికి వీలుగా ఉండేలా తుఫాన్ వాహనాన్ని ఎంపిక చేసినట్లు తేలింది. రాష్ట్రంలో ఏటా 7 లక్షలకు పైగా ప్రసవాలు జరుగుతుండగా, అందులో 3 లక్షల మంది ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నారు. వీళ్లలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలవారే. రవాణా సౌకర్యం లేక వైద్య పరీక్షలకు వెనుకాడుతున్నారు. ఉచిత రవాణా కల్పిస్తే ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలకు వచ్చే అవకాశం ఉంది.ప్రభుత్వం తీసుకుని వచ్చిన వాహన సదుపాయం వలన ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయని కుటుంబ ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, సమస్యలున్నపుడు మందులు తీసుకోవడం వల్ల సుఖప్రసవాలు జరగడమే కాకుండా మాతా శిశు మరణాలుకూడా తగ్గే అవకాశం ఉంటుంది. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాం అందించేందుకు సంపూర్ణపోషణ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేస్తున్నారు.. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. ఈ విషయాన్నే సీఎం జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యసేవాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో పలు పర్యాయాలు సూచించారు. తాజాగా వైద్యశాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రసవాలు సురక్షితంగా జరపడానికి వీలుగా తాజాగా అందుబాటులోకి వచ్చిన వైద్యవిధానాలను అందుబాటులోకి తీసుకుని రావాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్న విషయం తెలిసిందే! ప్రతి ప్రాథమిక కేంద్రం యాంటినేటల్ వైద్యసేవలు అందుబాటులోకి రావాలన్నారు.సీహెచ్‌సీలో సిజెరియన్ శస్త్రచికిత్సలు చేసే దిశలో వైద్య నియమకాలుండాలన్నారు. బాలింతలను, చూలింతలను గుర్తించి వారికి అవసరమై సేవలు అందించే దిశలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు అందుబాటులో ఉండాలన్నారు. పిల్లలు నెలలు నిండని పరిస్థితుల్లో పుట్టిన ఇతర సమస్యలు తలెత్తిన తట్టుకునే దిశలో ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అందుబాటులో ఉండే విధంగా ఇన్‌క్యూబేటర్లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు.పిల్లలకు అప్పుడే పుట్టిన దగ్గర నుంచి వ్యాక్సినేషన్ చేస్తున్నారు.నిమోనియా తదితర సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు, పిల్లలకు నిర్దిష్ట వ్యవధిలో 9+1 మొత్తం 10 ప్రాణాంతక వ్యాధులను నియంత్రించే దిశలో వ్యాక్సినేషన్ అందుబాటులోకి తీసుకుని వచ్చారు.



ప్రమాదంలో తుక్కుతుక్కైన వాహనం

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**కట్టంగూర్, జనవరి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి (65)పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు అక్కడి కక్కడే మృతిచెందగా. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకివెళితే జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ఖమ్మంనకు చెందిన ఓ కుటుంబానికి చెందిన బంధువులు హైదరాబాద్‌లో జరిగే వలీమాడిన్నర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో హైద్రాబాద్ నుంచి ఖమ్మం వెళ్తుం దగా నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం డివైడర్‌ను ఢీకొని అదుపు తప్పి పక్కనేవున్న చెట్టును ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఎం.డి.ఇద్దాత్(21), ఎస్.కె.సమీపర్ (21), ఎస్.కె.యాసిన్(18)లు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా ప్రమాదంలో మరో నలుగురు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేనిఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందిన మహ్మద్ సోహైల్ సొంత సోదరిని హైద్రాబాద్‌కు ఇచ్చి వివాహం జరిపించగా హైద్రాబాద్‌లోని మొయినాబాద్‌లో జరిగిన వలీమా డిన్నర్‌కు ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు ఇన్నోవా కారులో తరలివెళ్లారు. శనివారం రాత్రి ఫంక్షన్‌ను చూసుకొని అదేరాత్రి తిరిగి ఖమ్మంనకు బయలు దేరారు. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం స్టేజిసమీపంలోనికి చేరుకునే సరికి వారు ప్రయాణిస్తున్న వాహనం డివైడర్‌నుఢీకొట్టి చెట్టును తాకి బోల్తాపడింది. దీంతో కారులోవున్న ఎండి ఇద్దాత్, ఎస్.కె.సమీర్, ఎస్.కె.యాసిన్‌లు తీవ్రంగా గాయపడి అక్కడేకక్కడే మృతిచెందగా డ్రైవర్ అర్షద్‌అలీ, ఎస్.కె.కలీమ్, ఎస్.కె.సలీమ్‌లు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## విశాఖ పౌరుడినవుతా..

వస్తానని, ఇల్లు కట్టుకునేందుకే వస్తానేమో అంటూ 'వాల్తేరు వీరయ్యచి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తన ప్రసంగాన్ని చిరంజీవి ముగిం చారు. యువకుడిగా ఉన్నపుడు సినిమాల్లో అవకా శాల కోసం చెన్నై వెళ్లిన చిరంజీవి..అక్కడ ఉన్నపుడే మెగాస్టార్‌గా ఎదిగారు. ఆ తర్వాత తెలుగు సినీ రంగం హైదరాబాద్‌కు షిఫ్ట్ కావడంతో.. కుటుంబంతోసహా తానూ ఇక్కడికి చేరుకున్నారు. తన ముగ్గురు వారసులు పెళ్లిళ్ల చేసుకొని ఎవరిదారిలో వారు స్థిరపడ్డారు.

### వారం - వర్జ్యం

**9-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాషాఢ
విదియ ఉ.07-20; ఆశ్లేష పూర్తి
వర్జ్యం మ.03-31 ల 04-53
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# నిధులు స్వాహా

≫పవర్ ఇఒకే ఉంటుంది. అందువల్ల ఆలయానికి వచ్చిన నిధులు ఏమి ఖర్చు చేయాలన్నా ఇఒకే అధికారం ఉంటుంది. అయితే పాలకవర్గం ఆదేశాలు కూడ ఇఒ పరిస్థితులను బట్టి నడుచుకోవాల్సి ఉంటుంది. అయితే ఆలయాన్ని టిటిడిలో విలీనం చేస్తారన్న సమాచారం 2021లోనే పెద్దఎత్తున ప్రచారం జరగడంతో ఆలయానికి చెందిన నిధులు క్రమంగా దారి మళ్లడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం ఎక్కడా బయటకు పొక్క కుండా జాగ్రత్తలు పడినట్లు తెలుస్తోంది. ఒకదశలో పాలకవర్గం ఆలయాన్ని టిటిడిలోకి విలీనం కాకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించే ప్రయత్నం కూడ చేసింది. ఈ క్రమంలోనే ఏ మేరకు బ్యాంకులో నిధులు ఉన్నాయనే విషయం చర్చకు దారితీసింది. ఫలితంగానే నిధుల దుర్వినియోగం జరిగిందన్న విషాయాలు బయటపడ్డాయి. ఆలయ నిధులు నందలూరు కెనరాబ్యాంకుశాఖలో ఖాతా నంబరు 5796101001126లో జమ చేస్తారు. ఈ ఖాతాను పరిశీలిస్తే విలీనమైన 4 రోజుల తర్వాత అంటే గత యేడాది నవంబరు 24 నాటికి కేవలం 39305 మాత్రమే సొమ్ము నిల్వ ఉన్నట్లు స్పష్టమవుతోంది. అసలు 2021 నుంచి ఏ మేరకు నిధులు బ్యాంకులో నిల్వ ఉన్న విషయాన్ని విచారణ చేస్తే అసలు విషయం బయట పడుతుంది. సుమారు 60 లక్షల పైబడి నిధులు ఉన్నట్లు సమాచారం.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:08/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 487427
2nd Prize Rs.7000/- 04404
3rd Prize Rs.3500/-
33724 33831 34920 40896 61169
61837 62600 63479 76114 82224
4th Prize Rs.200/-
2253 2666 3803 4250 4286 4742 4906
6900 7795 8964
5th Prize Rs.100/-
0205 0742 3021 5802 8151 8161 8446
8502 8599 8726
6th Prize Rs.50/-
0020 1237 2729 4380 6181 8430 9365
0156 1485 2776 4533 6452 8436 9588
0279 1496 2825 4606 6462 8598 9597
0454 1498 2972 4633 6694 8606 9637
0458 1706 2985 4721 6808 8718 9663
0478 1824 3256 4879 6820 8747 9669
0590 1878 3287 5593 7085 8759 9715
0723 1963 3501 5658 7117 8771 9734
0779 2056 3752 5702 7175 8865 9852
0923 2090 3927 5714 7247 8924 9925
1080 2243 3948 5715 7292 9008
1130 2318 4075 5746 7670 9076
1147 2392 4085 5783 7816 9102
1204 2433 4357 5927 8136 9233
1206 2452 4362 6060 8246 9301

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 732884
2nd Prize Rs.7000/- 91134
3rd Prize Rs.3500/-
04164 05409 08056 24537 35416
36666 47638 62683 71313 90765
4th Prize Rs.200/-
0574 1804 3260 4319 5364 5369 6232
7052 7785 9232
5th Prize Rs.100/-
0393 1861 2574 4071 5693 5778 5846
7940 8330 9079
6th Prize Rs.50/-
0024 1307 2692 3773 5663 6538 8909
0048 1623 2734 4250 5686 6698 8916
0138 1767 2817 4275 5772 6833 8965
0263 1878 2932 4488 5802 7056 9085
0401 1953 2938 4567 5830 7214 9103
0439 2158 3002 4694 6034 7998 9127
0624 2204 3091 4943 6052 8124 9135
0637 2292 3095 4952 6086 8475 9149
0717 2374 3282 5094 6096 8508 9269
0801 2392 3510 5135 6119 8516 9880
0839 2485 3679 5175 6127 8540
0840 2491 3684 5264 6184 8567
0889 2496 3693 5276 6230 8620
0905 2598 3700 5362 6341 8623
1285 2690 3717 5363 6469 8778

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:08/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 529660
2nd Prize Rs.7000/- 55872
3rd Prize Rs.3500/-
24693 30283 31638 36827 48984
52432 58304 70017 81773 91857
4th Prize Rs.200/-
0425 1055 2029 2520 3359 4232 4751
5189 5723 7505
5th Prize Rs.100/-
0137 0622 1414 2499 3661 4120 5413
5687 6894 8547
6th Prize Rs.50/-
0038 1558 3367 4581 5886 7236 8831
0039 2077 3411 4623 6040 7349 8842
0135 2079 3486 4651 6128 7394 9222
0267 2115 3622 4933 6151 7404 9244
0300 2210 3628 4944 6152 7464 9252
0389 2288 3638 5026 6405 7592 9575
0491 2311 3663 5111 6471 7672 9696
0547 2431 3952 5129 6495 7894 9804
0558 2494 4053 5193 6531 8101 9901
0600 2685 4219 5198 6602 8162 9970
0701 2851 4272 5362 6620 8264
0864 2852 4315 5381 6829 8408
1168 2879 4394 5490 7010 8599
1280 2963 4468 5671 7097 8670
1459 3187 4550 5752 7196 8820

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 168543
2nd Prize Rs.7000/- 11342
3rd Prize Rs.3500/-
16824 25345 32592 47746 66606
69219 70165 81836 95229 97248
4th Prize Rs.200/-
1528 1677 1889 3698 4179 4274 6632
6751 7780 9516
5th Prize Rs.100/-
0015 1452 2355 3290 4126 4628 5768
7893 8500 9729
6th Prize Rs.50/-
0083 0900 2528 3945 5248 7274 9380
0175 0943 2703 3987 5260 7484 9455
0332 0947 2767 4049 5267 7488 9465
0362 1186 2826 4082 5270 7500 9537
0384 1315 2905 4100 5336 8345 9551
0395 1474 3145 4236 5368 8351 9655
0436 1597 3208 4270 5546 8358 9662
0561 1712 3233 4409 5660 8453 9748
0578 1795 3235 4422 5731 8739 9782
0604 1841 3320 4455 6050 8825 9920
0647 1937 3389 4456 6099 9061
0655 1973 3585 4831 6351 9221
0658 2030 3713 4901 6713 9267
0781 2414 3906 4916 6800 9274
0798 2477 3907 5121 6978 9302

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:08/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 646875
2nd Prize Rs.7000/- 65765
3rd Prize Rs.3500/-
08477 22120 22621 32052 41326
59014 84305 85354 87689 90758
4th Prize Rs.200/-
0134 1615 2836 4364 4735 4887 8224
9057 9502 9691
5th Prize Rs.100/-
0196 0495 1896 3511 3836 4000 8599
8643 8989 9688
6th Prize Rs.50/-
0208 1841 3307 4471 6337 7718 9133
0234 1860 3352 4491 6401 7847 9165
0310 1927 3658 4507 6419 7915 9289
0439 2021 3692 4581 6421 8115 9417
0441 2095 3763 4583 6596 8204 9426
0779 2259 3798 4727 6707 8390 9617
0848 2357 3839 4962 6765 8620 9660
0940 2553 3897 5287 7059 8627 9851
0995 2572 3913 5592 7097 8808 9922
1093 2625 3938 5630 7170 8871 9977
1133 2681 3954 5738 7338 8876
1310 2929 3966 5865 7393 8916
1319 3053 4052 5877 7432 9015
1396 3056 4148 6197 7510 9056
1544 3219 4163 6324 7622 9109

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 819832
2nd Prize Rs.7000/- 21577
3rd Prize Rs.3500/-
06994 14540 30768 32290 38323
72008 79066 83247 97461 97956
4th Prize Rs.200/-
1134 1957 3123 5485 6139 6557 6762
8507 9044 9055
5th Prize Rs.100/-
0042 0496 1901 2154 3628 3879 5259
6683 7234 8171
6th Prize Rs.50/-
0038 1681 3136 4431 5770 7788 8864
0092 2047 3434 4479 6419 7970 8981
0096 2106 3507 4652 6460 8029 9093
0155 2142 3533 4817 6497 8085 9321
0391 2155 3590 5033 6575 8120 9352
0404 2179 3606 5064 6766 8310 9474
0518 2233 3641 5097 6901 8312 9775
0677 2329 3646 5251 6949 8351 9794
0751 2419 3743 5263 7163 8364 9916
0818 2477 3904 5270 7215 8472 9981
1104 2565 3931 5295 7442 8515
1400 2577 4202 5532 7557 8550
1472 2621 4409 5735 7568 8706
1586 2712 4414 5742 7695 8777
1596 3039 4428 5763 7748 8863

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:08/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 945157
2nd Prize Rs.7000/- 43480
3rd Prize Rs.3500/-
02861 12550 26570 47341 53104
72141 74094 74853 82057 84329
4th Prize Rs.200/-
1459 1823 3458 3631 4334 4707 5775
7525 7570 8884
5th Prize Rs.100/-
0373 0453 2859 3675 7391 7725 7897
8282 9073 9984
6th Prize Rs.50/-
0189 1799 3592 4725 6516 8002 9037
0264 1927 3609 4736 6560 8026 9053
0326 2203 3626 4887 6579 8030 9068
0678 2219 3691 5064 6960 8261 9263
0692 2240 3772 5104 6983 8284 9303
0730 2256 3780 5292 7065 8359 9309
0826 2418 4018 5310 7183 8425 9405
0831 2500 4052 5559 7320 8584 9659
1083 2661 4098 5598 7430 8627 9882
1162 2751 4131 5757 7523 8678 9977
1224 2754 4202 5768 7544 8776
1477 2765 4210 5898 7638 8782
1519 3064 4335 6071 7755 8853
1733 3154 4457 6134 7756 8881
1765 3462 4482 6410 7790 8973

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 354458
2nd Prize Rs.7000/- 74419
3rd Prize Rs.3500/-
21406 28326 34480 39218 55298
57302 75587 77986 86221 93076
4th Prize Rs.200/-
0525 1473 3362 4415 5427 5935 6149
6192 8373 9794
5th Prize Rs.100/-
0107 2114 3757 4276 4376 6231 6623
7521 9408 9563
6th Prize Rs.50/-
0058 1548 3093 4492 5737 7964 9425
0111 1822 3144 4898 5863 8167 9429
0166 2177 3157 4979 5944 8223 9450
0179 2203 3317 5021 6033 8328 9520
0245 2273 3395 5139 6052 8393 9541
0303 2304 3797 5158 6147 8394 9545
0354 2329 4019 5187 6316 8703 9629
0583 2349 4066 5254 6496 8705 9677
0639 2352 4072 5293 6819 8826 9761
0755 2359 4087 5493 7289 8844 9896
1175 2450 4102 5500 7475 8876
1302 2613 4327 5594 7511 8967
1490 2757 4335 5624 7607 8990
1518 2798 4382 5625 7844 9046
1529 2948 4389 5732 7925 9281

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:08/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 528225
2nd Prize Rs.7000/- 63910
3rd Prize Rs.3500/-
00056 07260 20373 41445 48295
57171 59829 68768 84730 89231
4th Prize Rs.200/-
0526 2580 3743 3784 4077 4725 5984
5996 7389 8620
5th Prize Rs.100/-
0222 2442 2677 3149 4118 5213 6540
7727 8290 9941
6th Prize Rs.50/-
0026 1797 3189 4762 6066 7546 8668
0131 1935 3205 4905 6127 7705 8697
0165 1972 3386 4963 6130 7723 8746
0263 2035 3537 5018 6358 7864 8757
0351 2048 3541 5121 6435 8001 8841
0451 2124 3606 5313 6484 8092 9020
0520 2138 3653 5405 6541 8206 9071
0792 2258 3696 5553 6569 8258 9166
0870 2368 3711 5625 6720 8285 9687
1013 2561 3717 5754 6762 8296 9784
1168 2623 3724 5794 6978 8323
1187 2630 4000 5808 7131 8341
1294 2891 4267 5826 7276 8394
1450 3043 4625 5916 7327 8427
1556 3156 4729 5982 7474 8560

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 134614
2nd Prize Rs.7000/- 73232
3rd Prize Rs.3500/-
01229 09935 11482 30810 39800
43558 70064 80437 85821 89965
4th Prize Rs.200/-
0507 1830 1835 2176 2797 3085 3890
4883 9225 9714
5th Prize Rs.100/-
0026 0400 2297 2578 3342 5303 7205
8122 8408 8802
6th Prize Rs.50/-
0102 1487 2732 4189 5810 7134 8786
0133 1616 2884 4335 5843 7180 8846
0273 1658 2917 4362 5971 7613 9126
0473 1661 3016 4372 6024 7679 9213
0499 1689 3297 4444 6028 7710 9321
0611 1724 3382 4609 6175 7819 9350
0624 1865 3680 4624 6190 7825 9606
0627 1876 3686 4728 6368 7846 9636
0846 1951 3734 4858 6513 8052 9702
1016 2004 3750 4871 6541 8094 9776
1034 2131 3770 4981 6548 8177
1083 2265 3810 4982 6710 8200
1160 2328 4039 5102 6725 8369
1186 2386 4121 5444 6756 8490
1427 2712 4166 5469 6931 8737

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:08/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 685423
2nd Prize Rs.7000/- 17727
3rd Prize Rs.3500/-
17341 28441 39731 41803 52715
63241 74646 85835 96147 96523
4th Prize Rs.200/-
1120 1453 1706 4309 4890 4983 5473
5769 7933 8387
5th Prize Rs.100/-
4192 4391 4783 5991 6065 6331 7212
8461 8597 9685
6th Prize Rs.50/-
0116 1031 2796 4306 5578 7506 8776
0117 1051 2819 4378 5688 7563 8963
0353 1203 3158 4385 5909 7754 8990
0426 1205 3227 4419 6066 7801 9365
0434 1218 3245 4438 6182 7924 9415
0438 1474 3387 4534 6194 7990 9610
0501 1639 3395 4641 6498 8023 9631
0502 1659 3443 4788 6681 8024 9872
0599 1724 3512 4809 6697 8088 9885
0659 1825 3524 4841 6740 8147 9929
0687 1997 3558 5000 6851 8160
0731 2171 3827 5056 6873 8587
0742 2241 3978 5070 6993 8592
0893 2386 4209 5111 7194 8619
0930 2483 4263 5351 7429 8683

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 816207
2nd Prize Rs.7000/- 49544
3rd Prize Rs.3500/-
16778 27374 38332 49201 49889
51974 62305 73142 84758 95323
4th Prize Rs.200/-
0249 0255 2849 3069 3688 3993 5089
6911 7761 9518
5th Prize Rs.100/-
0061 0490 1875 4693 5651 8002 8582
8603 8686 9508
6th Prize Rs.50/-
0105 1925 3034 5300 6618 7494 9014
0290 1931 3197 5317 6622 7606 9027
0303 1975 3559 5549 6627 7673 9048
0492 1983 3731 5822 6658 7687 9427
0537 1993 3737 6039 6659 7750 9618
0730 2024 3824 6112 6709 7942 9669
1029 2188 4173 6128 6788 7977 9736
1246 2254 4188 6231 6960 8054 9748
1296 2361 4283 6273 7073 8205 9749
1333 2566 4402 6356 7087 8284 9804
1490 2598 4555 6472 7097 8305
1554 2623 4679 6477 7206 8415
1631 2739 4926 6511 7306 8598
1829 2745 4951 6555 7445 8606
1909 2867 5284 6556 7463 8735

# పొత్తులకింకా సమయం ఉందన్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలు, జోవీ నెం.1ను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ఆసక్తికర రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ రావడం రాజకీయాల్లో చర్చనీయాంశం అయింది. సమావేశం అనంతరం చంద్రబాబు, పవన్ మీడియా ముందుకు రాగా, పొత్తులపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు పొత్తులు ఉంటాయని, అందుకు ఇంకా సమయం ఉందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. తాము గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకున్నామని,2009లో టిడిపి,టిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని వెల్లడించారు. ఆ తర్వాత తాము టిఆర్ఎస్‌తో విభేదించామని తెలిపారు. రాజకీయాల్లో పొత్తులు సహజం, రాజకీయాల్లో సమీకరణాలు మారుతుంటాయని పేర్కన్నారు. ఏది ఎప్పుడు చేయాలనేది రాజకీయ పార్టీలకు వ్యూహాలు ఉంటాయని, పొత్తుల అంశం కూడా అలాంటిదేనని అన్నారు.

# కాంగ్రెస్ ఖాయం

**కర్నాల్, జనవరి 8:** భారత్‌జోడోయాత్రకు ఉత్తరాదిరాష్ట్రాల్లో మంచి స్పందన కనిపించిందని, దక్షిణాదికంటే ఉత్తరాదిలో వెల్లువలా యాత్రకు తరలివచ్చారని పార్టీ ఈ ప్రాంతాల్లో రానున్న రోజుల్లో ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలదని ధీమా వ్యక్తం చేసారు. ప్రతిచోటా కూడా అంచనాలకు మించి ఆదరణ లభించిందని ఆయన పేర్కొ న్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో మాట్లాడుతూ ప్రజలు భయం, విద్వేషం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై ఆందోళన చెందుతు న్నారన్నారు. హిందీ బెల్ట్ లోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో యాత్రకు స్పందన లేదని కొందరు చెపుతున్నారని ఈరాష్ట్రాల్లోనే జోడోయాత్రకు విశేష ఆదరణలభించిందన్నారు. కేరళలో వచ్చినస్పందన కర్ణాటకలో కనిపించదని, ఎందుకంటే బిజెపి పాలితరాష్ట్రం కనుక ఆంక్షలు పెట్టారని అన్నారు. అయితే కర్ణాటకలో తమ అంచనాలకు మించి స్పందన లభించిందని, దక్షిణాదిలో భారీ ఎత్తున స్పందన రావడానికి కారణం ప్రజల్లో వస్తున్న చైతన్యమేనన్నారు. అదే మహారాష్ట్రకు చేరుకున్నామని దక్షిణాదికి మించిన స్పందన అక్కడ వచ్చిందని ఆయన అన్నారు. హిందీ బెల్ట్‌లో యాత్రకు స్పందన అంతగా రాకపోవచ్చని మా పార్టీ నాయకులే ముందు అంచనావేసారని, అయితే అంచనాలకు మించి మధ్యప్రదేశ్‌లో విశేషస్పందన లభించిందన్నారు. అదే మేం హర్యానాకు చేరుకోగా అక్కడ బిజెపి ప్రభుత్వమే ఉందని, అయినా కూడా మాపార్టీ జోడోయాత్రకు మంచి స్పందన లభించింది. ఎక్కడికివెళుతున్నా ప్రజల నుంచి విశేష ఆదరణ లభించడం పార్టీకిమరింత ఉత్తేజాన్నిస్తోందని, ఈరాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్; హర్యానాల్లో దక్షిణాదికంటే మించిన స్పందన లభించిందని, ఈ రాష్ట్రాల్లో మేం కచ్చితంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తామన్నారు. రైతులు, నిరుపే దలు విశేషంగా జోడోయాత్రలో పాల్గొన్నారన్నారు. నాకు ఇమేజ్‌ముఖ్యం కాదని, ప్రజలసంక్షేమం ముఖ్యమన్నారు. మీపని మీరుచేయండి, ఫలితంకోసం ఎదురుచూడకండి అన్న భగవద్గీత సూక్తి తనకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. హర్యానాలోసాగుతున్న జోడోయాత్రలో అంతర్జాతీయ క్రీడాకారులు, పార్టీ నాయకులు

# సామాన్య భక్తులు దూరం!

≫ 2వతేదీ సోమవారం తొలిరోజు 69,414మంది భక్తులకు వైకుంఠ దర్శనాలు కల్పించారు. సరాసరి గమనిస్తే 20వేలమందివరకు భక్తులు కొండకు రాలేదనే టిటిడి అంచనాకు వచ్చింది. టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులతోబాటు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు కూడా తిరుమలకు చేరుకోలేదని సమాచారం.

**ఇక 72గంటలే వైకుంఠ దర్శనం!:**

శేషాచలంకొండల్లో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి మరో 72గంటలు మాత్రమే గడువు ఉంది. ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠ దర్శనాలు అనుమతించిన విషయం విదితమే. ఆదివారం ఉదయం 10గంటల వరకు ఆఫ్‌లైన్‌లో 11వతేదీ దర్శనాలకు సంబంధించి టోకెన్లు సుమారు 19వేల వరకు ఉండటంతో జారీచేశారు. తిరుపతిలోని నాలుగుచోట్ల ఈప్రత్యేక టోకెన్ కౌంటర్లును టిటిడి అధికారులు మూసివేశారు. సాధారణ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీనీ కూడా ఈనెల 12వతేదీ గురువారం ఉదయం నుంచి పునరుద్ధరిస్తారు. ఆదివారం ఉదయం వరకు పూర్తిగా 5లక్షల టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసేయడంతో ఇక 72గంటల్లో ఎంతమంది భక్తులు పవిత్రమైన వైకుంఠ దర్శనాలు చేసుకోనున్నారనేది తెలియాల్సి ఉంది. కాగా ఆదివారం సాయంత్రం వరకు గత వారంరోజుల వైకుంఠ దర్శనాలుచేసుకున్న భక్తుల సంఖ్య దాదాపు 4లక్షలు పైచిలుకుగా టిటిడి వర్గాల అంచనా. సుమారుగా 1.50లక్షలమంది భక్తులు వరకు వారంరోజులు కొండకు రాలేదని కూడా సమాచారం.

### వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. చర్చలు ఫలిస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం:** స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి వస్తుంది.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనుస్సు:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**మకరం:** వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని ప్రయాణ సూచన.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. కుటుంబ సౌఖ్యం. ఖర్చులధికం.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
66.85 కోట్లు
మరణాలు-67.13 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 161
మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 7
మృతులు -0

# భోళాశంకరుని సన్నిధి భక్తులకు పెన్నిధి



శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షిస్తున్న దృశ్యం

## తగ్గని రద్దీ: 20 వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:**ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఆదివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 20 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగు వేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 67 అభిషేకాలు, 29 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్నవారు విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటుచేసుకుంది. గతంలో ఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు. అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 2403 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 20 వేలు దాటాయి.

**ప్యాకేజీలతో భక్తుల నెత్తిన టోపి:**

భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతునన్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జీలతో పాటు ప్యాకేజీల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. పట్టణంలోని లాడ్జిల్లో హెచ్చు శాతం ఒక వ్యక్తి పర్యవేక్షణలోనే సాగుతుంది. ఆయన ఆటోల వారితో ఒప్పందాలు. తమ లాడ్జిలకే వచ్చిన వారిని తీసుకొస్తే 'మీకు సగం మాకు సగం' అంటూ ఒప్పందం చేసుకొని గదులు చూపకుండానే ఆటోల వారు భక్తుల్ని మభ్యపెడుతున్నారు. వారికి చెప్పే మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు.అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాటా తీసుకుంటున్నారు. ఇక వారితిప్పలు వారివే. ఇక ఈ లాడ్జిల నిర్వాహకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్లు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది.ఇవన్ని పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహారిస్తున్నారు. కారణం ఆటోల వారి నుంచి మామూళ్లు.ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నోచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.

**మంత్రి కుమారుని పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుమారుడు కొట్టు విశాల్‌కుమార్ దంపతులు శివయ్య సేవలో పాల్గొన్నారు.వారికి ఎఇఓ సతీష్ దక్షిణ గోపురం వద్ద ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.వేదపండితులతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## 12నుంచి రోజువారీ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

**తిరుమల, జనవరి 8ప్రభాతవార్తప్ర ్తినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి విచ్చేస్తున్న భక్తుల సౌలభ్యం కోసం తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజు జారీచేసే సర్వదర్శన ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లను ఈనెల12తేదీ ఉదయం నుంచి జారీచేయబడుతుంది. గతనెల వరకు ఏరోజుకారోజు 25వేలు, 15వేలు టోకెన్లు భక్తుల రద్దీని బట్టి జారీచేస్తూవచ్చారు. జనవరి 1వతేదీ నుంచి 11వరకు పది రోజుల వైకుంఠద్వార దర్శనం కోసంసామాన్య భక్తులకు మరింతమందికి దర్శనం భాగ్యం కల్పించేందుకు 50వేల టోకెన్లు జారీ జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారంతో ముగియడంతో 12వతేదీ నుంచి తిరిగి సాధారణ రోజుల సర్వదర్శనాలకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయబడుతుంది. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ఈ కౌంటర్లులో టోకెన్లు ఇస్తారు.



## సుఖవంతమైన ప్రయాణం

### విద్యుత్ బస్సులో తిరుపతికి వెళ్లిన కలెక్టర్

**తిరుమల, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ పరంగా కాలుష్యంతగ్గడంతోబాటు సుఖవంతమైన ప్రయాణానికి తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న విద్యుత్ బస్సులు సౌకర్యవంతంగా ఉన్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అభిప్రాయం వెలిబుచ్చారు. విద్యుత్ బస్సులో ప్రయాణం కారులో కన్నా సుఖవంతమైన, సురక్షితమైన ప్రయాణంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో కలసి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. ఆదివారం ఉదయం వైకుంఠద్వార దర్శనం ముగించుకుని తిరుమలలోని రాంభగీచా బస్టాండు నుంచి విద్యుత్ బస్సులో ప్రయాణించారు. ఈ బస్సులో సీట్లను పరిశీలించారు. బస్సుల్లోని ప్రయాణీకులు కూడా తమవంతు అభిప్రాయాలను సానుకూలంగా వెల్లడించారు. త్వరలోనే తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయం కూడా తిరుమల యాత్రికులకోసం ఏర్పాటు చేయనున్నారు.

# విధివక్రించి.. అలుముకున్న విషాదం
# ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి
## అనాధలుగా మిగిలిన నలుగురు చిన్నారులు

**చింతూరు, జనవరి 1. ప్రభాతవార్త:** విధి వంచించడంతో ఒకే కుటుంబంలో ముగ్గరు మృతి చెందిన విషాద ఘటన ఇది. ఇర్కంపేట అనే ఆదివాసి గ్రామంలో శనివారం జరిగింది. మారుమూల గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటన చూపరులను సైతం కంటతడి పెట్టిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పేగ పంచాయితీ పరిధిలోని ఇర్కంపేట గ్రామంలో కొవ్వాసి ఐతయ్య (34) అతని భార్య కమల (30) జీవనం సాగిసున్నారు. ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో రెక్కలు ముక్కలు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. భార్య పిల్లలు అంటే ఐతయ్యకు పంచప్రాణాలు. ఏడవ బిడ్డ కాన్పు కోసం ఆసుపత్రికి వెళ్లి పురిటిలోనే పసి బిడ్డను కోల్పోవడమే కాక ఐతయ్య ఆయన భార్య కమల సైతం ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం ఉధయం గర్బవతి అయిన కమలకు పురిటి నొప్పులు రావడంతో దగ్గర్లో ఉన్న ఏడుగురాళ్లపల్లి ఆస్పత్రికి తరలించాడు ఐతయ్య. కాన్పు కష్టమని అత్యవసరంగా ఆపరేషన్ చేయవలసి ఉంటుందని అంబులెన్స్ ఏర్పాటు చేసి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కమలకు ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు కడుపులోనే బిడ్డ మృతి చెందినట్లు గుర్తించి, బయటకు తీసి జనరల్ వార్డుకు షిఫ్ట్ చేశారు. కమల పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను ఐసీయూలోకి తరలించి వైద్యం అందిస్తున్నారు. పురిటిలోనే పసిబిడ్డను కోల్పోవడం భార్య కమల ఆరోగ్యపరిస్థితికూడా విషమంగా ఉండటంతో ఐతయ్య తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. తీవ్రంగా మానసిక ఆందోళనకు గురి కావడంతో ఆస్పత్రిలోనే కుప్పకూలిపోయాడు. అది గమనించిన ఆసుపత్రి సిబ్బంది అతనికి కూడా చికిత్స అందిస్తుండగా శనివారం మధ్యాహ్నం ప్రాణాలు కోల్పోయాడు. గంటల వ్యవధిలోనే భార్య కమల కూడా ప్రాణాలు కోల్పోవడంతో ఆస్పత్రి సిబ్బంది సైతం కంగు తిన్నారు. వేరే వాళ్లు ఎవరూ లేకపోవడంతో ఫోన్ నెంబర్లు ఆధారంగా ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులకు సమాచారం అందించారు. శనివారం సాయంత్రం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. బంధువులు శనివారం రాత్రి మృతదేహాలను గ్రామానికి తరలించడంతో విషయం బయటి ప్రపంచానికి తెలిసింది. గర్బవతి అయిన తమ తల్లి పసిబిడ్డకు జన్మనిచ్చి ఇంటికి వస్తే తాము ఆడుకోవచ్చుఅని ఆశించిన ఆ చిన్నారులకు కన్నీళ్లే మిగిలాయి.

తల్లిదండ్రులు, పుట్టిన పసికందు విగతజీవులుగా ఇంటికి చేరడంతో ముక్కు పచ్చలారని ఆ చిన్నారుల ఆక్రందనలు చూపరులను సైతం కంటతడి పెట్టిస్తున్నాయి. గతంలో ఐతయ్య భార్యకు పురిటిలోనే ఇద్దరు చిన్నారులు చనిపోయారు. ఏడవ కాన్పులో తల్లి బిడ్డతో పాటు తండ్రి కూడా చనిపోవడం విషాదకరం. భార్య భర్తలు ఇద్దరు చనిపోవడం, మిగిలింది నలుగురు ఆడపిల్లలే వారి వయసు కుడా పది నుంచి మూడు సంవత్సరాలలోపు మాత్రమె. కళ్యాణి, లక్ష్మి, భద్రమ్మ, భూమిక స్థానికంగా ఉన్న అంగన్వాడి సెంటర్లో విధ్యనభ్యసిస్తున్నారు. ముక్కు పచ్చలారని పసిపిల్లలు తల్లిదండ్రులను కోల్పోవడంతో వారి భవిష్యత్తు అంధకారంగా మారింది. గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

# అన్నప్రసాదానికి రూ.33లక్షలు విరాళమిస్తే ..
# దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డన



**తిరుమల,జనవరి 8ప్రభాత వార్త ప్రతినిధి:** నిత్యం లక్షలాది మందిభక్తులు విచ్చేసే తిరుమల కొండపై దాతల సహకారంతో అక్షయపాత్రలా నిరంతరాయంగా నిర్వ హిస్తున్న అన్నప్రసాదాల కోసం 33లక్షలు రూపాయలు విరాళమిచ్చిన భక్తులు స్వయంగా భక్తులకు వడ్డించే అవకాశం ఉంది. ఆ రోజంతా దాతల పేరును అన్న ప్రసాదం కాంప్లెక్స్‌తోబాటు తిరుమలలోని స్క్రీన్‌లలో ప్రదర్శిస్తారు. అన్న ప్రసాదం భవనంలో ఒకరోజుకు భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం కలిపి 33లక్షల రూపాయలు వ్యయమవుతుంది. ఈ వ్యయాన్ని దాతలైన భక్తులు విరాళంగాఇస్తే ఆరోజు భక్తులు స్వయంగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో వడ్డించే భాగ్యం కూడా కల్పిస్తున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనార్థం దేశవిదేశాల నుంచి రోజుకు సరాసరి లక్షమంది వరకుభక్తులు వస్తున్నారు. వీరందరికీ రుచిగా, శుచిగా నాణ్యతతో కూడిన అన్న ప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఉదయం అల్పాహారంకోసం 7.70లక్షలు రూపాయలు, మధ్యాహ్న భోజనం కోసం 12.65లక్షలు, రాత్రి భోజనం 12.65లక్షలు అందించాలి. దాతలుకోరినరోజు ఇక్కడస్వయంగా అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.

**తిరుమలలో అన్నప్రసాదం అందుతున్న ప్రాంతాలు:**

తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిన నేపథ్యంలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంతోబాటు వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2 కంపార్టుమెంట్లు, పిఎసి 2, పిఎసి 4, వెలుపల క్యూలైన్లు , అలిపిరి కాలినడక మార్గంలోని గాలిగోపురం,తిరుపతి శ్రీనివాసం, విష్ణునివాసం, రుయా ఆస్పత్రి, స్విమ్స్, మెటర్నటీ ఆస్పత్రి, బర్డ్, ఆయుర్వేద ఆస్పత్రి, 2, 3వ సత్రాలు, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదం వడ్డన జరుగుతోంది. తిరుమలలోని అన్నప్రసాద భవనంలో ఉదయం 9గంటల నుంచి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10.30గంటల వరకు చక్కెర పొంగలి, చట్నీ, అన్నం, సాంబారు, రసం,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. తిరుమలలో అన్నప్రసాదాల తయారీకి రోజుకు 14నుంచి 16.5 టన్నుల బియ్యం, 6.5నుంచి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

# జిఓ 1 రద్దు కోసం పోరాట ఐక్యవేదిక
## ఆ జిఓ రద్దయ్యేవరకు పోరాటం ఆపేది లేదన్న 'సుంకర'

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్త:** సభలు, సమావేశాలపై ఆంక్షలను విధిస్తూ జారీ చేసిన జిఓ-1నురద్దుచేయాలని డిమాండుతో విజయవాడ, బాలోత్సవ భవన్‌లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అన్ని సంఘాల ప్రతినిధులతో ముప్పాళ్ళ సుబ్బారావు,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్‌లను కన్వీనర్లుగా అప్రజాస్వామిక జిఓ.నెం.1 రద్దు పోరాట ఐక్యవేదికను ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి న్యాయవాద సంఘాలు,పౌరహక్కుల సంఘాలు, కార్మిక, కర్షక, యువజన విద్యార్థి మహిళా, ఉపాధ్యాయ, జర్నలిస్ట్, ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులు హాజరై ముక్త కంఠంతో జిఓ-1ను వ్యతిరేకించారు. ఈ సందర్భంగా జిఓ-1ను వ్యతిరేకిస్తూ కార్యాచరణ చేపట్టాలని తీర్మానించారు. ఈ ఐక్యవేదిక కమిటీ ప్రతి జిల్లాలోను రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి ప్రముఖులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, భోగి పండుగ రోజు జిఓ-1 కాపీలను తగులబెట్టాలని, 26 జనవరి,రిపబ్లిక్ డే రోజున జాతీయ జెండాను ఎగురవేసి,జిఓకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయాలని, జనవరి 30న గాంధీ వర్ధంతి రోజు ప్రతిజ్ఞాదినంగా పాటించాలని, ఫిబ్రవరి మొదటి లేదా రెండవ వారంలో విస్తృత ప్రాతిపదికగా ప్రముఖ మేధావులు, రచయితలు, కళాకారులు, న్యాయవాద సంఘాలు,మానవ హక్కులుఅన్నిప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాలతో రాష్ట్ర సదస్సును నిర్వహించి,విస్తృత కార్యాచరణను రూపొందించాలని నిర్ణయించింది.బార్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిఓ-1 రద్దు అయ్యేవరకు పోరాటం ఆపేది లేదన్నారు.

ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘ రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి సురేష్ కుమార్,బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన నాయకులు పోతినమహేష్,జైభీం భారత్ పార్టీనాయకులు జడ శ్రవణ కుమార్, మాజీ మంత్రి రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.పొలారి, ఎంసిపి(ఎం) నాయకులు సయ్యద్ సలీం, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఓబులేసు,సిఐటియు నాయకులు నాగేశ్వరరావు,యువజన విద్యార్థి దళిత సంఘాల నాయకులు కెపిఎస్ మాల్యాద్రి,జమైతే ఇస్లాం నాయకులు,తదితరులు పాల్గొని ప్రసంగించారు. జిఓ-1 రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు.

# మైదుకూరు మున్సిపాలిటీకి 42.66 కోట్ల నిధులు

**రాజంపేట అర్బన్, జనవరి 8 ప్రభాతవార్త :** మైదుకూరు నియోజకవర్గానికి నిధులు పోటెత్తుతున్నాయి. ప్రధానంగా మున్సిపాలిటికి భారీగా నిధులు మంజూరవుతున్నాయి. మరోవైపు ఇతర పథకాల ద్వారా కూడ నిధులు మంజూరు అవుతున్నాయి. మైదుకూరు మున్సిపాలిటిలో తారురోడ్లు నిర్మించేందుకు 19.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అనంతపురం ఎస్ఇ టెండర్లను కూడ ఆహ్వానించారు. ఈనెల 24నాటికి టెండర్ల ప్రక్రియ కూడ పూర్తి కానుంది. దీంతో మున్సిపాలిటిలో రోడ్ల సమస్య దాదాపు తీరనుంది.

అలాగే మున్సిపాలిటి పరిధిలో ప్రధాన వరదనీటి కాలువలు నిర్మించేందుకు కూడ మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. 15.70 కోట్ల వ్యయంతో మున్సిపాలిటి పరిధిలో వరదనీటి కాలువలను నిర్మిస్తారు. ఎంత వర్షం వచ్చినా సమస్య లేకుండా పట్టణంలోకి వరదనీరు రాకుండాపోతుంది. ఫలితంగా ప్రజలకు అటు డ్రైనేజి ఇటు భారీవర్షాలు పడినప్పుడు సమస్య లేకుండాపోతుంది. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ దాదాపు పూర్తయ్యింది. మరోవైపు మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె చెరువులకు తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీఇని మళ్లించేందుకు ఎత్తిపోతల పథకాలు మంజూరయ్యాయి. ముదిరెడ్డిపల్లె చెరువుకు 12.50 ఎంసిఎఫ్‌టి నిధులను తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తారు. అలాగే తిప్పిరెడ్డిపల్లె(గోడేరు చెరువు)కు 23.210 ఎంసిఎఫ్‌టి నీటిని నింపేందుకు తెలుగుగంగ ప్రధాన కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తారు. ఈ రెండు చెరువులకు ఎత్తిపోతల పథకాల కోసం 5.86 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జలవనరులశాఖ టెండర్లను కూడ ఆహ్వానించింది. 2, 3 రోజుల్లో టెండర్ల ప్రక్రియ కూడ జలవనరుల శాఖ పూర్తి చేయనుంది.

# జిల్లా స్థాయిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** క్రిమినల్ కేసుల్లో అవసరమైన వారికి ఉచిత న్యాయ సాయం అందించేందుకు జిల్లా స్థాయిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. న్యాయసేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ వివిధ రూపాల్లో ఇప్పటికే సేవలు అందిస్తోంది.

అనేక కేసులు సునాయాసంగా పరిష్కా రమయ్యే దిశలో వ్యవహరిస్తున్నా లోక్‌అదాలత్( ప్రజాన్యాయ పీఠాలు) న్యాయసేవాధికార సంస్థ మార్గదర్శనంలో పనిచేస్తున్నాయి.ఈ క్రమంలోనే జిల్లా స్థాయిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ప్రస్తుతానికి ఈ వ్యవస్థ చిత్తూరు. కర్నూలు,కడప,గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విశాఖల్లో ప్రారంభమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక ఛైర్మన్ సి.ప్రవీణ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థను ప్రారంభించారు.

న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం.బబిత, జిల్లాల న్యాయసేవాధికార సంస్థల ఛైర్పర్సనులు (పీడీజె), కార్యదర్శులు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోలీగల్ ఎయిడ్ డిఫెన్స్ వ్యవస్థ కృష్ణా,నెల్లూరు, అనంతపురం జిల్లాల్లోను అందుబాటులోకి రానున్నది, న్యాయసేవలను పొందాలనుకుంటున్న వారు జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థలను సంప్రదించాలని సభ్య కార్యదర్శి బబిత సూచించారు.

# బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి ముస్తాబు



శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద చదును చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబౌతుంది. వచ్చేనెల 13నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను గతంలోకన్నా భిన్నంగా నిర్వహించుటకు శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలిని, అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఇప్పటికే సుమారు 200 పనులను యుద్ద ప్రాతిపదికపై అప్పగించారు. చకచకా టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులను చేపట్టారు.ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత పనులను చేపట్టారు. గతంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సన్నిధివీధిలో లాడ్జిలను తొలగించిన ప్రాంతాల్లో రబ్బిష్ గుట్ట గుట్టలుగా పడి ఉండేది. ఈ కొండలుగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. అలాగే చదును చేసిన చోట మట్టి తొలేపనులు చక చకా జరిగిపోయాయి.

ఇక ఈ ఏడాది మహాశివరాత్రిలో స్వామి అమ్మవార్ల ఆలయాల ముస్తాబుల్లో ప్రత్యేకతలకు నిర్వాహకులు కృషి చేస్తున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చక్కటి భక్తులను ఆకట్టుకునే కార్యక్రమాలను రూపొందించాలని నిర్ణయించారు. స్థానిక కళాకారులతో పాటు తెలుగురాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల సంప్రదాయ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించి స్క్రీనింగ్‌చేసున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఐదురోజుల పాటు ఉత్సవాలతో పాటు సంప్రదాయ కళాకారులకు అనుమతించేవారు. ఈ ఏడాది మొదటి రోజు నుంచి సంప్రదాయ కళాకారులకు ఉత్సవాలతో పాటు అవకాశం కల్పించుటకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు.

**కొత్త మరుగుదొడ్లు ఏర్పాటు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సదుపాయాలుగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ చొరవ చూపి శాశ్వత మరుగుదొడ్లను నిర్మించాలని ప్రతిపాదించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆచరణకు నోచుకొని మరుగుదొడ్ల నిర్మాణానికి ఈ శివరాత్రికి కొత్త రూపువస్తుంది. సన్నిధివీధిలోని రాఘవేంద్రస్వామి మఠం పక్కన ఉన్న రోడ్డు పక్కన నదీ ఒడ్డున 40 బాత్‌రూంలు, అలాగే టూరిస్టు బస్టాండు ఆవరణలో మరో 30మరుగుదొడ్ల నిర్మాణం యుద్ద ప్రాతిపదికపై సాగుతుంది. యాత్రికులకు ఈ బాధ తప్పింది. ఇక సన్నిధివీధి, నాలుగుమాడావీధులే కాకుండా రైల్వేస్టేషన్‌నుంచి ఆర్‌టిసి బస్టాండు వరకు విద్యుత్ దీపాల శోభతో ముస్తాబు చేయాలని అధికారులకు పాలకులు సూచిస్తున్నారు. అయితే అధికారులు తమకు కేటాయించిన బడ్జెట్‌లోపలే పనులు చేయాలని సమాధానం చెబుతున్నారు. బడ్జెట్ మంజూరు తాము చేసుకుంటాము పనుల నిర్వహణలో రాజీ పడవద్దని పాలకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది పూల అలంకారాలు ప్రత్యేకంగా ఉండాలని భావిస్తున్నారు.

**ఫిబ్రవరి 13నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 13 భక్త కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు.ఫిబ్రవరి 13 సోమవారం భక్తకన్నప్ప ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. 14న స్వామి ధ్వజారోహణం,15న భూత రాత్రి, 16న గాంధర్వ రాత్రి, 17న నాగరాత్రి, 18న మహాశివరాత్రి జనజాగరణ, 19 వేకువ జామున లింగోద్భవ అభిషేకం, ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పొత్సవం 20న స్వామి అమ్మవార్ల కళ్యాణం ప్రారంభం, 21 వేకువజాము 4గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం రాత్రి సభాపతి కళ్యాణం 22న ఋషి రాత్రి కైలాసగిరి ప్రదక్షిణం, 23 తీర్థావారి ధ్వజావరోహణం 24న పల్లకి సేవ 25న ఏకాంత సేవ, 26న శాంతి అభిషేకాలు నిర్వహించుటకు సుమూహూర్తంగాఅర్చకులు,వేదపండితులు నిర్ణయించారు.

# చంద్రబాబు కోసమే జనసేన పార్టీ పుట్టింది
## మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు,పవన్ వ్యవహారంలో ముసుగులో గుద్దులాటలు అనవసరమని మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.చంద్రబాబు కోసమే జనసేన పార్టీ పుట్టిందని,దీంతో మరో ఆలోచనకు తావులేదన్నారు.ఇప్పటికే ఒక సారి రెండు పార్టీల పుట్టి మునిగిందన్నారు.బాబు,పవన్ బేటీ కావడం పెద్ద ఆశ్చర్యకర పరిణామం కానేదన్నారు. హైదారాబాద్‌లో చంద్రబాబు ఇంటికి పవన్ వెళ్లడంపై అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్యాకేజీ తీసుకుని చంద్రబాబును పవన్ కల్యాణ్ భుజాన మెస్తారని ముఖ్యమంత్రి మూడేళ్ల కితమే చెప్పారన్నారు.వాళ్ళిద్దరు ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి కాదు, టిడిపి పరిరక్షణ కోసం చర్చించుకున్నారని అంబటి తీవ్రంగా మండిపడ్డారు.పవన్ కల్యాణ్ కృషికి చంద్రబాబు ఎంత ఇవ్వాలి అనేది చర్చించుకున్నారని విమర్శించారు. ఈ ఏపిసోడ్‌లో ఆశ్చర్య పోవాల్సింది భారతీయ జనతాపార్టీ మాత్రమేనన్నారు. పవన్ సిఎం అవుతాడని నమ్మే అమాయకులు కుడా ఆశ్చర్యపోవాలన్నారు. కందుకూరు, గుంటూరు ఘటనలు ప్రభుత్వం కుట్ర అంటూ చంద్రబాబు డ్రామాలో జీవిస్తున్నాడన్నారు. అతను మీటింగ్ పెట్టి అమాయకుల ఊసురు తీసింది లోకమంతా చూసిందన్నారు.ఆయన కట్టుకథలు అల్లుతున్నాడన్నారు.ఇంత చేసిన పెద్ద మనిషి భద్రతా చర్యలు రీత్యా కుప్పంలో పోలీసులు వస్తే చంద్రబాబు ఎందుకు ఊగిపోయాడని ప్రశ్నించారు. చంద్రబాబు అక్కడ ఎంతమందిని పొట్టన పెట్టుకోవాలని ప్లాన్ చేసాడోనని అనుమానం వ్యక్తం చేసారు. ఒక వైపు బిజెపితో పొత్తులో ఉండి చంద్రబాబును ప్రేమించడానికి సిగ్గు ఉందా? అని ప్రశ్నించారు. దేశంలోనే అనైతిక రాజకీయ నాయకుడ పవన్ కల్యాణ్ అన్నారు.కలసిరండి. కలిసికట్టుగా రండి టిడిపి, జనసేన పార్టీలను బంగాళా ఖాతంలో పడేసేందుకు జగన్ సిద్దంగా ఉన్నాడన్నారు.గతంలో చిరంజీవి పార్టీ పట్టి కాంగ్రెస్‌లో కలిపేసాడన్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ టిడిపీలో జనసేనను కలపడానికి సిద్దంగా ఉన్నాడన్నారు.పవన్ మాదిరిగా అతని అన్న చిరంజీవి నాటకాలాడలేదన్నారు.చంద్రబాబు తన గోయ్యితానే తవ్వుకుంటున్నాడన్నారు.

వార్త

గొడ్డలిచే నరికిన చెట్టు చిగురిస్తుంది. కాని మాటలచేత చెడిన పని మాత్రం చక్కబడదు.

-విదురనీతి

# సంక్షోభంతో పాకిస్థాన్ సతమతం

పాకిస్థాన్ దేశంపై ఎప్పుడూ విమర్శలతో విరుచుకుపడుతూ తరచూ చొరబాట్లు, ఉగ్రవాదం పెంచిపోషిస్తున్న దాయాదికి ఇపుడు అంతర్గత సంక్షోభం పెరిగిపోయింది. కనీవినీ ఎరుగని రీతిలో ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నది. నిన్నమొన్నటివరకూ గల్ఫ్ దేశాల కూటమిలోని సంపన్న దేశం ఆపన్నహస్తం ఇచ్చినా అదికూడా సరిపోవడంలేదు. సరికదా ఆ సాయం కూడా నిలిచిపోయింది. చివరకు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి వస్తుందన్న ఏకైక ఆశతో కొట్టుమిట్టాడుతోంది. ద్వీపకల్పదేశం శ్రీలంక తరహాలోనే ఇపుడు భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్ కనీవినీ ఎరుగని రీతిలో ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నది. అందిన చోటల్లా అప్పులకోసం ఎగబడుతోంది. విదేశీ కరెన్సీ రిజర్వులు అడుగంటిపోయాయి. ద్రవ్యోల్బణం చుక్కలనంటుతున్నట్లు పెరుగుతోంది. రాజకీయంగా అనిశ్చితి. జిడిపి వృద్ధిలో మందగమనం ఇలా అన్నీ ఒకదానివెంట ఒకటిగా ఇపుడు షాబాజ్‌షరీఫ్ కూటమి ప్రభుత్వానికి గడ్డుపరిస్థితులు తెచ్చిపెట్టాయి. విద్యుత్ ఉత్పత్తి లేకపోవడంవల్ల ఇంధన ఆదాకోసం షాపింగ్ మాల్స్, మార్కెట్లను రాత్రి ఎనిమిదిన్నరగంటలకల్లా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలలిచ్చింది. రెస్టారెంట్లను రాత్రిపూట పది గంటలకల్లా మూసివేయకపోతే ఇంధన కొరత మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరికలు జారీచేసింది. పాకిస్థాన్‌లో ఇపుడు నిత్యావసర వస్తువులు నూనె, చక్కెర, నెయ్యికి కొరత పెరిగింది. మరోపక్క గోధుమ, అట్టా వంటి వాటి ధరలు పెరిగిపోయాయి. 15 కిలోల పిండిబస్తా ఒక్కొక్కటి రూ. 2050కి పెరిగింది. రెండువారాల్లోనే మూడువందల రూపాయలు పెరిగింది. అలాగే ప్రభుత్వం కూడా చక్కెర, నెయ్యి ధరలను 25శాతం నుంచి 62 శాతానికి పెంచింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని యుటిలిటీస్టోర్స్ కార్పొరేషన్ ద్వారానే వీటిని విక్రయిస్తోంది. ఎక్కువగా ఇంధన వనరుల దిగుమతులపైనే పాకిస్థాన్ ఆధారపడుతోంది. కేవలం ప్రస్తుత ప్రభుత్వమే కాకుండా పాకిస్థాన్‌లో ఏ ప్రభుత్వం అయినా ఎక్కువ దిగుమతులపైనే ఆధారపడుతూ వస్తున్నాయి. దీనితో ఇంధన దిగుమతులకు ఖర్చు పెరుగుతుండటంతో ఇపుడు ఆదా చేయాలని నిర్ణయించాయి. ఇంధన వినియోగం 30శాతం తగ్గించాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల పాకిస్థాన్ ఖజానాకు 274 మిలియన్ డాలర్లు ఆదా అవుతాయని కూడా లెక్కలు చెపుతోంది. దిగుమతుల చెల్లింపులన్నీ డాలర్లలోనే చేయాల్సిరావడంతో విదేశీ కరెన్సీ ఖజానా రానురాను చిన్నబోతోంది. కరెన్సీ నిల్వలు 11.7 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థతో ఉన్న విభేదాలు కారణంగా రావాల్సిన నిధులు కూడా అందుబాటులోకి రాలేదు. 1.1 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజి కూడా ఆగిపోయింది. 2019లో పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి ఆరుబిలియన్ డాలర్ల బెయిల్ ఔట్ ప్యాకేజిని సాధించుకుంది. ఇప్పటివరకూ 3.9 బిలియన్ డాలర్లు అందించింది. మిగిలిన మొత్తం విడతల వారీగా రావాల్సి ఉంది. ఐఎంఎఫ్ సమీక్ష జాప్యం కారణంగా గత ఏడాది సెప్టెంబరు నుంచి ఆ నిధులు కూడా అందడంలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేసాయి. వరదలు ఆ దేశాన్ని చుట్టుముట్టాయి. సుమారు 3.3కోట్ల జనాభా ప్రకృతి విలయ తాండవానికి అతలాకుతలం అయింది. 30 బిలియన్ డాలర్లమేర నష్టం వాటిల్లింది. ఎగుమతులు క్షీణించడంతో దేశ వాణిజ్యలోటు 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 16 శాతం క్షీణించి 2.3 బిలియన్ డాలర్లకే ఎగుమతులు పరిమితం అయ్యాయి. ద్రవ్యోల్బణం పెరగడం, వాణిజ్య లోటు పెరుగుతుండటంతో పాకిస్థానీ రూపాయి కూడా గత ఏడాది 30శాతం క్షీణించింది. ఈ జూన్ నాటికి పాక్‌కు 30 బిలియన్ డాలర్ల నిధులు అందని పక్షంలో మరింత సంక్షోభం ఎదురవుతుందని అంచనా. రుణాలపై చెల్లింపుల గడువు కూడా సమీపిస్తోంది. పాకిస్థాన్‌కు మొత్తం రుణాలు 130.433 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. ఇప్పటికిప్పుడు 13 బిలియన్ డాలర్లు నిధుల సాయం అందకపోతే పాకిస్థాన్ మరింతగా ఆర్థికసంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని చెప్పకతప్పదు. ఆపన్న హస్తం ఇస్తామని బిలియన్లకొద్దీ డాలర్లు ఆర్థికసాయం, రుణాల రూపంలో అందించిన చైనా చివరకు ముక్కుపిండి వసూలు చేస్తోంది. అంతేకాకుండా గ్వదర్ ఓడరేవు అభి వృద్ధిపేరిట ఒకసారి, చైనా పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ పేరిట మరోసారి ఇలా పాకిస్థాన్‌ను తనకు ఇష్టమొచ్చిన రీతిలో వాడుకుని వదిలేస్తోంది. వాటన్నింటినీ సుదీర్ఘ కాలం లీజుకు తీసుకోవడం ఆపై తమకు ధారాదత్తం చేసుకునే దిశగా డ్రాగన్ సాగుతోంది. గత ప్రభుత్వ అనాలోచిత కార్యాచరణ కూడా ఇందుకు కొంత కారణం అయిందని ప్రస్తుత పాలకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడమే కానీ పరిస్థితులు గట్టెక్కే కార్యాచరణను అన్వేషించడం లేదు. పెట్రోలు డీజిల్ ధరలు కూడా పెరిగిపోయాయి. వంటగ్యాస్ నిత్యం సమస్యగానే మారుతోంది. సామాన్యులు వాడుకునే నిత్యావసరాల నిల్వలు కూడా లేకపోవడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గల్ఫ్‌సహకార మండలితోపాటు, ఒపెక్ సంపన్న దేశాలు ఇతోధికంగా సాయం చేయకపోతే పాకిస్థాన్ దివాలా అంచున మరికొంతకాలం కొనసాగక తప్పదు. ప్రస్తుత పాలకులు రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటూనే ఇపుడు ఆర్థికసంక్షోభం నుంచి దేశాన్నిబయట పడేయాల్సిన కీలక బాధ్యతలతో సతమతం అవుతున్నారు. వనరుల సమీకరణ, పెట్టుబడుల సమీకరణలతో కొంతవరకైనా బయటపడేందుకు తాపత్రయపడుతున్న దాయాదికి ఇపుడు ముందున్న అతి పెద్ద సమస్య ఆర్థిక సంక్షోభమేనని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవునికి తెలిసిన ప్రతి ప్రాచీనమైన దివ్యౌషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులోనుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ఉక్కు పరిరక్షణ కోసం ఐక్యపోరాటం

విశాఖస్టీల్ ప్లాంట్ అమ్మకానికిదాదాపుగా రంగం సిద్ధమైందన్న మీడియా వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎందరో త్యాగధనుల పోరాటఫలమైన విశాఖ ఉక్కుపరిశ్రమ ఆంధ్రులందరికీ గర్వకారణమన్నది నిర్వివాదాంశం. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ఈ పరిశ్రమ దేశ ఆర్థిక ప్రగతిలో మంచి పాత్ర పోషించింది. గత మూడేళ్లుగా సొంత గనులు లేకపోయినా, అద్భుతమైన లాభాలతోపాటు ఆల్‌టైం రికార్డుస్థాయిలో ఉత్పాదకత సాధించిన విశాఖఉక్కును ప్రైవేట్ పరం చేయబూనడం ఆందోళనకరం. ఈపరిశ్రమలను కాపాడుకునేందుకు మన ప్రభుత్వం గాని, విపక్షాలు గాని ఎటువంటి చిత్తశుద్ధితో ప్రయత్నంచేయడంలేదు. తూతుమంత్రం చందాన్న పత్రికాప్రకటనలు చేయడమేకాని పార్టీలన్నీ ఏక తాటిపై నిలిచి సమైక్యంగా కేంద్రప్రభుత్వంపై ఇప్పటివరకు ఒత్తిడి తీసుకురాలేదు. రాజకీయపార్టీల అనైక్యతే స్టీల్‌ప్లాంటుకు శాపంగా మారింది. పైగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని విశాఖస్టీల్ ప్లాంట్ భూముల్లో నాలుగువేల ఎకరాలు ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### సమాచార గోప్యత పాటించాలి

ఆధార్‌కార్డు వినియోగంపై, డేటా గోప్యతపై తొలి నాటి నుండి ఎన్నో సందేహాలు, భయాందోళనలు వ్యక్తమవుతున్నా వాటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొట్టివేస్తూ వచ్చింది. కిందటి సంవత్సరం డేటా వివిధ సంస్థలకు చేరడంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో ఆధార్ సర్వర్‌లో సమాచారం, అత్యంత గోప్యంగా ఉంటుందని, దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశమే లేదని అఫిడవిట్‌లో కూడా పేర్కొంది. ఒకపక్క ఆధార్ ఏమాత్రం తప్పనిసరి కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నా, ఆచరణలలో మాత్రం ఆధార్ నెంబరు లేనిదే రోజుగడవని పరిస్థితిని ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.

-ఎన్.మురళీకృష్ణ, విజయవాడ

### ఆహార భద్రతపై నిర్లక్ష్యం

ఇటీవలే భారత్ ప్రపంచంలో అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఐక్యరాజ్యసమితి సెప్టెంబరులో విడుదల చేసిన ప్రపంచ ఆహారభద్రతా సూచీలో 113 దేశాల పట్టికలో 71వస్థానంలో, ప్రపంచఆకలి సూచీలో101వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటకట్టుకుంది. ఆహార భద్రతపై మన ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య, నిర్లిప్తపూరిత వైఖరికి ఈ ర్యాంకులే నిదర్శనంగా భావించవచ్చు.

-కె.సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సంక్రాంతికి రెండు రోజులే సెలవులా!

పాఠశాలలకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులు ఆశ్చర్యం కలిగించాయి. ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు సెలవులు అంటే 14,15,16 భోగి, సంక్రాంతి, కనుమ పండుగలే ఉన్నాయి. పైగా ఈ మూడు రోజుల్లో రెండవ శనివారం, ఆదివారం వచ్చాయి. 13,17 తేదీలు మినహాయిస్తే 18వ తేదీ బదులు పునఃప్రారంభం అంటే ఈ సంవత్సరం సంక్రాంతికి రెండు రోజులే సెలవులిచ్చినట్లయింది. హిందూ పండగలపై కెసిఆర్ సర్కార్ కావాలనే వివక్ష చూపుతున్నట్టుగా అనిపిస్తుంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా సంక్రాంతికి ఇంత తక్కువ సెలవులు ఇచ్చినా దాఖలా లేదు. కావున సెలవులపై ప్రభుత్వం పునరాలోచన చేసి 21వ తేదీ వరకు సెలవుల్ని పొడగించాలి.

-పసునూరి శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### సైరన్ మార్చాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెలా ఇంటివద్దకే రేషన్ సరుకులు సరఫరా చేసే వాహనాల సైరన్‌ను మార్చాలి. ఈ వాహనాలు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు వినిపించే సైరన్ ప్రజలను బెంబేలు చేసే విధంగా ఉంటుంది. ఎందుకంటే వాహనాల సైరన్ శబ్దం పెద్దగా ఉంటూ పోలీసు, అంబులెన్స్ వాహనాల సైరన్ శబ్దం ఒకేలా ఉండడం గమనార్హం. కావున ప్రభుత్వం రేషన్‌సరుకులు సరఫరా చేసే వాహనాల సైరన్‌ను మార్చాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### ప్రభుత్వ బడులకు సౌరవిద్యుత్

తెలంగాణలో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు చేపట్టిన పాఠశాలల్లోసౌరవిద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాల గదులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసి రెండు కిలో వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. పాఠశాలల్లో విద్యుత్ నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య ఎంతగానో ఉపయోగపడుతుంది. పాఠశాలల నిర్వహణకు విడుదలవుతున్న నిధుల్లో అధికభాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే సరిపోతున్నాయి. ఈవిధానంలో పాఠశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందనుంది. విద్యుత్ కోతల భయం ఉండదు. నెట్ మీటరింగ్ విధానం ద్వారా మిగులు విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా విక్రయించుకునే అవకాశం కూడా ఉంది. విద్యా శాఖ, ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఏపిలోని పాఠశాలల్లో కూడా సౌర విద్యుత్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నీటి కాలుష్యంతో మృత్యుఘంటికలు

*ప్రతీ కుటుంబం సరాసరి ప్రతి సంవత్సరం సుమారు 3,615రూపాయలు ఈనీటి సంబంధించిన అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నారు. 3 నుంచి 5 పనిదినాలు కోల్పోవడం జరుగుతుంది. ముఖ్యంగా మనదేశంలో పారిశ్రామిక రంగాలు ఎక్కువగా ఉన్న 16 రాష్ట్రాల్లో ఈ నీటికాలుష్యం దీనివల్ల వచ్చే సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జలవనరుల శాఖ, పరిపాలన, పట్టణా భివృద్ధిశాఖ నీటికాలుష్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీరు అందివ్వాలి. అదే సమయంలో నీటిని వృథా చేయరాదు అనిప్రజలందరూ గ్రహించాలి. సమస్త ప్రాణకోటికి నీరే ఆధారం అని గ్రహించాలి. భవిష్యత్తు తరాలకు ఆహారం భద్రతతోపాటు మంచినీరు అందించాలి అని అందరూ భావించాలి.*



ఐ.ప్రసాదరావు

ప్రపంచాన్ని వెంటాడుతున్న అతి ముఖ్యమైన సమస్యలు వాయు, నీటి కాలుష్యాలు. వీటివల్ల సమస్త ప్రజానీకం, జంతుజాలం ప్రమాదం అంచున నిలబడి ఉన్నాయి. ముఖ్యంగా నీటి కాలుష్యం సమస్త నీటి వనరులైన నదులు, కాల్వలు, చెరువులు బావులు వంటి వాటిని మురికి కుపాలుగా మారుస్తూ కనీసం కడుపునిండా మంచినీరు తాగడానికి కూడా దిక్కులేని పరిస్థితిలోకి ప్రజలను నెట్టివేస్తుంది. మానవుని ఆరోగ్యాన్ని ధ్వంసం చేయడమేకాకుండా, ఆర్థికంగా తీవ్రమైన నష్టం కలుగచేస్తుంది. కాప్ 27, ప్యారిస్ ఒప్పందాలు ఎన్ని తీర్మానాలు చేసినా, ఆచరణలో విఫలం అవుతున్నారు. ఆరోగ్య భద్రత మంచి నీరు లభ్యతపై ఆధారపడి ఉందని మరువరాదు. భారతదేశంలో 1974లో చేసిన నీటి భద్రత, కాలుష్య నియంత్రణ చట్టం, వాటర్‌సెస్ చట్టం 1977, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ఉన్నా నేటికీ అనుకున్నంత ప్రయోజనాలు చేకూరలేదు. ఈ చట్టాల ద్వారా నీటిని కలుషితం చేసే వారిపై కఠిన నిర్ణయాలు, జరిమానాలు విధించే అవకాశం ఉన్నా అనుకున్నంతగా పగడ్బందీగా అమలు జరగడంలేదు అనేది నిర్వివాదాంశం. గంగానది పరిశుభ్రత కోసం ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారో, ఎంత ప్రయోజనం ఒనగూరుతుందో ప్రత్యక్షంగా మనం చూస్తూనే ఉన్నాం. నీటి కాలుష్యానికి ప్రధానకారణాలు మున్సిపల్ సేవేజ్, గృహ, గనుల, పారిశ్రామిక వ్యర్థాలు. మున్సిపల్, గృహ వ్యర్థాలు సక్రమంగా మేనేజ్‌మెంట్ చేయడంలో నేటికీ మన వ్యవస్థలు చాలా వెనుకబడి ఉన్నాయి. నేడు అందుబాటులో ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వ్యర్థాల ద్వారా విద్యుత్, రీసైక్లింగ్ వస్తువులు తయారు చేసి ప్రయోజనం పొందవచ్చు. ఆ విధంగా ఆలోచన చేయాలి. ఇటీవల కాలంలో పొడి చెత్త, తడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారు. ఆహ్వానించదగ్గ పరిణామం. కొన్ని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతన టెక్నాలజీ ద్వారా ఈ వ్యర్థాలను సక్రమంగా వినియోగించుకోవాలని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి. దేశవ్యాప్తంగా ప్రతీరోజూ 1,47,613 మిలియన్ల టన్నుల వ్యర్థాలు వస్తుంటే, వీటిలో కేవలం30శాతం మాత్రమే ఒక క్రమపద్ధతిలో డిస్పోజ్ చేస్తున్నాం అని సాక్షాత్తు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులు తెలుపుట గమనార్హం. ప్రతీరోజూ 72,368 మిలియన్ల లీటర్ల వ్యర్థ నీరు బయటకు వస్తుంటే, వీటిలో కేవలం 20,235 మిలియన్ల నీరునే సద్వినియోగం చేసుకొనుట జరుగుతుంది. 40వేల మిలియన్ల లీటర్ల మురికి నీటిలో కేవలం 20 శాతం శుభ్రత చేయగలుగుతూ మిగిలిన 80శాతం నీటిని వృధాగా విడిచిపెట్టడం జరుగుతుంది. సుమారు 39శాతం భారత జనాభా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తూ ప్రతీరోజూ 1,43,449 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు విడుస్తున్నారు. వీటి సద్వినియోగంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. మైనింగ్ వలన కూడా జలవనరులు కలుషితం అవుతున్నాయి. ముగ్గురాయి, పెట్రోల్, బొగ్గు వంటి తవ్వకాల ద్వారా ఉప్పునీరు వ్యాప్తి చెందుతుంది. జలవనరులు కలుషితం వలన దీనిలోని మత్స్యసంపద కోల్పోవడం జరుగుతుంది. హైడ్రాలిక్ మైనింగ్, డ్రెడ్జింగ్ వలన నదులు, నీటి వనరులు కలుషితం అవుతున్నాయి. ఇక పారిశ్రామికవ్యర్థాల వలన పంటలు, ఆహారం,



పండ్లు, కూరగాయలు అన్నీ కలుషితం అవుతున్నాయి. తోలు పరిశ్రమ వ్యర్థాలు, పెట్రోలియం రిఫైనింగ్ చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలు, ఐరన్ అండ్ స్టీల్‌ప్లాంట్, నాన్ ఫెర్రస్ మెటల్స్, రబ్బరు, పేపర్, మాంసం వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం అవుతున్నాయి. స్వచ్ఛమైన నీటికి ఉండే రంగు, రుచి కోల్పోవడం జరుగుతుంది. ముఖ్యంగా పారిశ్రామికవ్యర్థాలు కెమికల్స్, మెటల్స్, సీసం, మెర్క్యూరీ, కాడ్మియం జింక్‌వంటి వాటి ద్వారా మానవుని ఆరోగ్యం క్షీణించడంతోపాటు పర్యావరణకాలుష్యం పెరుగుతుంది. వ్యవసాయ భూముల్లో కూడా ఈ కలుషితమైన నీరు ప్రవహిస్తోంది. దీంతో పంట దిగుబడి, క్వాలిటీ పాడు అవుతున్నది. ప్రతీ సంవత్సరం 1200 మిలియన్ల విలువ చేసే మత్స్య సంపద కోల్పోవడం జరుగుతుంది. అంతేకాకుండా ఒక్క 2020లోనే 500మిలియన్ల విలువ చేసే బ్రిడ్జిలు, పైప్‌లైన్లు, బ్యారేజ్లు వివిధ నిర్మాణాలు ఈ నీటి కాలుష్యం వలన ధ్వంసం అయ్యాయి అని నివేదికలు చెబుతున్నాయి. ఈ నీటి కాలుష్యం వలన నీటి సంబంధించిన వ్యాధులు, టైఫాయిడ్ వంటిరోగాలు బారిన ప్రజలుపడుతున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల్లో ఈ నీటికాలుష్యం వలన అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నారు అని తెలుస్తోంది. ఈ జబ్బులు నివారణకై సుమారు 530 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారు. మనభారతదేశంలో సుమారు ప్రతీ సంవత్సరం 20లక్షల మంది కలుషితమైన నీరు తాగుతూ, కలరా, డయేరియా వంటి వ్యాధులకు బలవుతున్నారు. సరాసరి 38 లక్షల మంది ఈ నీటికి సంబంధించిన అనారోగ్యాలకు గురవుతుండగా వీరిలో 1.5మిలియన్ల చిన్నారులు మృత్యువాతపడుతున్నారు. చాలా బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకొని ఆజాదికా అమృతోత్సవం అని ఘనంగా సంవత్సరం పొడవునా పెద్దఎత్తున పండుగలు జరుపుకున్నా, కనీసం అందరికి మూడుపూటలా తిండి ఎలా ఉన్నా, కనీసం తాగేందుకు నీళ్లు ఇవ్వ లేకపోవుట దేనికిసంకేతం? అభివృద్ధి అంటే కొన్నిసంఖ్యలకు, కాగితాలకే పరిమితం కాకుండా, వాస్తవంగా ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, నీరు వంటివి అందరికీ అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయాలి. 2010లోనే రాజీవ్ గాంధీ జాతీయ డ్రింకింగ్ వాటర్ మిషన్' సర్వేప్రకారం దేశంలో సుమారు కొన్ని మిలియన్ల ఆవాసాలు పరిశుభ్రమైన నీరులేని ప్రాంతాలుగా గుర్తించారు. ప్రస్తుతం ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో అడవులు నరికివేత, అక్రమ మైనింగ్, పారిశ్రామిక వ్యర్థాలు వలన ఇంకా ఎన్నో నూతన ఆవాసాలు పరిశుభ్రమైన నీరులేకుండా తయారవుతున్నాయో అంతు చిక్కని పరిస్థితి. ప్రతీసంవత్సరం భారత్‌లో సుమారు 40 మిలియన్ల జనాభా నీటిసంబంధిత అనారోగ్యాలైన డయేరియా, కలరా, హైపటైటిస్, చర్మవ్యాధులు, కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులకు గురవుతున్నారు. మూడు నుంచి ఐదు మిలియన్ల జనాభా కేవలం డయేరియాతో మృత్యువాతపడుతున్నారు. అంతేకాకుండా, దేశ జిడిపిలో సుమారుఐదుశాతం సమాన నిధులు తమ సొంత జేబులో నుంచి ఈ నీటి సంబంధించిన అనారోగ్యాలకు దేశ ప్రజలు ఖర్చు చేస్తున్నారు అని బ్రాన్డన్ అండ్ హోమన్ సర్వే తెలిపింది. ప్రతీ కుటుంబం సరాసరి ప్రతి సంవత్సరం సుమారు 3,615రూపాయలు ఈనీటి సంబంధించిన అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నారు. 3 నుంచి 5పనిదినాలు కోల్పోవడం జరుగుతుంది. ముఖ్యంగా మనదేశంలో పారిశ్రామిక రంగాలు ఎక్కువగా ఉన్న 16 రాష్ట్రాల్లో ఈ నీటికాలుష్యం దీనివల్ల వచ్చే సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జలవనరుల శాఖ, పరిపాలన, పట్టణా భివృద్ధిశాఖ నీటికాలుష్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీరు అందివ్వాలి. అదే సమయంలో నీటిని వృథా చేయరాదు అని ప్రజలందరూ గ్రహించాలి. సమస్త ప్రాణకోటికి నీరే ఆధారం అని గ్రహించాలి. భవిష్యత్తు తరాలకు ఆహారం భద్రతతోపాటు మంచినీరు అందించాలి అని అందరూ భావించాలి, ఆచరించాలి. ●

# కనుమరుగవుతున్న కుల వృత్తులు



కోట దామోదర్

మానవ నాగరికత పరిణామ క్రమంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన వృత్తి కుమ్మరి వృత్తి. మట్టితో మహత్తర ప్రయోగాలు చేసి మట్టి పాత్రలకు జీవం పోసింది కుమ్మరి. మనిషి పుట్టుక, చావు, దైవ కార్యాలకు కుండ ఎంత ఉపయోగమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మానవ జాతికి తొలి పనిముట్టును అందించడమే కాక జీవనానికి అత్యవసర నిత్యావసర వస్తువుగా తీర్చిదిద్దిన ఘనత కుమ్మరిది. పూర్వం మానవుడు మట్టిపాత్రలు మాత్రమే వాడి ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాడు. మనిషి పుట్టుక, చావు కుండ లేనిదే పూర్తికాదనడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. ఇలా మనిషి మనుగడకు మట్టిపాత్రలు ప్రధాన పాత్ర పోషించాయని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మట్టిని కుండగా మలచడంలో నేర్పరితనం ఉంటుంది. సాధారణంగా అది అందరికి సాధ్యం కాదు. నాడు పెళ్లిళ్లు, దశ దినకర్మలు, గ్రామాలలో జరుపుకునే బోనాలు, ఉగాది, జాతరలకు కుమ్మరులు తయారు చేసిన కుండలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. అన్నం వండుకోవడానికి, నీళ్లు నిల్వ చేయడానికి, నీళ్లుమరగపెట్టడానికి, వస్తువులను భద్రపరచడానికి, కూరాడు, ముంత, దీపపు ప్రమిదలు, కల్లు కుండలు, మట్టి బొమ్మలు, పూల కుండీలు, నీళ్ల బుంగలు, ఇంటి నిర్మాణం కోసం పెంకులను, డబ్బులను దాచుకునేందుకు గళ్ల గురిగిలను, వేసవికాలంలో చల్లని నీటిని అందించే కూజాలను తయారు చేసేవారు. కొంత మంది అనారోగ్యానికి గురైనప్పుడు సైతం కుమ్మరి కుండలనే వినియోగించేవారు. ఎందుకంటే అంటు వ్యాధులవ్యాప్తిని అరికట్టడంలో ఇవి ఎంతో దోహదపడుతుంటాయి. ఇలా మట్టిపాత్రలను అనేక విధాలుగా ఉపయోగించుకునేవారు. అతి సాధారణంగా కనిపించే ఒక కుండ తయారీ వెనుక ఎంతో కష్టం దాగి ఉంటుంది. ముందుగా చెరువుల్లో రేగడి మట్టిని తీసుకొచ్చి అందులో రాళ్లు లేకుండా జల్లెడ పట్టి ఇసుక మాదిరిగా తయారు చేస్తారు. ఎన్ని కుండలు చేయాలనుకున్నారో దానికి ఎంత మట్టికావాలో అంత మట్టి ఒక దగ్గర పోసి అందులో కొన్ని నీళ్లు కలిపి ముద్దలను కుమ్మరి చక్రంపై (సారె)పై చేర్చి పొడుగాటి కర్రతో గిరగిరా రెండు చేతులతో తిప్పుతూ మట్టిని చేతివేళ్లతో నేర్పరితనం రంగరించి కావాల్సిన ఆకృతి వచ్చేవరకు మలిచి దానిని కొలిమిలో ఉంచి కాల్చుతారు. ఎండాకాలంలో వేడి తీవ్రత నుండి ఉపశమనం పొందడానికి కుండలను ఎక్కువగా వాడేవారు. పర్యావరణానికి ముప్పు కలిగించడంతోపాటు సమస్త జీవరాసులపై దుష్ప్రభావం చూపే ప్లాస్టిక్ వస్తువులు విరివిగా మార్కెట్లను ముంచెత్తుతుండడంతో కుమ్మరులు తయారు చేసే మట్టి పాత్రలకు ఆదరణ కరువైంది. కుమ్మరులు ఒకప్పుడు ఊరి చెరువులో నుండి తామే స్వయంగా మట్టితెచ్చుకుని తక్కువ ఖర్చుతో కుండను తయారు చేసినప్ప టికీ అప్పట్లో బాగా గిరాకీ ఉండడంతో లాభసాటిగా ఉండేది. కానీ ఈ రోజుల్లో రోజంతా కష్టపడి కుండలు చేస్తే కనీసం రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదు. అయినాసరే వృత్తిపై మమకారంతో అమ్ముకుందామంటే గిరాకీ ఉండడం లేదు. బతుకుదెరువు కోసం ఇతర వృత్తులపై ఆధార పడి జీవనం సాగించాల్సిన పరిస్థితులు నెలకొనడంతో వృత్తినే నమ్ముకున్న కుమ్మరి జీవితం నేడు అగమ్యగోచరంగా తయారైంది. ఎంతో కళానైపుణ్యంతో కూడుకున్న కుమ్మరి వృత్తి ఆదరణ కరవై ఇలా అంతరించిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. నేడు ప్లాస్టిక్, స్టీలు, సిల్వర్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో కాలచక్రంతో పోటీపడలేక మట్టికుండ కనుమరుగైపోతోంది. ●

# రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేదెప్పుడు?



పులిరాజు

రెండువేల ఇరవైరెండు నాటికి భారతదేశ రైతాంగ ఆదాయం రెట్టింపు చేస్తానని స్వయాన భారత ప్రధాని నరేంద్రమోడీ2016 ఫిబ్రవరి 28న ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో జరిగిన రైతు యాత్రలో ప్రకటించారు. 2022 నాటికి స్వతంత్ర వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని అనడం చాలా ఆహ్వానించదగిన విషయమే. అయినప్పటికీ ఇప్పటికీ ఇంకా ఆదాయం మాట అటు ఉంచితే రోజు, రోజుకు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోతుంది. 2014 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లాలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ ఇప్పటి ప్రధాని మోడీ నాకు కనుక మీరు ప్రధానమంత్రిగా అవకాశం ఇస్తే రైతాంగ సమస్యలపైన వేసిన డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఆదాయం రెట్టింపు మాట ఏమోగాని 2013 సంవత్సరానికి 2018 సంవత్సరానికి రైతుల అప్పులు రెట్టింపు అయ్యాయి. 2022 సంవత్సరం ముగిసిన 2023వ సంవత్సరంలోకి అడుగుపెట్టాం. దశాబ్దాలు మారుతున్నా రైతుల కన్నీరు మాత్రం ఆగడం లేదు. భారత రైతాంగానికి స్థిరమైన ఆదాయం లేకపోవడం, అప్పుల కోసం వడ్డీ వ్యాపారులపైన ఆధారపడడం, పండిన పంటలకు సరైన మద్దతుధర లేకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేక వ్యవసాయమే ఒక శాపంగా మారి దేశవ్యాప్తంగా చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న సంవత్సరం నుండి రైతు ఆత్మహత్యలు 2016 సంవత్సరంలో 11,379 కాగా 2017 సంవత్సరంలో 10,655 మంది, 2018 సంవత్సరంలో 10,349 మంది రైతులు, 2019 సంవత్సరంలో 10,281 మంది, 2020 సంవత్సరంలో 10,677మంది, 2021 సంవత్సరంలో 10,881 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. ప్రధాన మంత్రి ప్రకటించిన ఆరు సంవత్సరాలలో 53,873 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2022 సంవత్సరంలో కూడా దాదాపుగా పదివేల మందికిపైగా ఆత్మహత్య చేసుకుని ఉంటారు. రోజురోజుకు రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది నాయకులు మారిన ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్న చందంగా రైతాంగ పరిస్థితి ఉంది. నూటికి 62శాతం మంది వ్యవసాయంపై ఆధారపడుతూ ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్న రైతాంగంపైన అందరికీ చిన్నచూపే. ఎన్నికల సమయంలో మాత్రమే రైతాంగ సమస్యలపైన హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రభుత్వాలు, పార్టీలు, నాయకులు ఉన్నంతకాలం రైతుల పరిస్థితి ఇలాగే ఉంటుంది. ఆల్ ఇండియా డెబిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సర్వే ఆఫ్ ఇండియా తాజాగా 77వ రౌండ్‌లో భాగంగా 2019 జనవరి



డిసెంబర్ మధ్యకాలంలో తాజా సర్వే నిర్వహించి ఆ వివరాలు దీనికి ముందు పనులు 1972, 1982,1992,2002,2013 తాజాగా 2019లో భారతదేశంలో 30జూన్ 2018 కటఫ్ తేదీగా తీసుకొని 5,940 గ్రామాలలో 69,455 కుటుంబాలను, పట్టణాలలో 47,006 కుటుంబంలో సర్వేచేసి వివరాలను వెల్లడించింది. ఈ సర్వేలో భాగంగా భారతదేశంలో 51.9శాతం రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నాయని వెల్లడించింది. 2018నాటికి దేశంలో ఒక్కొక్క రైతు కుటుంబంపైన సగటు అప్పు 74,121 రూపాయలు. 2013లో సగటు రైతు కుటుంబం అప్పు 47వేల రూపాయలు మాత్రమే. రైతుల ఆదాయం నానాటికి దిగజారిపోతుంది. దేశంలో 2.5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు 72.6శాతం ఉన్నారు. హెక్టారు భూమి ఉన్న రైతు కుటుంబానికి సగటున రోజుకు 224రూపాయల ఆదాయం మాత్రమే వస్తుంది. అంటే నెలకు ఆ కుటుంబానికి సగటు ఆదాయం 6,944 రూపాయలు మాత్రమే. నిజానికి రైతు కుటుంబ ఆదాయం దినసరి కూలీ కంటే తక్కువ గ్రామీణ ప్రాంతాలలో దినసరి 300 నుండి 500 రూపాయల వరకు ఉంటుంది. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయంలో భారీ కోత విధించింది. ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి పథకం నుంచి కేవలం కొన్ని నెలల వ్యవధిలోని దాదాపు రెండు కోట్ల మంది రైతులు తొలగించారు. 2022-23వ విడత (ఏప్రిల్, జులై)లో 10,45,59,905 మంది రైతులకు పిఎం కిసాన్ పథకం వర్తిస్తే 12వ విడత (ఆగస్టు, నవంబర్) 8,42,14,408 మంది రైతులకు మాత్రమే పిఎం కిసాన్ వర్తించింది. 2,03,45,497 మంది రైతులు పిఎం కిసాన్ పథకం నుంచి తొలగించబడ్డారు. తొలగింపు ద్వారా కేంద్ర ప్రభుత్వం 5,108 కోట్ల రూపాయలను మిగిలించుకుంటుంది. ప్రధానమంత్రి ప్రకటన తర్వాత కేంద్ర ప్రభుత్వం 2016 ఏప్రిల్ 13వ తేదీన రైతుల ఆదాయం రెట్టింపు కమిటీ డిఎఫ్ఐ(డబులింగ్ ఫార్మర్ ఇన్‌కమ్) పైన అధ్యాయం చేయడానికి అశోక్ దాళ్వాయి నేతృత్వంలో 16మంది నిపుణుల కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ 14 వ్యాల్యూములలో నివేదికను సమర్పించింది. 2017 ఆగస్టులో మొదటి సంపుట నివేదిక 2018 సెప్టెంబర్‌లో మరో నివేదిక ఈ కమిటీ 16సిఫారసులు చేసింది. అందులో ముఖ్యంగా రైతు పండించే పంటకు కనీస మద్దతు ధర ఉత్పత్తి ఖర్చుకంటే 1.5 రెట్లు ఉండాలని సిఫారసు చేసింది. వ్యవసాయ మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ 2000 కోట్లతో 22వేల గ్రామాలలో గ్రామస్థాయి మార్కెట్లు ఏర్పాటు చేయాలని, 585 వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీలను అప్‌గ్రేడ్ చేయాలని సూచించింది. ధర, డిమాండ్, అంచనాలు, భవిష్యత్తు, ఎంపికలు, వ్యవసాయ అభివృద్ధి చేయడానికి సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని లాంటి కొన్ని సిఫారసులు చేసింది. ప్రభుత్వాలకు వ్యవసాయరంగంపైన నిజమైన చిత్తశుద్ధి ఉంటే వ్యవసాయరంగంపైన ప్రభుత్వాలు వేసిన కమిటీల సిఫారసులను పార్లమెంట్లో చర్చించి తు.చ తప్పకుండా అమలు చేయాలి. రెట్టింపు ఆదాయం మాట అటుంచి కనీసం వ్యవసాయదారులు ఆత్మహత్య చేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. వ్యవసాయం చేసే రైతులు బతకాలంటే పండించిన ప్రతిపంటలకు చట్టబద్ధమైన లాభసాటి ధరను ప్రకటించాలి. రైతులకు ఆదాయ భద్రతకల్పించాలి. రైతులందరికీ బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణాలను అందించాలి. దేశవ్యాప్తంగా పంటల బీమాను రైతు యూనిట్‌గా తీసుకొని అమలుచేయాలి. దేశవ్యాప్తంగా వ్యవసాయ కుటుంబాన్నియూనిట్‌గా తీసుకొని రైతు బీమాను అమలు చేయాలి. అన్నిరకాల వ్యవసాయ పరికరాలు దేశవ్యాప్తంగా 90 శాతం సబ్సిడీ రూపంలో రైతులకు అందించాలి. ●

# జోషిమఠ్ ప్రకృతి వైపరీత్యంపై ఉన్నతస్థాయి సమీక్ష

### స్వయంగా పర్యవేక్షిస్తున్న ప్రధాని మోడీ
### ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి పర్యటన
### 600 కుటుంబాలను ఖాళీ చేయించిన యంత్రాంగం



**న్యూఢిల్లీ, జనవరి 8:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌లో ఇళ్లు కుంగిపోతుండటం, ప్రజలు నివాసాలను వీడి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోతుండటంపై ప్రభుత్వం అత్యున్నతస్థాయి సమీక్షను నిర్వహించింది. ప్రధాని కార్యాలయంలోకూడా ఉన్నతస్థాయి సమావేశంనిర్వహించారు. ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌ప్రాంతంలో భూమి కుంగిపోతుండడం, ఇళ్లకు పలుచోట్ల పగుళ్లు, బీటలు వారుతున్న సంఘటనలపై రాష్ట్రం వ్యాప్తంగా గుబులు రేగుతోంది. ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి పికె మిశ్రా ఈ సమీక్షనునిర్వహించారు. వీరితోపాటు కేబినెట్ కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులు, జాతీయ విపత్తు నివారణసంస్థ అధికారులు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు. జోషిమఠ్‌ప్రాంత జిల్లా అధికారులు, ఇతర ఉత్తరాఖండ్ సీనియర్ అధికారులు వీడియోకాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ సమీక్షలో పాల్గొంటారు. ఇప్పటికే ప్రధాని మోడీ ఉత్తరాఖండ్ సిఎం పుష్కరసింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంఘటనలో బాధితులకు చేసేది పునరావాసం ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయసమాచారం ప్రకారం వెంటనే దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు అమలుచేయాలని, ఇలాంటి ఉపద్రవాల సమయంలో ప్రజలకు మరింతభద్రత కల్పించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. జోషిమఠ్ సంఘటనపై కార్యాచరణను ప్రధాని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఇపుడు కొనసాగుతున్న పనులను కూడా ఆరాతీసినట్లు తెలిసింది. తాజాగా జోషిమఠ్‌ప్రాంతాన్ని కొండచరియలు విరిగిపడే ప్రాంతంగాప్రకటించారు. సుమారు 60 కుటుంబాలు ఈప్రాంతంలో నివాసయోగ్యంకాని ఇళ్లలో ఉంటున్నట్లు తేలింది. వీరందరిని ఖాళీచేయించి తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. చమోలి జిల్లామేజిస్ట్రేట్ హిమాంశు ఖురానా ప్రభావిత ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి జరిగిన నష్టాన్ని అంచనావేసారు. బీటలు వారి, పగుళ్లు బారుతున్న ఇళ్లను ఖాళీచేసి వెంటనే తాత్కాలిక కేంద్రాలకు తరలి వెళ్ళేయాలనికోరారు. ఇళ్లకు బీటలు వారడం, భూమి కుంగిన వైనం సుమారు 1.5 కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించింది. తాత్కాలిక పునరావాసకేంద్రాలను నాలుగైదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసారు. కొన్ని భవనాలు, మరికొన్ని హోటళ్లు, గురుద్వారా, రెండు ఇంటర్మీడియట్ కళాశాలలుకూడా ఇందు కోసం స్వాధీనంచేసుకున్నారు. ఈ ప్రాంతంలోని బాధిత కుటుంబాలన్నింటినీ వీటిలో తరలిస్తారు. ఇక్కడ 1500 మందివరకూ నివసించే అవకాశంఉంది. జోషిమఠ్‌ప్రాంతంలో ఉన్న శంకరాచార్య మఠ్‌కూడా పగుళ్లు బారుతోంది. జోయయతిమఠ్ పాలన యంత్రాంగంప్రకారం ఈ పగుళ్లు గడచిన 15రోజులనుంచి మరింతపెరిగాయని చెపుతున్నారు. మఠాధిపతి స్వామి విశ్వప్రియానంద మాట్లాడుతూ ఇదొక ప్రకృతి వైపరీత్యం అన్నారు. ఈపవిత్రప్రాంతంలో గడచిన కొన్నేళ్లుగా కొండ చరియలు విరిగిపడుతున్నాయని, ఇపుడు భూమి కుంగుతున్నదని, ఇళ్లన్నీ పగుళ్లుబారుతున్నట్లు ఆమె వెల్లడించారు. బదరినాథ్, హేమ్‌కుంద్‌సాహిబ్, అంతర్జాతీయ స్కీయింగ్‌కేంద్రం ఔలి వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు జోషిమఠ్ ముఖద్వారాంగా ఉంటున్నది. ముఖ్యమంత్రి పుష్కరసింగ్ జోషిమఠ్‌ప్రాంతాన్ని సందర్శించి తొలి ప్రాధాన్యతగా ముందు పగుళ్లుబారిన ఇళ్లనుంచి నివాసితులను ఖాళీచేయించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని స్వయంగా ఆయన పరిశీలించారు. 600వరకూ కుటుంబాలు తక్షణమే ఖాళీచేయాల్సిన అవసరం ఉందన్నారు. భారీగా దెబ్బతిన్న ఇళ్లను వెంటనే కూల్చివేయాలని అధికారులుసైతంప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఎనిమిది మంది నిపుణుల ప్యానెల్ జోషిమఠ్‌లో ఉన్న ఇళ్లను మరింతగా పగుళ్లు వచ్చాయని, వెంటనే వీటిని కూల్చివేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జోషిమఠ్‌ప్రాంతంలో దెబ్బతిన్న ఇళ్లపరిస్థితిని అంచనా వేసేందుకు రెండురోజులపాటు ఈ బృందం సర్వే చేసింది.



## చైనాలో జనంపైకి దూసుకెళ్లిన ట్రక్కు
### 19మంది మృతి, 20మందికి గాయాలు

**బీజింగ్, జనవరి 8:** చైనాలో ఓ ట్రక్కు జనంపైకి దూసుకువెళ్లిన ఘటనలో 19 మంది చనిపోగా, 20మంది గాయపడ్డారు. జియాంగ్సీ ప్రావిన్స్‌లోని నాన్‌చంగ్ శివార్లలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. నాన్‌చంగ్ శివార్లలో టాయిలింగ్ గ్రామం వద్ద ఓ వ్యక్తి అంతిమ యాత్ర కోసం రోడ్డు పక్కన టెంట్ వేశారు. అంతిమయాత్రలో పాల్గొనేందుకు జనం గుమికూడిన సమయంలో ఓ ప్రయాణికుల ట్రక్కు వారిపైకి దూసుకువచ్చింది. ఈ ఘటనకు ఓవైపు పొగమంచు, మరోవైపు డ్రైవర్ నిర్లక్ష్యం కూడా కారణమని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన చోట పొగమంచు దట్టంగా అలుముకొని ఉన్నట్లు సిసిటివి ఫుటేజీ ద్వారా తెలుస్తోంది. చైనాలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణమయ్యాయి. చైనాలో లూనార్ నూతన సంవత్సరం వేడుకలకు కొవిడ్ నిబంధనలు సడలించడంతో ప్రయాణాలు పెద్దసంఖ్యలో ప్రారంభమయ్యాయి. గత నెల జెంగ్‌ఝూలోని జాతీయ రహదారిపై పొగమంచు కారణంగా వందలాది వాహనాలు ఢీకొన్న ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందారు. గతేడాది సెప్టెంబర్‌లో గ్యూజో ప్రావిన్స్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 27మంది ప్రయాణికులు మరణించారు.



## పోలీసులు నాకు విషం ఇస్తారేమో: అఖిలేష్ యాదవ్
### పోలీసులిచ్చిన టీ తాగేందుకు నిరాకరించిన ఎస్‌పి అధినేత

**లక్నో, జనవరి 8:** సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఉత్తర ప్రదేశ్ పోలీసులను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం లక్నోలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లిన సందర్భంగా ఆయనకు అక్కడి పోలీసులు మర్యాదపూర్వకంగా తేనీరు(టీ) ఇచ్చేందుకు యత్నించారు. అయితే, వారిచ్చిన టీ తీసుకునేందుకు అఖిలేశ్ నిరాకరించారు. ఆ సందర్భంగా అఖిలేశ్ మాట్లాడుతూ 'నేను ఇక్కడి టీ తాగను. మాది మేం తెచ్చుకుంటాం లేదా బయటి నుంచి తెప్పించుకుంటాం. నాకు మీరు విషం కలిపి ఇస్తే పరిస్థితి ఏమిటి..? నేను మిమ్మల్ని నమ్మను' అన్నారు. ఈ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ వ్యాఖ్యలు చేసిన అనంతరం ఆయన తన వెంట వచ్చిన పార్టీ కార్యకర్తల్లో ఒకరిని పిలిచి బయటి నుంచి టీ తేవాలని పురమాయించారు. ఎస్‌పి ట్విట్టర్ ఖాతాను నిర్వహిస్తున్న మనీశ్ జగన్ అగర్వాల్‌ను ఆదివారం హజ్రత్‌గంజ్‌లో పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో అఖిలేశ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లి నిరసన తెలిపారు. ఆ తర్వాత మనీశ్ అగర్వాల్‌ను కలిసేందుకు గోసాయిగంజ్‌జిల్లా జైలుకు వెళ్లారు. పార్టీ ట్విట్టర్ ఖాతాను నిర్వహిస్తున్న మనీశ్‌పై మూడు కేసులు నమోదయ్యాయి. అభ్యంతరకర వ్యాఖ్యల్ని ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారని ఆరోపిస్తూ ఈ కేసులు నమోదయ్యాయి. మనీశ్‌ని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఎస్‌పి నేతలు, కార్యకర్తలు డిజిపి ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. మనీశ్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కేబినెట్ విస్తరణ
### ఏడుగురు కేబినెట్ మంత్రులు, ఆరుగురు చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీల నియామకం, రాజ్‌భవన్‌లో ప్రమాణం చేసిన మంత్రులు, సిపిఎస్‌లు



**సిమ్లా, జనవరి 8:** హిమాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రి సుఖ్‌వీందర్‌సింగ్ సుఖు మంత్రివర్గాన్ని విస్తరించారు. ఏడుగురు ఎమ్మెల్యేలను మంత్రులుగాను, ఆరుగురు ఎమ్మెల్యేలను చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శులుగాను నియమించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా రాజ్‌భవన్‌లో ప్రనమాణ స్వీకారం చేసారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ వీరందరిచేత ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యేల మద్దతుదారులు చొచ్చుకుని రావడంతో రాజ్‌భవన్ క్రిక్కిరిసిపోయింది. మంత్రుల్లో ఐదుగురు రాజ్‌పుత్‌లు ఒకరు బ్రాహ్మణుడు కాగా మరొక సభ్యుడు ఎస్‌టి, ఒకరు ఎస్‌సి మరొకరు ఒబిసి కేటగిరీలనుంచి ఎంపికయ్యారు. దహనిరామ్‌శాండిల్, చందర్‌కుమార్, హర్షవర్ధన్ చౌహాన్, జగత్‌సింగ్ నేగి, రోహిత్‌ఠాకూర్, అనిరుద్ సింగ్, విక్రమాదిత్యసింగ్‌లున్నారు. వీరిలో విక్రమ్ గత ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ కుమారుడు కావడం గమనార్హం. వీరి ప్రమాణాలుచేసిన వెనువెంటనే ముఖ్యమంత్రి ఆరుగురు ఎమ్మెల్యేలను చీఫ్‌పార్లమెంటరీ కార్యదర్శులు (సిపిఎస్)లుగా నియమించారు. వారుకూడా ముఖ్యమంత్రి సమక్షంలో ప్రమాణస్వీకారం చేసారు. సుందర్‌ఠాకూర్, రామ్‌కుమార్, ఆశిశ్‌భుటైల్, కిశోరిలాల్, మోహన్‌లాల్ బ్రాక్త, సంజయ్ అవస్తిలు ప్రమాణంచేసారు. మంత్రులుగా వీరిని చేర్చుకోవాలని ఒక జాబితాను సిఎం హైకమాండ్‌కు పంపించారు. అయితే ఏడుగురిని మాత్రమే కేబినెట్‌లోకి చేర్చుకున్నారు. అందరుపదిమందిపేర్లను ఒకేసారి ఇవ్వకుండా పార్టీ హైకమాండ్ కొంతపరిశీలనలో ఉంచిందన్నారు. మొట్టమొదటి కేబినెట్ విస్తరణ తర్వాత మరోసారి విస్తరణ ఉంటుందని పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణ ఉంటుందని తేలింది. డిసెంబరులో అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖు 11వ తేదీన ప్రమాణంచేసారు. డిప్యూటిసిఎంగా ముఖేష్ అగ్నిహోత్రి ప్రనమాణంచేసారు. అప్పటినుంచి కేబినెట్ విస్తరణ జరగలేదు. గరిష్టంగా 12 మంది మంత్రులతో కేబినెట్ ఏర్పాటుకు వీలుంటుంది. తాను పదిమంది ఎమ్మెల్యేల జాబితాను అందచేసానని, పార్టీ హైకమాండ్ క్లియర్ చేసిన వెంటనే కేబినెట్ ప్రకటిస్తామని సిఎం సుఖు అంతకు ముందు చెప్పారు.

కాగా రాజ్‌భవన్‌లో మంత్రులుగా ప్రమాణంచేసిన ఎమ్మెల్యేల అనుచరుల రాకతో పోలీసులకు ఒకదశలో వారిని కట్టడిచేయడం కూడా కష్టం అయింది. రాజ్‌భవన్ దర్బార్‌హాల్‌మొత్తంక్రిక్కిరిసిపోయింది. అభిమానులు దూసుకుని రావడంతో రాజ్‌భవన్ దర్బార్‌హాలులోని రెండు అద్దాలు కూడా పగిలిపోయాయి. సిమ్లా జిల్లాకు ముగ్గురుమంత్రులు వచ్చారు. దీనితో భారీ సంఖ్యలో అభిమానులు మద్దతుదారులు నినాదాలు చేసుకుంటూ రాజ్‌భవన్‌వద్దకు చేరారు. వీరిని అదుపుచేయడం పోలీసులకు కూడా కష్టం అయింది.

## ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు సాయంగా
# 75 బస్సులు అందజేత
### భారత హైకమిషనర్ వెల్లడి

**కొలంబో, జనవరి 8:** ఆర్థిక లోటుతో విలవిల్లాడుతున్న శ్రీలంక దేశానికి ప్రజా రవాణా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా భారత్ ఆ దేశానికి తోడ్పాటునందిస్తున్నది. ఈ మేరకు శ్రీలంకకు భారత్ 75 ప్యాసింజర్ బస్సులను అందజేసింది. పొరుగుదేశానికి చేయూత విధానంలో భాగంగా శ్రీలంకకు భారత్ బహుముఖంగా సహాయం అందిస్తున్నది. 1948లో బ్రిటన్ నుంచి శ్రీలంక స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి ఆ దేశం తీవ్రమైన ఆర్థిక, మానవతా సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నది. అయితే శ్రీలంకకు ప్రజా రవాణా సదుపాయాన్ని కల్పించడంతో భాగంగా ఆ దేశ ట్రాన్స్‌పోర్టు బోర్డుకు 75 బస్సులను భారత్ హైకమిషనర్ అప్పగించారని శ్రీలంకలోని భారత్ హైకమిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఆ దేశంలో ప్రజారవాణాలో మౌలిక సదుపాయాలను పటిష్టంచేయడానికి భారత్ సహాయంలో భాగంగా 500 ప్యాసింజర్ బస్సులను సరఫరా చేస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే రుణ రూపేణా శ్రీలంక పోలీసు విభాగానికి 125 ఎస్‌యువి వాహనాలను కూడా గత యేడాది డిసెంబరులో భారత్ అందజేసింది. శ్రీలంక పోలీసు విభాగానికి తీవ్రమైన వాహనాల కొరత ఏర్పడి ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. శ్రీలంక దేశ చరిత్రలో తొలిసారిగా 50 బిలియన్ డాలర్లకుపైగా విదేశీ రుణానికి సంబంధించి శ్రీలంక ప్రభుత్వం గత యేడాది మే నెలలో డెట్ డిఫాల్ట్‌గా ప్రకటించింది. గత యేడాదిలో మొత్తంగా ఆ దేశానికి దాదాపు నలుగు బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని భారత్ అందజేసింది. అయితే గత యేడాది జనవరిలోనే శ్రీలంక తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి క్షీణించిన విదేశీ నిల్వలను మళ్లీ గాడిలో పెట్టేందుకు భారత్ 900 మిలియన్ డాలర్ల రుణాన్ని ప్రకటించింది. ఆ తర్వాత ఆ దేశ ఇంధన కొనుగోలు నిమిత్తం కూడా 500 మిలియన్ డాలర్ల రుణపరపతిని కూడా అందజేసింది. ఆ తర్వాత దానికి 700 మిలియన్ డాలర్లకు పెంచి ఆ దేశానికి ఆర్థికంగా భారత్ చేయూత అందించింది.

## కతువాలో ప్రవేశిస్తున్న రాహుల్ భారత్ జోడోయాత్ర



**కతువా/జమ్ము,జనవరి8:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర ఈనెల 20వ తేదీ జమ్ములోని కతువా జిల్లాలోప్రవేశిస్తున్న సందర్భంగా సెక్యూరిటీ అధికారులు అక్కడిభద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాహుల్ భారత్‌జోడోయాత్ర హర్యానానుంచి పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో యాత్రను కొనసాగిస్తూ జమ్ముకాశ్మీర్‌లోని కతువాజిల్లాలోకి ప్రవేశిస్తోంది. ఆ తర్వాత అక్కడే పాదయాత్రనిర్వహించి ఈనెల 30వ తేదీ వేసవిరాజధాని శ్రీనగర్‌లో ముగుస్తుంది. రాజ్యసభ ఎంపి పార్టీ ఇన్‌ఛార్జి జమ్ముకాశ్మీట్ నేత కె.రజిని పాటిల్ మాట్లాడుతూ యాత్రను విజయవంతంచేసేందుకు పార్టీ కేడర్ మొత్తం సమాయత్తం అవుతున్నదని స్వతంత్ర భారతావనిలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఎత్తున కార్యకర్తలను సమీకరించనున్నట్లు పాటిల్‌తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తన మొత్తం సర్వశక్తులను జోడోయాత్రపైనే ఉంచిందన్నారు. పాటిల్ జమ్ముకాశ్మీర్ అధ్యఓఉడు వికార్ రసూల్ వాని, ఎఐసిసి జాయింట్ కార్యదర్శి మనోజ్‌యాదవ్, భారత్‌జోడో యాత్ర కోఆర్డినేటర్ జిఎ మీర్, పార్టీ సీనియర్‌నాయకుడు తారిఖ్ హమీద్‌కర్రా లఖన్‌పూర్‌ను సందర్శించి యాత్రచేరుకునే సమయానికి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షచేసారు. జోడోయాత్ర ఈనెల 30వ తేదీనే జమ్ముకాశ్మీర్‌లోనే ముగుస్తుందని కతువాలో రజిని మీడియాకు తెలిపారు. సెక్యూరిటీ టీమ్ ఈప్రాంతానికి వచ్చిన వేదిక, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నిర్ణయిస్తుందని తెలిపారు. రాజౌరిలో ఉగ్రదాడులుపరంగా రజిని మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, భద్రతా పరంగా ఘోరవైఫల్యం ఉందని పేర్కొన్నారు. భారత్‌జోడోయాత్రకు లభిస్తున్న ఆదరణనుచూసి బిజెపి అర్థరహిత విమర్శలు చేస్తోందని, భయం పట్టుకుందని రజిని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ప్రజలతో పార్టీ మమేకం అయ్యేందుకు వీలుగా నిర్వహిస్తున్న జోడోయాత్రతో విభజనశక్తులకు గుణపాఠం చెప్పాలన్న బలమైన భావన వ్యక్తం అయిందని ఆమె అన్నారు.



## బిజెపిలో చేరితే పాపాలన్నీ పోతాయి!
### పార్టీని గంగానదితో పోల్చిన త్రిపుర సిఎం మాణిక్‌సాహా

**అగర్తలా, జనవరి 8:** త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్‌సాహా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీయైన బిజెపి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బిజెపిని గంగానదితో పోల్చారు. గంగలో స్నానం చేస్తే పాపాలన్నీ పోయినట్లే, బిజెపిలో చేరితే గతంలో చేసిన పాపాలన్నీ పోతాయన్నారు. తమ పాపాల్ని కడిగేసుకునేందుకు బిజెపిలో చేరాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతలకు సూచించారు. దక్షిణ త్రిపురలోని కాక్రాబన్‌లో ఆదివారం నిర్వహించిన జన్ విశ్వాస్ ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 5న త్రిపురలో జన్ విశ్వాస్ యాత్రను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ యేడాది త్రిపుర అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో తాము తిరిగి అధికారంలోకి వస్తామని మాణిక్‌సాహా ధీమా వ్యక్తం చేశారు. బిజెపిని గంగా నదితో పోలుస్తూ..లెనిన్, స్టాలిన్ సిద్ధాంతాలపై నమ్మకం ఉన్నవారు బిజెపిలో చేరాలంటూ కమ్యూనిస్టులకు పిలుపునిచ్చారు. రైలు బోగీల్లో ఇంకా ఖాళీలున్నాయి. ఖాళీ బోగీల్లో కూర్చోండి. ప్రధాని మోడీ మనం చేరాల్సిన గమ్యానికి చేరుస్తార్న అని మాణిక్‌సాహా అన్నారు. కమ్యూనిస్టులు యేళ్లతరబడి త్రిపురను పాలించారని, వారి హయాంలో ప్రజాస్వామ్యం లేదని, హింస, టెర్రర్ ఎత్తుగడల్ని వారు అనుసరించారని మాణిక్‌సాహా విమర్శించారు. దక్షిణ త్రిపుర జిల్లాలో కమ్యూనిస్టుల హయాంలో ప్రతిపక్షాలకు చెందిన 69మందిని హత్యగావించారని మాణిక్‌సాహా ఆరోపించారు. కాక్రాబన్‌లోనూ పలువురిని హత్యగావించారని ఆయన అన్నారు.



## రూ.2.26 కోట్లకు అమ్ముడుపోయిన టూనా చేప..!

**టోక్యో, జనవరి 8:** జపాన్‌లోని టోక్యో నగరంలో బ్లూఫిన్ రకం టూనా చేప రూ.2.26 కోట్లు(2,75,000 డాలర్లు) పలికింది. ఈ చేప 212 కిలోల బరువు తూగింది. నూతన సంవత్సరం సందర్భంగా టోక్యోలోని టయోసు చేపల మార్కెట్‌లో నిర్వహించిన వేలంపాటలో టూనా చేప ఆ ధరకు అమ్ముడుపోయింది. గతేడాది వేలంలో అత్యధిక ధర పలికిన టూనా చేపకన్నా ఈసారి రెట్టింపు ధర పలికింది. ఈ చేపను ఉత్తర అమెరికాలోని ఒమా వద్ద పట్టుకున్నారు. ఒమా వద్ద దొరికే బ్లూఫిన్ టూనాలను బ్లాక్ డైమండ్స్‌గా అభివర్ణిస్తారు. ఈసారి జరిగిన వేలంలో ఈ బ్లూఫిన్ టూనాను సూషీ చైన్ ఆపరేటర్ గ్రూప్ ఒనోడెరా దక్కించుకుంది. ఈ టూనా చేపను తమ రెస్టారెంట్‌లో వండి వడ్డిస్తామని ఒనోడెరా ప్రతినిధి తెలిపారు. ఈ టూనాకు భారీ ధర పలకడం పట్ల టయోసు మార్కెట్ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరోనా భయం తొలగిపోవడంతో జపాన్ ప్రజలు రెస్టారెంట్లకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారనేందుకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. జపాన్‌లో యేటా నూతన సంవత్సరం సందర్భంగా టూనా చేపలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఈసారి అంచనాలకు మించిన ధర ఆ రకం చేపలకు లభిస్తోంది. ఈ రకం చేపల్లో అధిక పోషక విలువలు ఉంటాయని చెబుతారు. అందుకే వీటిని అధిక ధరకు కొనుగోలు చేసి ఖరీదైన రెస్టారెంట్లలో వడ్డిస్తారు.

## ఇండోబంగ్లా ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్‌ప్రాజెక్టుపూర్తి
### ఫిబ్రవరిలో ప్రారంభానికి సన్నాహాలు



**న్యూఢిల్లీ, జనవరి 8:** భారత్ బంగ్లాదేశ్ మైత్రీ ప్రాజెక్టుకింద చేపట్టిన పైపలైన్‌ప్రాజెక్టును వచ్చే ఫిబ్రవరిలోప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయించింది. 377.08 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఇండోబంగ్లామైత్రీ పైపులైన్‌ప్రాజెక్టును 2018లో వర్చువల్‌గా మోడీ పనులు ప్రారంభించారు. ఈపైపులైన్ అస్సాం కేంద్రంగా ఉన్న నుమాలిఘర్ రిఫైనరల్‌మార్కెటింగ్ టెర్మినల్ కు అనుసంధానంగా బెంగాల్‌లోని సిలిగురినుంచి బంగ్లాదేశ్‌లోని బంగ్లాదేశ్‌పెట్రోలియం కార్పొరేషన్ పర్బతిపూర్ డిపోకు అనుసంధానం చేసారు. ద్వైపాక్షికప్రాజెక్టుగా ఈ ప్రాజెక్టుకు భారత్ నిధులు అందించింది. గత ఏడాది డిసెంబరు 12వ తేదీనే ఈపైపులైన్‌నిర్మాణం పూర్తి అయింది. ఎన్‌ఆర్‌ఎల్ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఫిబ్రవరినాటికి పైపులైన్‌ప్రారంభించేందుకు సిద్ధంచేసుకోవాలని నిర్ణయించారు. 130 కిలోమీటర్ల పొడవున్న ఈపైపులైన్ 2018సెప్టెంబరులో ప్రధాని మోడీ, బంగ్లాప్రధాని షేక్‌హసీనాలు వర్చువల్‌గా ప్రారంభించారు. అనేక అడ్డంకులను కూడా ఎదుర్కొంది. రెండుదేశాల పరస్పర సాంకేతిక సహకారంతో పైపులైన్‌పూర్తిచేసారు. రెండు ఆగ్నేయాసియా దేశాలమధ్య కొనసాగుతున్న మైత్రీబంధానికి నిదర్శనంగా ఈ పైపులైన్ ప్రాజెక్టు నిలిచిందన్నారు. భారత ప్రధాని మోడీ హసీనాను 2017లో కలిసి చర్చలు జరిపారు. పైపులైన్‌గుండా సాలీనా మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న చమురు, సహజవాయువు పంపిణీచేయవచ్చు. ఈప్రాజెక్టు మొత్తం వ్యయం 377.08 కోట్లు. ఎన్‌ఆర్‌ఎల్ పెట్టుబడులు91.84కోట్లుగా ఉంది. మిగిలిన మొత్తం 285.24 కోట్లు బంగ్లాదేశ్ అందిస్తుంది. ఈమొత్తంకూడా భారతప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా అందించింది. అస్సాం అసెంబ్లీ ఎమ్మెల్యేలు పొరుగు ననే ఉన్న బంగ్లాదేశ్‌ను సందర్శించారు.ఆసమయంలోనే ఎన్‌ఆర్‌ఎల్‌నుంచి ఈ ఏడాదినుంచే గ్యాస్, చమురు దిగుమతిచేసుకుంటున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎన్‌ఆర్‌ఎల్ బిపిసిలు 2017ఏప్రిల్‌లోనే దీర్ఘకాలిక ఒప్పం దంచేసుకుని హైస్పీడ్ డీజిల్‌ను ఇండియానుంచి బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేసేందుకు నిర్ణయించారు. ఆ తర్వాత అక్టోబరులో ప్రభుత్వరంగంలోని ఎన్‌ఆర్‌ఎల్ మరో 15 ఏళ్లకాలానికి బిపిసికి గ్యాస్ ఆయిల్ డీజిల్‌సరఫరాకు ఒప్పందంచేసుకుంది. ఎన్‌ఆర్‌ఎల్‌ఆయిల్ ఇండియా సంస్థలు 69.63 శాతం వాటాతో ఉన్నాయి. అస్సాం ప్రభుత్వం, ఇంజనీర్స్ ఇండియాలకు 26శాతం, 4.37శాతం ఈ పైపులైన్ ప్రాజెక్టుల్లో వాటాలున్నాయి.

## ఒక్క రోజులో కరోనా కేసులు 161, మృతులు జీరో
### దేశంలో మొత్తం బాధితులు 4,46,79,924

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,924కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,781మంది కోలుకోగా 2423మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,720కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగాఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,791కి చేరగా,79,88,236 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,851కి చేరింది.అందులో 67,55,913మంది కోలుకున్నారు. 71,567 మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,258 చేరింది.అందులో40,31,715మందికోలుకున్నారు.40,308మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,501కి చేరింది. అందులో 35,56.381మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఇరాన్‌లో మరో ఇద్దరికి మరణశిక్ష అమలు



**దుబాయ్, జనవరి 8:** ఓ నిరసన ప్రదర్శనలో పారామిలిటరీకి చెందిన వాలంటీర్‌ను హత్యగావించారనే అభియోగంతో ఇద్దరు పురుషులకు మరణ శిక్ష అమలు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. మరణదండనకు గురైనవారిని మహ్మద్ కరామీ, మహ్మద్ హొస్సైనీగా ఇరాన్ న్యాయవిభాగం వెల్లడించింది. గత సెప్టెంబర్‌లో మహ్‌సా అమీనీ అనే యువతి ఇరాన్ పోలీసుల హింసకు ప్రాణాలు కోల్పోయిన ఘటన అనంతరం మొదలైన ఆందోళనలను అణచివేసేందుకు ఇరాన్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఆందోళనలు మొదలైన దగ్గరి నుంచి ఇప్పటి వరకూ నలుగురికి మరణ దండన అమలు చేసింది. మరణశిక్షకు గురైన వారి సంఖ్య 16 వరకూ ఉంటుందని ఉద్యమకారులు చెబుతున్నారు. మత రాజ్యంగా వ్యవహరిస్తున్న ఇరాన్ ప్రభుత్వం.. తాము విధించే ఆంక్షల్ని పౌరులెవరూ ధిక్కరించకుండా బెదిరించేందుకే కఠిన శిక్షల్ని అమలు చేస్తున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఆందోళనల్లో పాల్గొన్నవారిపై విచారణలను గుట్టుగా నిర్వహించి కఠిన శిక్షలు అమలు చేయడం పట్ల అంతర్జాతీయంగా ఇరాన్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచారణను ఎదుర్కొంటున్నవారు తమ తరఫున న్యాయవాదుల్ని నియమించుకునేందుకుగానీ, తమపై ప్రభుత్వం ఎలాంటి అభియోగాల్ని మోపుతుందో తెలుసుకునేందుకుగానీ విచారణ ట్రిబ్యునళ్లు అనుమతించడంలేదు. ఇరాన్‌లో అమలవుతున్న న్యాయప్రక్రియ పట్ల ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేస్తాడన్న పేరున్న జనరల్ అహ్మద్ రెజారడాన్‌ను పోలీస్ విభాగ నూతన అధిపతిగా నియమిస్తూ ఇరాన్ సర్వోన్నత నేత అయతుల్లా అలీ ఖొమేనీ శనివారం ఆదేశాలు జారీ చేశారు. మహిళల వస్త్రధారణ, యువకులు జుట్టు పెంచుకోకుండా ఆయన గతంలో ఆంక్షలు అమలు చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన అభియోగాలతో ఆయన మీద అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించాయి.

## 66.85 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
### 67.13 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, జనవరి 8:** ప్రపంచదేశాలను కరోనా మహమ్మారి ఇప్పటికీ హడలెత్తిస్తోంది. రకరకాల కొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లతో ప్రపంచదేశాలు మరింత ఆందోళనకు గురవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 66.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.13 లక్షలమంది చనిపోయారు. మరో 45,232 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.97 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.21కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.36 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.89 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.82 కోట్లకు పైగా నమోదుకాగా మరో 34లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.20 కోట్లమందికికరోనాసోకి 15.82 లక్షలమందిచనిపోయారు. మరో 10,260 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.60 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 20.93 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.16 లక్షలమంది చనిపోయారు. మరో 16,219 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.32కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది.దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.72 కోట్లమందికికరోనాసోకి 13.43 లక్షలమంది చనిపోయారు. మరో 10330 మందిపరిస్థితి ఆందోళనకరంగాఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.71 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,374 మంది చనిపోయారు. రికవరీలు1.20 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 4,44,405 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.37 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,701 మందిచని పోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,56,437మంది ఇప్పటీటకీ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## నిత్యావసర వస్తువులు అందజేత



భీమునిపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

భీమిలి మండలం, టి.నగరపాలెం గ్రామంలో లారీ ప్రమాదం జరిగి కుడికాలు కోల్పోయిన కుప్ప రమణ కుటుంబానికి తమ సహాయంగా టి.నగరపాలెం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మిత్రులు, గ్రామస్తులు సహకారంతో రూ.55,000 నిత్యావసర వస్తువులు సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందిచారు. ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పి కలెక్షన్ చేసిన డబ్బులు ఆ కుటుంబం సమక్షంలో ఇచ్చి మూడు నెలల పాప భవిష్యత్తు కోసం బ్యాంకులో ఫిక్సడ్ డిపాజిట్ చేయించామని తెలిపారు. సాయి రవీంద్ర స్కూల్ ప్రిన్సిపాల్ వాండ్రాసి సతీష్, పూసర్ల రామారావు, బాయిన మంగరాజు, తమ్మిన రమేష్, ఇద్దిపల్లి రవి, పల్ల రామక్రిష్ణ పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి : సిపిఎం డిమాండ్

### బాధితులను పరామర్శించిన సిపిఎం నాయకులు

నక్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం దళితులను కించపర్చుతూ మాట్లాడి వారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం దళితులను సిపిఎం నాయకులు పరామర్శించారు. సిపిఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ఈ నెల 3న గ్రామానికి చెందిన కొంతమంది మాట్లాడిన విషయంపై ఇరువర్గాల వారితో మాట్లాడటానికి నక్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సమక్షంలోనే ఉద్దండపురం దళితులపై ఈ నెల 5న అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసి గాయపర్చడం దారుణం అన్నారు. దాడి జరిగి నాలుగు రోజులు అవుతున్నా పోలీసులు కేసు నమోదు చేసి ఊరుకున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇటువంటి వారిని కఠినం శిక్షించాలని కోరారు. ఈ దాడి జరిగిన తీరును చూస్తే కావాలనే ఉద్దేశపూర్వకంగానే చేశారనిపిస్తోందని ఈ ఘటనపై అనకాపల్లి జిల్లా స్పందించి దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భయం భయంగా ఉన్న దళితులకు రక్షణ కల్పించాలని, వారుకి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.నానాజీ, పులి శ్రీను, పులి మారతమ్మ, పులి నూకరత్నం, బీదా లోవతల్లి, నీలా నాగమణి పాల్గొన్నారు.

## యువశక్తి కార్యక్రమానికి యువత తరలి రావాలి





ఎస్.రాయవరం, జనవరి 8 ప్రభాతవార్త

జనవరి 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగే యువశక్తి కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గంలోని యువత అందరూ తరలి రావాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ పిలుపునిచ్చారు. ఆదివారం అడ్డురోడ్డులో రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అధ్యక్షతన జరిగిన జనసేన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు యువత అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర దశ దిశ మార్చే శక్తి కేవలం యువతకు మాత్రమే ఉందని, ఇప్పటివరకు ప్రతీ రాజకీయాపార్టీ యువతను వారి యొక్క ఓట్లను వారి వారి రాజకీయాలకు, ప్రచార ఆర్భాటాలకు ఉపయోగించుకుంటున్నాయి. రాష్ట్రంలో ఉన్న యువత ఉద్యోగాలు లేక ఉపాధి అవకాశాలు లేకుండా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి విషయాలపై ప్రశ్నిస్తున్న యువతపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు, అక్రమ కేసులు బనాయిస్తుందని, ఇటువంటి సమస్యలు అన్నింటిపై యువకులు గళమెత్తడానికి ఒక వేదిక కావాలని మన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బోడపాటి శివదత్ మాట్లాడుతూ రణస్థలంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనే యువత నిర్భయంగా మాట్లాడేలా కార్యాచరణ రూపొందించారని, ఆ వేదికపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందు తమ యొక్క సమస్యలను వివరించడానికి ఇది ఒక గొప్ప అవకాశమని, ఇటువంటి అవకాశాన్ని కల్పించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని కాబట్టి యువత అంతా ఈ భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిమ్మాపురం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రసాదుల గణేష్, మండల పార్టీ సీనియర్ నాయకులు శానాపతి బాబురావు మాష్టారు, పప్పల శివ, జ్యోతి కుమార్, మత్తి కార్తీక్, దమ్ము రాజు, బాలేపల్లి ఏసుబాబు, ఉగ్గిన రాము, కొప్పిశెట్టి శంకర్, పులి సత్తిబాబు, బల్లంకి రాజు, పాలపర్తి వెంకటరవి, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలలో నకిలీ వస్తువుల విక్రయాలను అరికట్టాలి

అరకులోయ జనవరి 8 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయితీ పరిధిలోకి వచ్చే ఆదివారం వారపు సంతలో నకిలీ వస్తువుల విక్రయాలను అరికట్టాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం సుంకరమెట్టలో జరిగిన వారపు సంతలో గిరిజన సంఘం గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న నాయకులు నాని బాబు, జోషి, దేవరాజు తదితరులు పర్యటించి నకిలీ వస్తువులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నకిలీ వస్తువులు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వారపు సంతల్లో నకిలీ వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, దీని వలన అమాయక గిరిజనుల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. లాభార్జన ధ్యేయంగా మైదాన ప్రాంత వ్యాపారులు నకిలీ వస్తువుల విక్రయాలను జరుపుతున్నారని తక్షణమే వాటిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులు వారపు సంతల్లో పర్యటించి నకిలీ వస్తువుల విక్రయించే ప్రాంత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## కార్మికుడిపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : సిఐటియు డిమాండ్




అరకులోయ జనవరి 8 ప్రభాతవార్త

అరకువేలి మండలం పద్మాపురం జంక్షన్ వసుంధర గ్రాండ్ రెస్టారెంట్లో హౌస్ కీపింగ్ గా పనిచేస్తున్న కార్మికుడు జన్ని చిన్న (17) దాడి చేసిన రెస్టారెంట్ యజమాని అమర్నాథ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఆదివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొద్దు బాలదేవ్, గిరిజన సంఘం నాయకులు కే.రామారావు, గురుమూర్తి విలేకరులతో మాట్లాడుతూ పద్మాపురం జంక్షన్ లో ఉన్న వసుంధర గ్రాండ్ రెస్టారెంట్లో పనిచేస్తున్న చిన్న అనే కార్మికుడిని రెస్టారెంట్ యజమాని అమర్నాథ్ అన్యాయంగా కొట్టినట్లు తెలిపారు. రెస్టారెంట్ యజమాని అన్యాయంగా బూట్ కాళ్లతో తన్నడం వల్ల తీవ్రమైన కడుపు నొప్పితో కార్మికుడు చిన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కార్మికుడు జన్ని చిన్నను వివరాలు అడగగా శనివారం ఆరోగ్యం బాగా లేకపోవడం వలన పనికి వెళ్లలేదని, ఆదివారం ఉదయం పనికి వెళ్లాను, అయితే, యజమాని అమర్నాథ్ నిన్న ఎందుకు రాలేదని అడిగారన్నారు. సమాధానం చెప్పేలోపే చెంపపై రెండుసార్లు కొట్టి బూటు కాళ్లతో కడుపుపై తన్నడంతో, నొప్పి ఎక్కువ అవడం వలన, తోటి కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు చెప్పినట్లు వారు తెలిపారు. వసుంధర గ్రాండ్ రెస్టారెంట్లో పని చేస్తున్న కార్మికుడు జన్ని చిన్నపై అన్యాయంగా, అమానుషంగా చేయి చేసుకుని, బూటు కాళ్లతో తన్నిన అమర్నాథ్ పై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగాయని, అయినప్పటికీ అమర్నాథ్ లో ఎటువంటి మార్పు లేదని, తన లాడ్జి రెస్టారెంట్లో పని చేస్తున్న కార్మికులపై అన్యాయంగా అమానుషంగా ప్రవర్తించి చెయ్యి చేసుకుని దాడి చేయడం అలవాటుగా మారిందని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని తక్షణమే చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గజపతినగరంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

మాడుగుల జనవరి 8 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం మాడుగుల నియోజక వర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం గజపతినగరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత శివారు వద్దిపాలెం గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు మాట్లాడుతూ వైసాపా ప్రభుత్వం గ్రామాల్లో కనీస మౌలిక వసతులను కల్పించలేని దుస్థితిలో ఉందన్నారు. మంత్రి బూడి ముత్యాలనాయుడు ఇక్కడ ప్లేజ్, కమ్యూనిటీ హాలు నిర్మిస్తానని గత ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, వాటిని నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వీటిని నిర్మించడంతో పాటు గ్రామాభివృద్ధి జరుగుతుందని అన్నారు. చంద్రబాబుకు ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతుకు భయపడి వైసాపా ప్రభుత్వం పర్యటనలకు అడ్డంకులు సృష్టిస్తుందని అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ పిజివి కుమార్ కూడా మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. మండల తెలుగుదేశం నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాడుగులలో గంటికోర్లాం మహిళలు మేలుకొలుపు

మాడుగుల జనవరి 8 ప్రభాతవార్త



ధనుర్మాసంలో వాడవాడల నిర్వహించే మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం బుచ్చయ్యపేట మండలం గంటి కోర్లం గ్రామానికి చెందిన భక్త బృందం మాడుగుల పురవీధులో హరి నామ సంకీర్తన చేస్తూ దేవత దేవతలను మేలుకొలుపుతూ అలరారించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. అలాగే మాడుగుల సీతారామ స్వామి గుడి నుండి తెల్లవారు జామున 5 గంటలకు మేలుకొలుపు ప్రారంభమై పురవీధుల్లో సంకీర్తన చేశారు.

## ఆటవిడుపు

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

రాజకీయ వ్యూహాలు, విమర్శలు ప్రతి విమర్శలతో నిత్యం ఒత్తిడితో గడిపే రాజకీయ నాయకులు కాస్త సమయం దొరికితే తమ వ్యక్తిగత జీవితాన్ని ఆహ్లాదంగా గడపాలని కోరుకుంటుంటారు. అందులో భాగంగానే రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసిపి ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జ్ కే.కే.రాజు క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నారు. పిఎం పాలెంలోని క్రికెట్ స్టేడియం బి గ్రౌండ్‌లో అమర్నాథ్ ఎలెవన్ వర్సెస్, కే.కే.రాజు ఎలెవెన్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ ఆదివారం జరిగింది. బౌలింగ్‌లోను, బ్యాటింగ్ లోను అమర్నాథ్, కే.కే రాజు తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

## వెలమ సభ్యుల ఆత్మీయ కలయిక

యలమంచిలి, జనవరి 8 ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో - వెలమ సభ్యుల ఆత్మీయ కలయిక అచ్యుతాపురం మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం హాజరయ్యారు. వారికి యలమంచిలి నియోజకవర్గం వెలమ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి, వారు వెలమ జాతి అభ్యున్నతికి ఎంతో సహాయం చేశారని, వారి సేవలు వెలమ జాతికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రొంగలి జగన్నాథం మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వెలమలు అంతా ఐక్యంగా ఉండాలని, వారికి ఎల్లపుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## యువశక్తి సభ సన్నాహక సమావేశం

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి మండలంలో యువశక్తి సభ సన్నాహక సమావేశం జరిగింది. మండలం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో యువశక్తి కార్యక్రమం అనకాపల్లి పరిశీలకులు చింతా సురేష్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరుచూరి భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువతకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. అనంతరం భాస్కరరావు మాట్లాడుతూ నియోజకవర్గం నుండి రణస్థలం యువశక్తి సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఇందుకుగాను ప్రతీ ఒక్కరికీ రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక నాయకులు జనసేనలోకి చేరారు. అనంతరం జనసైనికులు అందరికీ యువశక్తి పాసులు పంపిణీ చేశారు.

## లైఫ్ జాకెట్లు లేకుండా బోట్లు ప్రయాణం

### మీడియా ప్రశ్నించడంతో లైఫ్ జాకెట్లు ఇచ్చిన బోట్లు నిర్వాహకులు

### -పాపికొండల పర్యాటకుల విహారయాత్రపై అధికారులు దృష్టి సారించాలి

దేవీపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

పాపికొండల విహారయాత్ర విషయంలో బోట్లు నిర్వాహకులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. అధికారులు సూచించిన సమయాలకు వెళ్లడం లేదు. ఆలస్యంగా వెళ్తున్నారు. పైగా బోట్లలో పర్యాటకులకు లైఫ్ జాకెట్లు ఇవ్వడం లేదు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. లైఫ్ జాకెట్లు ఏవి అని మీడియా గట్టిగా అడిగితే అప్పుడు ఇచ్చారు. ఆదివారం ఇదే సంఘటన జరిగింది. దేవీపట్నం మండలం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద నుండి పాపికొండల విహారయాత్రకు ఏడు బోట్లు వెళ్లాయి. ఎవరెవరో పెద్ద స్థాయి అధికారులు పాపికొండలకు వస్తున్నారని కొంతసేపు నిలిపివేశారు. ఒక బోటులో ఎక్కించిన పర్యాటకులను వేరే బోటులోకి మార్చారు. 11 గం.లు దాటిన తరువాత రెండు బోట్లు వెళ్లాయి. ఇందులో ఒక బోటులో ఉన్న పర్యాటకులకు లైఫ్ జాకెట్లు ఇవ్వలేదు. పర్యాటకులు అడిగినా బోట్లు నిర్వాహకులు, అధికారులు పట్టించుకోలేదు. ఇంతలో మీడియా వెళ్లి ప్రశ్నించడంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నారు. కొంత దూరం వెళ్లిన బోటుని వెనకకు పిలిచి లైఫ్ జాకెట్లు ఇచ్చారు. చాలామంది పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు సరిగా ఏమి ఉండటం లేదని, లైఫ్ జాకెట్లు కూడా బాగోలేదని అధికారులను గట్టిగా అడిగారు. ఉదయం ఆరు గంటలకు వస్తే 11గం.కు బోటు ఎక్కించారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అనే ప్రశ్నలు వినిపించాయి. జిల్లా స్థాయి అధికారులు ఇక్కడ పర్యాటక బోట్లుపై ఖచ్చితంగా ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం ఆదివారం రోజు పరిశీలన చేయాలి. పెద్ద స్థాయి అధికారులు దృష్టి పెట్టకపోతే నష్టం జరిగే పరిస్థితి రావొచ్చు. ఒక్కో పర్యాటకుడి దగ్గర రూ.1250 వసూలు చేస్తున్నారని సరైన ఏర్పాట్లు చేయాలి కదా అని ప్రశ్నిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. లైఫ్ జాకెట్లు ఎందుకు ఇవ్వలేదని అక్కడ ఉన్న టూరిజం పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ప్రశ్నిస్తే ఒక బోటు నుండి వేరే బోటుకు పర్యాటకులను మార్చడం జరిగిందని, అందువల్ల ఆలస్యం అయినట్లు చెప్పారు.

## 21వేల కి.మీ పాదయాత్ర చేసిన వర్ణకిరణ్

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

ఢిల్లీకి చెందిన వర్ణ కిరణ్ 21000కి.మీ పాదయాత్ర చేసి, రక్త దానం ప్రతి ఒక్కరు చేయాలని భారతదేశం మొత్తం ప్రయాణం చేస్తూ, దాని ఆవశ్యకతను ప్రజలకు అవగాహన పరుస్తూ నేడు ఉదయం వైజాగ్ ఆర్‌కె. బీచ్‌లో కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కిరణ్ వర్ణని వైజాగ్ వచ్చిన సందర్భంగా విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షలు రాజకుమారి, క్లబ్ సభ్యులు అంకిత్, విజయభాస్కర్, నాయుడు, అశోక్ సన్మానించారు.


## తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్రం సర్వనాశనం మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం జనవరి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్రం సర్వనాశనం అయిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే ఆరు లక్షల ఉద్యోగాలు తీస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ మూడున్నరేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో తీవ్రంగా నష్టపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వం తప్పుడు జిఒలు తెచ్చి నిరంకుశంగా వ్యవహరిస్తుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు ఎటువంటి ఆటంకం కలగకుండా అప్పుటి తెలుగుదేశం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని గుర్తుచేశారు. ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి సభలు పాదయాత్రలు మాట్లాడే హక్కు ఉందని ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు అని భావించి జగన్మోహనరెడ్డి పాదయాత్రకు అనుమతి ఇవ్వడం జరిగిందని చెప్పారు. పోలీస్ ప్రొటక్షన్‌తో పాటు వైద్య సిబ్బందిని కూడా పాదయాత్ర వెంట పంపించడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి ముఖ్యమంత్రి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఎవరు ఎక్కడ పాదయాత్రలు గాని, సభలు కానీ నిర్వహించకూడదని చీకటి జీవో తీసుకురావడం సరైంది కాదన్నారు ఇటువంటి జిఒలకు భయపడేది లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం జిఒ నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని కోరారు. వైసిపి పాలనపై ప్రజలందరూ విసిగిపోయారన్నారు. రాష్ట్రం బాగుకోసం చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్దా నాగ జగదీశ్వరరావు, జిల్లా పార్టీ సెక్రటరీ లాలం కాశీనాయుడు, జెడ్పీటీసీ సుకల రమణమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై అవగాహన ఉన్నవారికే ఎన్నికల్లో అవకాశం కల్పించండి

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త



స్థానిక సమస్యలపై స్థానికులకే ఎక్కువగా అవగాహన ఉంటుందని స్థానిక సమస్యలపై అవగాహన ఉన్నవారికే ఆయా ప్రాంతాల్లో వారికి రానున్న ఎన్నికల్లో అవకాశం కల్పించాలని డాక్టర్ సనపల లక్ష్మీ నర్సింహ అన్నారు. ఈమేరకు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఇంటింటా నేనుంటా అనే కార్యక్రమాని చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జీవీఎంసీ 51వ వార్డు పరిధి మహత్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కర దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామన్న కాలని గెడ్డలో వ్యర్థాలు తొలగించలేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆయా గ్రామాల్లో వీధి లైట్లు వెలగలేని పరిస్థితి నేలకొందని వివరించారు. స్పందించిన ఆయన ఈవిషయాన్ని ఇప్పటికే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లమని అయిన అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయమే అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ప్రతిపక్షాల విషప్రచారం తిప్పి కొట్టడానికి సమాంతర వ్యవస్థ

### ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించండి -రక్షణ మంత్రి దృష్టికి మత్స్యకార గ్రామాల సమస్య -యలమంచిలి కార్యకర్తల సభలో టిటిడి ఛైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

యలమంచిలి, జనవరి 8 ప్రభాతవార్త

ప్రతిపక్షాలు మీడియా సాయంతో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టడానికే గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లతో కూడిన సమాంతర వ్యవస్థను అభివృద్ధి చేసినట్టు టిటిడి ఛైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. సంక్షేమ పథకాల అమలు ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలు గురించి తెలియజేయడానికే గడప గడపకి మన ప్రభుత్వం పథకాన్ని రూపకల్పన చేశామని ఆయన తెలిపారు. యలమంచిలిలో ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పరంగా చేసిన లబ్ధిని వివరించాలని సూచించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యం, విద్య అందుబాటులోకి తీసుకురావడానికి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి దేశంలోనే మొదటిసారి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారని, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు కోసం అంతకు మించిన పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, న్యాయం జరుగుతాయని హామీ ఇచ్చారు. నేవల్ బేస్ ఏర్పాటుతో ఉపాధి కోల్పోతున్న 8 మత్స్యకార గ్రామాల ప్రజల కోసం కేంద్ర రక్షణ శాఖ మంత్రితో మాట్లాడాలని పార్టీ ఎంపీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని చెప్పారు. రెండు నెలల్లో ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని సుబ్బారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజానీకం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలతో సంపూర్ణ విజయాన్ని బహుమతిగా అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, గవర కార్పొరేషన్ బొడ్డేటి ప్రసాద్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, సుకుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీది సంక్షేమ పాలన : వైవి సుబ్బారెడ్డి

యలమంచిలి, జనవరి 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పెన్నిది, సంక్షేమ పథకాలు సారధి అని టిటిడి ఛైర్మన్, వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జ్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం యలమంచిలి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ముఖ్యనేతలు, పార్టీ కార్యకర్తలతో గుజ్జప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయనతో పాటుగా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) సభాధ్యక్షత వహిస్తూ 111 రోజుల పాటు నిర్వహించిన గడపగడపకు కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు సహకారంతోనే పూర్తి చేశానన్నారు. అలాగే ఇప్పటి నుంచే ఎన్నికలకు సమాయత్తమయ్యేలా ప్రభుత్వం గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతీ జిల్లా, నియోజకవర్గం, మండలానికి ఇన్‌చార్జ్‌లను, పరిశీలకులను, కన్వీనర్‌లను నియమిస్తూ పార్టీపై ప్రతీ కార్యకర్తలో కూడా నమ్మకాన్ని కలిగిస్తూ ముందుకు సాగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గల అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డుకి గల దుస్థితిని, రాంబిల్లి ఎన్ఎఓబి సమస్యను వైవి సుబ్బారెడ్డికి వివరించారు. సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయలేనటువంటి అనేక సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక ఎమ్మెల్యే, నేతలు చెప్పినటువంటి సమస్యలు పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రితో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. కనుక గ్రామ, మండల, మున్సిపాలిటీ స్థాయి వివిధ పదవులలో ఉన్న నేతలు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు ప్రతీ ఒక్కరూ ఇప్పటి నుంచే ఆంకింతభావంతో పనిచేస్తూ తమ పరిధిలో ఉన్న ప్రతీ ఒక్క ప్రజానీకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును వివరిస్తూ పార్టీని బలోపేతం చేసి, మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకునేలా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఎంపీపీ బోధపు గోవింద్, యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త, నాగేశ్వరరావు, నియోజకవర్గ నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్పిటీసీలు, సర్పంచ్ లు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, వైస్ ఎంపిపిలు, కౌన్సిలర్లు, పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు ఎర్రయ్యదొర, త్రినాధ్, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు




పాడేరు, జనవరి 8 ప్రభాతవార్త

బి.వి.కెకి చెందిన స్థానిక విజ్ఞాన భారతి హైస్కూల్, విశాఖపట్నంకు చెందిన రౌండ్ టేబుల్ ఇండియా 77, లేడీస్ సర్కిల్ ఇండియా, ఓషియన్ నెట్ వర్క్ ప్రైవేటు లిమిటెడ్ వారు కలిసి 12 కంప్యూటర్స్‌తో కూడిన ఐటి ల్యాబ్‌ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ ఇండియా 77 ఛైర్మన్ ప్రతీక్ సింఘ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక చదువులను అందించేందుకు ఐటి ల్యాబ్ ఉపయోగపడుతుందని అన్నారు. ఓషియన్ నెట్‌వర్క్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేటు లిమిటెడ్ వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ శిక్షా పైడా ప్రారంభించారు. విద్యార్థులకు మంచి నీటిని అందించేందుకు వాటర్ ప్యూరిఫైర్‌ను మహాలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా దాతల కు బివికె ఎస్టేట్ ఇన్‌చార్జి డిఎవి రమణమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అర్జున్ ముండా, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం, జనవరి8 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి 9న సోమవారం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమం టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా 11గంటల నుండి 1 గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్, కమిషనర్ ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## జిల్లాలో గ్రూప్-1 పరీక్షల స్క్రీనింగ్ పూర్తి

### -జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

జిల్లాలో ఆదివారం గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్ కొరకు 42 పరీక్షా కేంద్రాలలో 16,935 మంది అభ్యర్థులకు ప్రశాంతంగా పరీక్ష నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తెలిపారు. సదరు పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహణ కొరకు 42 మంది జిల్లా అధికారులను లైసన్ ఆఫీసర్లగా నియమించి వారి ద్వారా ఆర్మ్‌గార్డ్‌ల నిఘా పర్యవేక్షణలో ప్రశ్న పత్రములను ఓఎమ్ఆర్ షీట్లను పరీక్షా కేంద్రాలకు రెండు గంటల ముందుగా పంపడమైనదని తెలిపారు. గ్రూప్ 1 స్క్రీనింగ్ జోనల్ కోఆర్డినేటర్లుగా విశాఖ రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్సేన్ సాహెబ్ 20 కేంద్రాలకు, మిగిలిన 22 కేంద్రాలకు భీమునిపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్.భాస్కరరెడ్డిని నియమించడమైనదని తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ల వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడమైనదని, అదే విధంగా జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడమైనదని వెల్లడించారు. మొత్తం 16935 అభ్యర్థులకు గాను 68.24% శాతం అనగా 11,559 మంది హాజరు నమోదు అయినట్లు తెలిపారు. ఏపీపీఎస్సీ గౌరవ సభ్యులు సోనీవుడ్ కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమును, పరీక్షా కేంద్రాలను సందర్శించడమైనదని తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా రెవిన్యూ అధికారి బివికె కాలేజీ, ఏవిఎన్ కాలేజీ సెంటర్లను, కేజియా ప్రసూన, డిప్యూటీ సెక్రటరీ, ఏపీపీఎస్సీ హుస్సేన్ సాహెబ్, రెవిన్యూ డివిజనల్ అధికారి, విశాఖపట్నం, ఎస్.భాస్కరరెడ్డి, రెవిన్యూ డివిజ నల్ అధికారి, భీమునిపట్నం అన్ని కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ టీమ్స్‌ని ఏర్పాటు చేసి జిల్లా యంత్రాంగం పరీక్షను సాఫీగా నిర్వహించడమైనదని పేర్కొన్నారు.



ఎన్ఎండిసి కప్-2023 క్రికెట్ మ్యాచ్ ఆదివారం వాల్తేర్ రైల్వే క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన వాల్తేర్ రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి



## గోదావరి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ గాజువాక నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

గోదావరి ఎడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన గోదావరి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ గాజువాక నూతక కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఎస్‌బిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సత్తి వీరా రాఘవరెడ్డి, గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, గోదావరి అసోసియేషన్ ప్రెసిడెంట్ పివివి సూరిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పులగం సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ నూతన కమిటీలో ప్రెసిడెంట్‌గా తాడి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా మేడపాటి అమ్మిరెడ్డి, జనరల్ సెక్రటరీగా పీతల రత్నా రెడ్డి, ట్రైనర్‌గా కోడాల సత్యనారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీగా పీతల సునిల్ రెడ్డి నియమితులుగా ఎనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు, అడ్వైజరీ బోర్డు మెంబర్‌లు పాల్గొన్నారు.



## నూతన విద్యా విధానంతో ఉజ్వల భవిష్యత్

### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అమలు చేసిన నూతన జాతీయ విద్యావిధానంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అభిప్రాయ పడ్డారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం ఆయన పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. నూతన జాతీయ విద్యావిధానంతో విద్యార్థులు అనేక విధాలుగా లాభపడతారని పేర్కొన్నారు. దేశంలో అనేక విదేశీ మిగతా11లో

### సంక్రాంతి మామూళ్ల కోసం

## దత్త తండ్రి వద్దకు వెళ్లిన దత్తపుత్రుడు

### చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలయికపై స్పందించిన మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

సంక్రాంతి మామూళ్ల కోసం దత్త తండ్రి వద్దకు దత్తపుత్రుడు వెళ్లాడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదివారం భేటి అయిన సందర్భంగా మంత్రి అమర్నాథ్ స్పందించారు. సాధారణంగా సంక్రాంతి పండుగ వస్తే తమ దగ్గర పని చేసే వారికి పండుగ మామూళ్లు ఇవ్వడం సాంప్రదాయమని, ఈ విధంగానే పవన్‌కళ్యాణ్ చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లారని అన్నారు. పవన్‌కళ్యాణ్ ప్యాకేజ్ స్టార్ అని చెప్పడానికి ఇంకన్నా నిదర్శనం ఏముందని ఆయన ప్రశ్నించారు. వీరిద్దరి మిగతా11లో

## విశాఖ అంటే నాకు చాలా ఇష్టం : మెగాస్టార్ చిరంజీవి

- విశాఖలో స్థిరపడతా - ఇటీవల భీమిలిలో స్థలం కొన్నా - ఇళ్లు నిర్మిస్తాను - విశాఖ పౌరుడ్ని కావడం నా కోరిక






11లో





## పాచిలవానిపాలెం గ్రామం అందరికి ఆదర్శంగా రూపుదిద్దుకుంది

### డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు





మాడుగుల, జనవరి 8 ప్రభాతవార్త

పాచిలవానిపాలెం గ్రామం బంటువారి కల్లాలు, సిరికివారి కల్లాలో గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. గ్రామంలో మంత్రికి కనీవినీ మిగతా11లో



## సేంద్రీయ పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం

### టిటిడి చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

సేంద్రీయ పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రోత్సాహకాలు అందిస్తుందని, అలాగే ఆ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు కూడా సహకరిస్తుందని టిటిడి చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి. సుబ్బారెడ్డి చెప్పారు. ఎం.వి.ఎ .కాలనీ గాదిరాజు ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఆర్గానిక్‌మేళా స్టాల్స్‌ను శనివారం రాత్రి సందర్శించిన అనంతరం తనను కలిసిన ఎలక్ట్రానిక్ మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాభిలాషుల కోసం ప్రతి జిల్లాలో ఇలాంటి మేళాలలను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సేంద్రీయ పంటలను ప్రోత్సహించడం వల్ల ఎరువులు, పురుగు మందులతో మిగతా11లో



## 2024లో ఎమ్మెల్యే గొల్లను భారీ మెజార్టీతో గెలిపించండి

- ఉత్తరాంధ్ర సమన్వయకర్త టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి పిలుపు
- ఎమ్మెల్యే వర్గీయులు ఆనందోత్సవాలు



పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర సమన్వయకర్త టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడే విధానాన్ని బట్టిచూస్తే మళ్లీ 2024 ఎన్నికల్లో వైసీపీ తరుపున గొల్లబాబూరావుకుటికెట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోపాయకరావుపేట నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తిరిగి భారీ మెజార్టీతోగెలిపించాలని ఉత్తరాంధ్రా సమన్వయకర్త సుబ్బారెడ్డి పిలుపుఇచ్చారు. వైవి సుబ్బారెడ్డి అన్న మాటలతో ఎమ్మెల్యే వర్గీయుల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయి. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సైతం సుబ్బారెడ్డిప్రకటన స్వాగతిస్తూ ఆనందంతో నవ్వులు చిందిస్తూ చప్పట్లు కొట్టారు. పాయకరావుపేట నియోజకవర్గంలఎమ్మెల్యే గొల్ల బాబూరావుపై కొంతమంది వైసీపీ నాయకులు అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాయకరావుపేటలో ఆదివారం జరిగిన మిగతా11లో

## దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సీఎం జగన్

- ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ- ఉత్తరాంధ్ర సమన్వయకర్త టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి - సమావేశానికి భారీఎత్తున హాజరైన కార్యకర్తలు



పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయవ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఉత్తరాంధ్రా సమన్వయకర్త టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి అన్నారు. స్థానిక రఘుపతి పంక్షన్ హాలు పక్కన ఖాళీస్థలంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భారీఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. దేశంలోని పలు రాష్ట్రాలు వాలంట్రీ వ్యవస్థ, సచివాలయవ్యవస్థ పనితీరు చూసి ఆయా రాష్ట్రాలో కూడా ఈ వ్యవస్థ ప్రవేశపెట్టి సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేయాలని ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వపాలన ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నసదుద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. కరోనాసమయంలో రాష్ట్రంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయంటే సచివాలయ వ్యవస్థ పనితీరే కారణమన్నారు. రాష్ట్రం మొత్తంమీద 4లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలలో రాష్ట్ర ప్రజలు పూర్తిసంతృప్తితో ఉన్నారని రాబోయే 2024 ఎన్నికలలో మిగతా11లో



## లైఫ్ జాకెట్లు లేకుండా బోట్లు ప్రయాణం

- మీడియా ప్రశ్నించడంతో లైఫ్ జాకెట్లు ఇచ్చిన బోట్ల నిర్వాహకులు
- పాపికొండల పర్యాటకుల విహారయాత్రపై అధికారులు దృష్టి సారించాలి



6లో



## వెలమ సభ్యుల ఆత్మీయ కలయిక






6లో

## ఆడవిడుపు





వార్త 6లో

### తుగ్లక్ నిర్ణయాలతో
## రాష్ట్రం సర్వనాశనం




వార్త 6లో

## అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపి) ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ మధ్య ఒప్పందం

### సంయుక్త పరస్పర సహకారం చేసుకోవాలని నిర్ణయం

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (ఆపి), ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ సంయుక్త పరస్పర సహకారం చేసుకోవాలని నిర్ణయించినట్లు వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి టి.కృష్ణబాబు వెల్లడించారు. ఓ హోటల్ నందు మూడు రోజుల పాటు ఆపి ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ హెల్త్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మిగతా11లో



## అనకాపల్లిలో యువశక్తి సభ సన్నాహక సమావేశం



వార్త 6లో

### 21వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన వర్ణకిరణ్



వార్త 6లో

## వైసీపీది సంక్షేమ పాలన : వైవీ సుబ్బారెడ్డి

వార్త 6లో

## గిరిజనులకు వరంగా దొరికిన 'స్వాతి' ముత్యం

### ఆర్.ఎస్ స్వేచ్ఛా సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



రంపచోడవరం. జనవరి 8 ప్రభాతవార్త

నిత్యం గిరిజనుల అవసరాలు తీరుస్తూ గిరిజనులకు అన్ని విధాల తోడుగా నిలుస్తున్న డా.కంటా స్వాతి. గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛతీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని లోతట్టు గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు అవసరమైన నిత్యావసరాలు అందించడమె ఆమె ధ్యేయం. రోడ్లుకూడా లేని పలు లోతట్టు ప్రాంతాలను ఎంచుకుని అక్కడ గిరిజనులకు కావాల్సిన నిత్యావసరాలు సోలార్ లైట్స్,వృద్దులకు రగ్గులు, వైద్య శిభిరాలు బాలింతలకు పిల్లలకు కావాల్సిన పౌష్టికాహారం పిల్లలకు బట్టలు, పుస్తకాలు ఆటబొమ్మలు ఇలా అన్ని రకాల నిత్యావసరాలు అందిస్తూ గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపుతున్న డా. కంటా స్వాతి. గిరిజనుల జివితాల్లో వెలుగులు నింపుతూ అదే తన ఆనందం అని చెప్తున్న స్వాతిపై ప్రత్యేక కధనంవిశాఖ జిల్లా చింతపల్లికి చెందిన కంటా స్వాతి చిన్ననాటి నుండి సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు. ఈమె భర్త ప్రముఖ న్యూరో సర్జన్ డా. రవీంద్ర. భార్య సేవ కార్యక్రమాలకు ఆయన పూర్తి సహకారం అందిస్తున్నారు. ఇప్పటికే అనేక గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి గిరిజనులకు కావాల్సిన మందులు, ముఖ్యంగా బాలింతలకు, చిన్న పిల్లలకు, గర్భిణీలకు, వృద్దులకు కావాల్సిన అన్ని వైద్యసధుపాయాలు ఉచితంగా అందిస్తున్నారు. ఏజెనీలోని వైరామవరం, మారెడుమిల్లి మండలాలలో పలు లోతట్టు గ్రామాలు ఇప్పటికి రోడ్డుకూడా లేని గ్రామాలలో పది, పదిహేను కిలోమీటర్లు కొండదారులలో నడిచివెళ్లి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనుల జీవితాలు మారడానికి ఉన్న ఆయుధం విద్యే అని అందరూ చదువుకోవాలనే లక్ష్యంతో ఏజెన్సీ ప్రాంతంలోని కనీస అవసరాలు లేని అనేక పాఠశాలలను ఎంచుకుని బెంచీలు, కంచాలు, పుస్తకాలు, ఆటబొమ్మలు, వస్త్రాలు అందిస్తూ గిరిజన విధ్యార్ధులకు గిరిజనులకు విధ్య యెక్క గొప్పతనం వివరిస్తున్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువుతోనే గిరిజనుల జీవితాలు మారతాయని గిరిజన విధ్యార్థుల విధ్య కోసం తమ వంతు సహాయం అన్ని వేళల ఉంటుందని ఆమె తెలిపారు.

## అడవివరం సొసైటీ మహాజన సభ 12 నుంచి డివిడెంట్లు పంపిణీ



సింహచలం ప్రభాతవార్త

అడవివరం సహకార పరపతి సంఘం మహాజనసభ ఆదివారం స్ధానిక స్వామి కల్యాణమండపము జరిగింది. అడవివరం కో-ఆపరేటివ్ అధ్యక్షులు కర్రి. అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన సభలో పలు కీలక అంశాలను ప్రతిపాదించి ఆమోదం తెలిపారు. సొసైటీ అభివృద్ధి సంబందించిన పాలవర్గం తీసుకుంటున్న నిర్ణయాలను అధ్యక్షుడు సభకు తెలియజేశారు. మార్ట్‌గేజ్ లోను ను 20 నుంచి 25లక్షలకు పెంచాలని నిర్ణయించారు. మార్ట్ గేజ్ లోను ను 15శాతం వడ్డీ వసూలు చేస్తాము అని తెలిపారు. ఫిక్సిడ్ డిపాజిట్లు పై 8శాతానికి పెంచాలని, నిర్ణయించారు. సొసైటీ కార్యదర్శి వార్షిక బడ్జెట్‌ని చదివి వినిపించారు. 12వ తేది నుండి సభ్యులకు డివిడెంట్లు అందజేస్తాము అని అద్యక్షుడు ప్రకటించారు.1-4-2023 నుండి లోన్స్ తీసుకున్న వారికి ఇన్సురెన్స్ చేయడం జరుగుతుందని బంగారు ఋణాలు ఇచ్చే గ్రాము కు 3200 రూపాయలు ఇస్తాము అని తెలిపారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ధీర్ఘకాలిక ఋణాలు ఉన్నవాటికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడానికి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బంటుబిల్లి .మహేశ్వరరావు ,గురునాధరావు, బోరప్రసాద్‌రెడ్డి, ధర్మరాజు, నాగరాజు,సూరిబాబు, లండ.రమణ, గునిశెట్టి. శ్రీనివాసరావు, కోరాడ.ఈశ్వరరావు ,పి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఏకో క్లబ్లు



పరవాడ, జనవరి 8, ప్రభాతవార్త

పాఠశాల స్ధాయిలో విద్యార్థుల్లో పర్యావరణ సంరక్షణ, స్కూల్ గ్రీన్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం వంటి అంశాలు భాద్యతగా నిర్వహించెందుకు ఏకో క్లబ్బులు ఏర్పాటు చేయాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వరరెడ్డి అన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్‌జిసి) జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులైన పరవాడ మండలం వాడచీపురుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు శిష్టు ఖగేశ్వరరావు డిఇఒను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల్లో కెజిబివి ,మెడల్ స్కూల్సులో ఏకో క్లబ్‌లు ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని , విద్యార్థులనుభాగస్వామ్యులు ను చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో వెంకటేశ్వరరావు, పరవాడ మండలం క్లస్టర్ కోఆర్డినేటర్ బుడుమూరు అన్నాజిరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా

### - సాక్షాదారాలులేని కేసుల విషయంలో పోలీసులు - నిష్పక్షపాతంగా ఉంటారన్న నమ్మకం ఉంది : జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్



పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో గ్రామసభ జరుగుతుండగా పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ జనసేన యువత స్వామి, ప్రసాద్, కోటి వీరు పంచాయితీకి సంభందించిన 40 లక్షల జమఖర్చులను అడిగితే వాటికి సమాధానం చెప్పాల్సిన భాద్యత ప్రజాప్రతినిధులు, అధికారులకు ఉందని అందుకే ప్రశ్నించిన జనసైనికులపై సాక్షాధారాలు లేని కేసులు పెట్టడం మంచిపద్ధతి కాదని జనసేన పార్టీరాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ అన్నారు. ఆదివారం పాయకరావుపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## యువతకు మంచి భవిష్యత్ ఇవ్వాలన్న సదుద్దేశంతో యువశక్తి



పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

యువతకు మంచి భవిష్యత్ ఇవ్వాలన్న సదుద్దేశంతో యువశక్తి పేరిట ఈనెల 12వతేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తెలియచేసారు.

## దుర్గాకాలనీలో డ్రైనేజీలపై ఘర్షణ

### పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళిన ఇరువర్గాలు



పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలోని దుర్గాకాలనీలో పంచాయితీ 15వ ఆర్థికసంఘం నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నారు. ఈ డ్రైనేజీ నిర్మాణాలపై ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. డ్రైనేజీ నిర్మాణాల విషయంలో ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. డ్రైనేజీ నిర్మాణాలను అడ్డుకుంటున్నారని ఎంపీడీఓ రమాకుమారి వెల్లడించారు.

## వైసీపీ సభ సక్సెస్ కార్యకర్తల్లో ఆనందోత్సవాలు

పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

పాయకరావుపేటలో ఆదివార ం నిర్వహించిన వైసీపీని యోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంసూఫ ర్‌సక్సెస్ అయ్యింది. వేలసంఖ్యలో జనం రావడంతో కార్యకర్తల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయి. ఎమ్మెల్యేగొల ్లబాబూరావు ఆధ్వర్యంలో జరిగిన ఈసభకు సీయం ముఖ్యఅనుచరుడు ఉత్తరాంధ్రాసమన్వయకర్త టిటిడిచైర్మన్ వైవిసు బ్బారెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేయడంతో గొల్లబాబూరావు తనబలం నిరూపించుకోవాలని భారీగా సభ ఏర్పాట ుచేసారు. ఈ సభకు జనం భారీగా తరలిరావడంతో సభను సక్సెస్ చేయడంలో ఎమ్మెల్యే విజయం సాధించారని అంటున్నారు. మరో ప్రక్క ఇతరపార్టీనాయకుల్లో కూడా ఈసభకు భారీఎత్తున జనం రావడంపై చర్చించుకుంటున్నట్లు తెలిసిందివైసీపీకి ప్రజల్లో ఇంత ఆదరణ ఉందా అన్న చర్చలు ఈసభ తర్వాత జరుగుతున్నాయి.

## నారా లోకేష్ యువగళం పాదయాత్రపై టిడిపి యువనేతలకు శిక్షణ




పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రకు సంభందించి పార్లమెంటు పరిధిలో యువనేతలకు శిక్షణాతరగతులు నిర్వహించారు.నారాలోకేష్ యువగళం పాదయాత్రలో యువత ఏవిధంగా వ్యవహరించాలి అనే దానిశిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచిప్రెసిడెంట్ పెదిరెడ్డినాగవెంకటరమణ, విజయనగరంనుంచి ప్రెసిడెంట్ తారక్, అరకుపార్లమెంటు నుంచి సత్యనారాయన ఈశిక్షణకు హాజరయ్యారు.

## వైసీపీలో విభేదాలకు ఫుల్‌స్టాప్



పాయకరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త

వైసీపీలో గతకొంతకాలంగా నెలకొన్న విభేధాలకు ఉత్తరాంధ్రా సమన్వయకర్త వైవిసుబ్బారెడ్డిసభావేదిక సాక్షిగా సమసిపోయినట్లు తెలుస్తుంది. గతకొంతకాలంగా నక్కపల్లి నాయకులువీసంరామకృష్ణ, ఎస్‌రాయవరం నాయకులు బొలిశెట్టి గోవిందు, కోటఉరట్ల మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజులు ఎమ్మెల్యే గొల్లబాబూరావు వ్యవహారశైలిని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. వీరిమధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. గతంలో పార్టీ అధిష్టానం పలు పర్యాయాలుచర్చలు జరిపినా ఫలించలేదు. ఎస్‌రాయవరం వైసీపీ నాయకుడు బొలిశెట్టి గోవిందుమాత్రం ఎమ్మెల్యేతో ఇటీవల అధిష్టానం చెప్పిన మాటలు విని కొద్దిగా చేతులు కలిపారు.అయితే మిగిలిన అసమ్మతినాయకుల మధ్య విభేదాలు ఏస్థాయికి చేరుకుంటాయోఅని అందరూ భయపడ్డారు. కానీ వీరంతా ఒక ్కటై ఆదివారం జరిగిన వైసీపీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఒకే వేదిక మీదకు రావడం ఆశ్యర్యంనకు గురిచేసింది.మొత్తంమీద వీరంతా వైవిసుబ్బారెడ్డి మీద అభిమానంతో ఒక్కటయ్యారని అందరూ భావిస్తున్నారు.వీరందరి కలయిక వైసీపీకి శుభపరిణామంగా చెప్పవచ్చు. వీరికలయిక వైసీపీ విజయానికిఖచ్చితంగా దోహదపడుతుందని కార్యకర్తలు తమమనోభావాలు వ్యక్తం చేస్తున్నారు.

## 474 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు సిద్ధం : యంఇఓ కె.తాతబ్బాయిదొర



రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో 10 ఉన్నత పాఠశాలల్లో ఈఏడాది పదోతరగతి పరీక్షలు వ్రాయడానికి 474 మంది విద్యార్థినీ, విద్యార్థులు సిద్ధంగా ఉన్నట్లు మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర ఆదివారం తెలిపారు. రాజవొమ్మంగిలో రెండు, జెడ్డంగి, సింగంపల్లిలో కలిపి నాలుగు పరీక్షా కేంద్రాలుల్లో విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి 124 మంది, లాగరాయి గ్రామ జెడ్‌పి హైస్కూల్ నుండి 14 మంది, జెడ్డంగి గ్రామ జెడ్‌పి హైస్కూల్ నుండి 31 మంది, బోర్నగూడెం గ్రామ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల 61 మంది, అమీనాబాద్ గ్రామ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమస్కూల్ నుండి 29 మంది, జెడ్డంగి గ్రామ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల నుండి 28 మంది, సింగంపల్లి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల నుండి 40 మంది, రాజవొమ్మంగి గ్రామ ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల నుండి 80 మంది, రాజవొమ్మంగి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల నుండి 18 మంది, గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాల నుండి 49 మంది విద్యార్థులు పరీక్షలను వ్రాయనున్నారని యంఇఓ వెల్లడించారు. ఈఏడాది రాజవొమ్మంగి, జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికల యుపి స్కూల్ నుండి ఉన్నత పాఠశాల స్థాయికి పెంపుదల జరిగిందని యంఇఓ అన్నారు.

## రెండు బాలికల ఆశ్రమ యుపి నుండి ఉన్నత పాఠశాలలు స్థాయికి పెంపు : ఎటిడబ్ల్యుఓ హోసిని



రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల యుపి స్కూల్ నుండి ఈఏడాది ఉన్నత పాఠశాల స్థాయికి పెంపుదల జరిగిందని రాజవొమ్మంగి మండల గిరిజన సంక్షేమ సహాయాధికారిణి హోసిని తెలిపారు. ఈఏడాది జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల నుండి 28 మంది విద్యార్థినులు పదోతరగతి పరీక్షలను వ్రాయనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ తెలిపారు. రాజవొమ్మంగి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల నుండి 18 మంది విద్యార్థినులు పరీక్షలను వ్రాయనున్నారని ప్రధానోపాధ్యాయురాలు వి.నాగసుశీల వెల్లడించారు.

## సంక్రాంతికి ముందే గ్రామాల్లో పండుగ సందడి



రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

సంక్రాంతికి ముందే గ్రామాల్లో పండుగ వాతావరణం కన్పిస్తోంది. ప్రతీ ఇంటి ముందు వివిధ రకాల రంగులుతో ముగ్గులు, గంగిరెడ్లువారు బాజాలు, బుడమ జంగాలువారి వేకువజామున ఇంటింటా తిరుగుతున్నారు. పూర్వీకుల పేర్లను ప్రస్తావిస్తూ బుడగ జంగాలు శంఖాలవారు జంగాలను ఊదుతూ సాంప్రదాయాలను గుర్తుకు తెస్తున్నారు. హరిదాసు కీర్తనలతో ప్రతీ గ్రామంలో పండుగలా ఉంటుంది. ఇప్పుడిప్పుడే ఇళ్ళకు పొలాల్లో పండిన దాన్యపురాసులు చేరుతున్నాయి.

## 10 నుంచి గిరిజన సంఘం కార్యాలయంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

అరకులోయ, జనవరి 8, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన సంఘం కార్యాలయం లో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీ నుండి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఐద్వా మహిళా సంఘం నాయకురాలు వి వి జయ తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ గిరిజన మహిళల సౌకర్యార్థం స్థానిక కొండవీధి లో ఉన్న గిరిజన సంఘం కార్యాలయం వద్ద ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆశక్తి ఉన్న వారు గిరిజన సంఘం కార్యాలయం లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 630326284, 7989831631 అనే నెంబర్లును సంప్రదించాలని తెలియజేసారు. ఇదిలా ఉండగా మండలంలోని బొండాం పంచాయతీ రంగిని వలస గ్రామంలో కూడా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

## రాష్ట్ర నాయకుని ముఖ్య అనుచరులు భూ ఆక్రమణకు యత్నం

### అడ్డుకున్న పెదలబుడు పంచాయతీ సర్పంచ్, పాలక వర్గం సభ్యులు



అరకులోయ, జనవరి 8, ప్రభాతవార్త

అరకులోయ కు చెందిన వైసీపీ రాష్ట్ర నాయకుని ముఖ్య అనుచరులు స్థానికంగా ఖాళీగా ఉన్న పంచాయతీ పరిదిలోని స్థలాన్ని భూ ఆక్రమణకు ప్రయత్నం చేసారని, దానిని పెదలబుడు పంచాయతీ పాలకవర్గంతో కలిసి అడ్డుకున్నట్లు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పెదలబుడు గ్రామ పంచాయతీ, కంఠంబంసుగుడ రెవెణ్యూ గ్రామ పరదిలోని సెరికల్చర్ కార్యాలయంకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 38-3బి లోని 0.25 సెట్లు భూ మిని అరకులోయకు చెందిన వైసీపీ రాష్ట్ర నాయకుని, కొంత మంది ముఖ్య అనుచరులు ఆక్రమించేందుకు రంగం సిద్ధం చేసారని, సమాచారం తెలుసుకున్న పంచాయతీ పాలక వర్గం హుటాహుటిన అక్కడకు వెళ్ళి భూ ఆక్రమణను అడ్డుకున్నట్లు తెలిపారు. తన తో పాటు పంచాయతీ పాలక వర్గం ఆక్రమణ దారులను నిలదీసామని, అక్కడ నుండే తహసీల్దారుకు, పోలీసులకు విషయాన్ని తెలియపరిచామని చెప్పారు. అలాగే భూ ఆక్రమణ కు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. మండలంలో భూ దందా బకాసురులు యొక్క ఆగడాలు రోజు రోజుకు పెరుగు పోతున్నాయని, ఆక్రమణ దారులపై ప్రజలు ఆగ్రహిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో పాంచాయతీకి చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పనిచేయండి - లేకుంటే చర్యలు తప్పవు



నక్కపల్లి, జనవరి 8,ప్రభాతవార్త

సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తిలేదని, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు హెచ్చరించారు. సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించే ముందు మండలంలోని బంగారమ్మపాలెం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా చేశారు. అక్కడ సచివాలయ సిబ్బంది పనితీరు బాగోకపోవడంతో మండిపడ్డారు. బాధ్యతగా వ్యవహరించడం లేదని, ఈవిధంగా వ్యవహరిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. అనంతరం తడి,పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు. చుట్టూ ప్రహారీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి నర్సింగరావు సచివాలయాలకు సంబంధించిన పలు విషయాలను వ్యవహరించారు. సర్పంచ్ గోసల నర్సమ్మ భర్త రమణ లకు ఆదర్శపంచాయితీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. పంచాయితీ కార్యదర్శులు అనుమతి లేకుండా ఎవరూ బయటకు వెళ్లడానికి వీల్లేదని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తామని ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేటట్లు కృషి చేయాలని కోరారు. ఆయనతో పాటు ఈఓఆర్‌డి వెంకట నారాయణ, కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్, పలువురు సిబ్బంది ఉన్నారు.

## పంచాయితీ స్వీపర్లను అభినందించిన ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి,జనవరి8,ప్రభాతవార్త:

మండలంలోని వేంపాడు పంచాయితీ అన్ని విధాలా పారిశుద్య నిర్మూలనలో భాగంగా పంచాయితీ స్వీపర్లు కృషి చేయడం పట్ల సర ్పంచ్ ఏడిద నూకరత్నం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు వారిని అభినందించారు. వేంపాడు వచ్చిన ఆయన ప్రజల ఆరోగ్యాలు ముఖ్యమని, వారి ఆరోగ్ ్యల రక్షణ విషయంలో మీరు కృషిచేస్తున్న పనితీరుకు వెలకట్టలేమని అన్నారు. ఆయనతో పాటు పంచాయితీ అభివృద్ధికి పూర్తి స్థా యిలో సహకరిస్తానని సర్పంచ్ ఏడిద నూకరత్నం కు, గ్రామస్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యదర్శి శ్రీను, పంచాయితీకి సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. పిఏసిఎస్ అధ్యక్షురాలు సూరకాసుల రామలక్ష్మి, వైకాపా నాయకులు సూరకాసుల గోవిందు, శీరం నర్సింహమూర్తి య, యలమంచిలి తాతబాబు, జంబోరాజు, మొల్ ్లి శ్రీను, దాడి అచ ్చబాబు, రాజబాబు, కురందాసు నానాజీ, వంకా కృష్ణ తదితరులు ఉన్నారు.

## పాడేరు ఏజెన్సీలో కురిసిన మంచు వర్షం

### వాహనాలపై గడ్డకట్టిన ఐస్:-చలికి గజగజా వణుకుతున్న మన్యం ప్రజలు

### పాడేరులో 8,మినుములూరులో 6,లమ్మసింగిలో 1.5 ఉష్ణోగ్రత నమోదు



పాడేరు,జనవరి8,ప్రభాతవార్త:

పాడేరు ఏజెన్సీలో ఉష్ణోగ్రత రోజుకోజుకూ పడుపోతూ ఉంది.దీంతో ఎముకలు కొరికే చలితో ప్రజలు గజగజా వణుకుతున్నారు.మన్యంలో చలి తీవ్రతతో పాటు మంచు వర్షం శనివారం అర్ధరాత్రి నుంచి కురిసిన మంచు వర్షంతో పాటు చలిగాలులు వీయడంతో మన్య ప్రజలు చలికి నానా ఇబ్బందులు పడుతున్నారు.మంచు వర్షం మన్యంలో కురవడంతో వాహనాలపై కశ్మీర్,అమెరికా ఇతర దేశాలు మాదిరిగా ఐస్‌లా గడ్డకట్టాయి.దీంతో వాహన యజమానులు వాహనాలపై గడ్డ కట్టి ఉన్న ఐస్‌ను చూపిస్తూ మంచు వర్షం కురవడంతోనే ఈ విధంగా వాహనాలపై ఐస్ గడ్డలు కట్టాయని ఇదే కొనసాగితే మన్యంలో నివస్తున్న ప్రజలు ముఖ్యంగా వృద్ధులు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.అల్లూరి జిల్లా పాడేరు ఎజెన్సీలో ఉష్ణోత్రగ దారుణంగా పడిపోయిందనడానికి ఈ రోజు వివిద ప్రదేశాల్లో నమోదు అయిన ఉష్ణోగ్రత వివరాలు ఈవిధంగా ఉన్నాయి.ఆదివారం పాడేరులో 8 డిగ్రీలకు ఉష్ణోగ్రత నమోదు కాగా,మినుములూరు లో 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.అరకులోయలో 8 డిగ్రీల ఉష్ణో గ్రత నమోదు కాగా అతితక్కువగా అంటే చింతపల్లి లో 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ప్రముఖ పర్యాటక కేంద్రం లమ్మసింగిలో 1.5 ఉష్ణోగ్రత నమోదు అయింది.దీంతో మన్యంలో చలి తీవ్రత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.అయితే మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులకు మాత్రం మన్యంలో మంచు వర్షంతో చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎంజాయ్ చేస్తున్నారు.చలి తీవ్రత మన్యంలో దారుణంగా ఉండటంతో ఏజెన్సీ లో ఉన్న ప్రజలు ఉదయం సాయంత్రం రాత్రి వేళల్లో ఇళ్లకే పరిమితం అవుతున్నారు.అంతేకాకుండా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ జర్కినీలు,స్వెట్టర్లు,సాలువాలు,మంకీ టోపీలు ధరిస్తూ చలికిదొరకకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు.అలాగే ఏజెన్సీలో చలితో పొగ మంచు ఉదయం 10 గంటల వరకూ వీడక పోవడంతో ద్వీచక్రవాహనదారులు,బస్సులు,ఇతర వాహనాలునడిపే వారు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలను నడుపుతున్నారు.అంతేకాకుండా పొగ మంచు వలన ఎదురెదురుగా వచ్చే మనుషులు సైతం కనిపించకపోవడం..రోడ్డు క్లియర్‌గా కనిపించకపోవడంతో వాహనచోదకులకు ఇబ్బందిగా మారింది.ఏజెన్సీలో ఉష్ణో గ్రత పడిపోతూ చలితీవ్రంగా ఉండటంతో మన్య ప్రజలు గజగజా వణుకుతున్నారు.ఏదిఏమైనా మన్యంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.

## పోలీస్ 'వారధి'తో లొంగిపోయిన మావోలు, గిరిజనులతో సత్సంబందాలు

### మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి:-లొంగిపోయిన వారికి పోలీస్‌శాఖ,ప్రభుత్వం ప్రోత్సాహం:-మారుమూల గిరిజనగ్రామాలు అభివృద్ధికి రహదార్లు నిర్మాణాలు -అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్




పాడేరు,జనవరి 8,ప్రభాతవార్త:

గిరిజనుల ప్రజలు విద్య.వైద్యం,వ్యాపార ఇతర రంగాలలో అభివృద్ధి చెందటానికి కావలసిన సహాయ సహకారాలను పోలీస్ శాఖ అందిస్తుందని అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరిండెంటెంట్ ఆఫ్ పోలీస్(జిల్లా ఎస్పీ) ఎస్.సతీష్‌కుమార్ పేర్కొన్నారు.అల్లూరి-జిల్లా పోలీస్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో గతంలో మావోయిస్టు పార్టీలో పనిచేసి ప్రభుత్వం వద్ద లొంగిపోయిన మావోయిస్టు సభ్యులు,దళసభ్యులు,మిలీషియా సభ్యులు వారి సానుభూతి పరులకు సంక్రాంతి పండుగ సందర్భంగా 'వారధి' ఆత్మీయ సమ్మెళన సంబరాలు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన గ్రామాలు అభివృద్ధికి,గిరిజనుల అభివృద్ధికి వారికి కావలసిన అన్ని విధాలా సహాయ సహకారలను పోలీస్ శాఖ అన్ని వేళలా అందిస్తుందని ఎస్పీ స్పష్టం చేసారు.అలాగే పోలీసులకు లొంగిపోయినా మావోయిస్టులకు,మిలీషియా సభ్యులు లొంగిపోయిన,అరెస్టు అయిన తర్వాత అనంతరం వారు గ్రామాలకు వెళ్లి పోవడంతో వారంతా మూరుమూల ప్రాంతాల్లో ఉండటం వలన వారితో పోలీస్ శాఖ టచ్‌లో లేకపోవడం వలన సత్సంబందాలు తక్కువగా ఉంటున్నాయని దీంతో ఆ సత్సంబందాలు పోలీస్ శాఖ కొనసాగిస్తూ ఉండాలనే లక్ష్యంతో వారధి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు.అలాగే వారధి ద్వారా వారికి పోలీస్ శాఖపై నమ్మకం కలిగించాలనే ఉద్దేశ్యంతో వారితో ఈ కార్యక్రమం నిర్వహిస్తూ వారు ఉంటున్న గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని పోలీస్‌శాఖ ఆ ప్రాంత అభివృద్ధికి చేయవలసిన పనులపై చర్చించడం జరుగుతుందన్నారు.లొంగిపోయిన మావోయిస్టులు,మిలీషియా సభ్యులు మాట్లాడుతూ జనజీవన స్రవంతిలో కలవడంతో సంతోషంగా తామంతా ఉన్నామన్నారు.అలాగే మాకు పోలీస్ శాఖ,ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహన్ని ఫహకారాన్ని తాము మర్చిపోలేదని వారు అన్నారు.మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పీ నిలుపు నిచ్చారు.లొంగిపోయిన మావోయిస్టులను పరిస్థితులు వారు జీవన విధానంపై తెలుసుకుని మావోయిలు లొంగిపోవడానికి ప్రయత్నించాలని ఎస్పీ సతీష్‌కుమార్ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలను ఎస్పీ తెలిపారు.మీకు సిఐలు,ఎస్ఐలు పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు.తాను తమిళనాడు నుంచి వచ్చానని చింతపల్లి ఎఎస్పీగా విధులు నిర్వహించానని మారుమూల గిరిజన గ్రామాలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారులు నిర్మించడం జరిగిందన్నారు.ప్రస్తుతం మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించి బస్ సౌకర్యంకూడా కల్పించడం జరిగిందన్నారు.అలాగే కొన్ని రోడ్డు నిర్మాణాల్లో ఉన్నాయని కొన్ని రోజుల్లో పూర్తి అయి రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.మారుమూల మావోల ప్రభావిత గ్రామాల్లో రోడ్లు నిర్మిస్తున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు.ప్రస్తుతం గిరిజన మారు మూల ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలు చాలా వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.గిరిజనప్రాంతాలో అభివృద్ధిలోకి రావాలంటే మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పీ స్పష్టం చేసారు.రోడ్డు,నీటి,విద్య,వైద్య సమస్యలు ఏర్పాటు తో గిరిజన గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు.మీ పిల్లలు చదవటానికి పట్టణాల్లో సీటు కావాలని అడిగితే అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ఉందన్నారు.గిరిజనులు సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ఇది మీ చేతుల్లో ఉందని ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేసారు.పోలీస్ అంటే గిరిజనుల్లో భయం పోవాలనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టు లతో,మిలీషియా సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ భోజనం చేసారు.అనంతరం వారికి స్టీల్ బిందెలను,యువతకు వాలీబాల్,క్రికెట్‌కిట్‌లను ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు.ఈ వారధి కార్యక్రమంలో ఇటీవల పోలీసులకు లొంగిపోయిన ముంచంగిపుట్టు,పెదబయిలు, జి.మాడుగుల, చింతపల్లి,జికెవీధి,కొయ్యూరు మండలాలకు చెందిన మావోయిస్టులు,మిలీషాయా సభ్యులు,సానుభూతి పరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎఎస్పీ కె.శివప్రసాద్ కిశోర్,పాడేరు డిఎస్పీ ఇంటిలిజెన్సీ వెంకటరావు,నుర్మతి సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఉదయ్,పాడేరు సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మురుగవెల్,పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్,జి.మాడుగుల సిఐ సత్యనారాయణ,పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు జి.లక్ష్మణరావు,రంజిత్,పెదబయిలు ఎస్ఐ మనోజ్,ముంచంగిపుట్టు ఎస్ఐ రవీంధ్ర,హుకుంపేట ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల ముగ్గుల పోటీల విజేతలకు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

### బహుమతులు ప్రదానం



పాడేరు,జనవరి 8,ప్రభాతవార్త

సక్రాంతి పండు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరుశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో ఆంధ్రజ్యోతి-ఎబిఎన్ ఆధ్వర్యంలో పాడేరు అక్షర ఉన్నత పాఠశాల సౌజన్యంతో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ ముత్యాల ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,అక్షఠ ఉన్నత పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్,పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,హాజరై ముగ్గుల పోటీల్లో విజేత మహిళలకు నగదు బహుమతులను అందజేసారు.ఈ సందర్భంగా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ మహిళల్లో ఇటువంటి ప్రోత్సాహిక కార్యక్రమాలు ఎంతో ఉత్సాహపరుస్తాయని ఈ పోటీలను నిర్వహించిన ఆంధ్రజ్యోతి-ఎబిఎన్ సిబ్బందికి,అక్షర స్కూల్ యాజ మాన్యానికి ఎస్‌పి సతీష్‌కుమార్ అభినందించారుఈ ముత్యాల ముగ్గులు పోలీలకు జడ్జిలుగా అక్షర ఉన్నత పాఠశాల డైరెక్టర్ ఎసిహెచ్ రమాదేవి,టీచర్ ఎస్.గౌరీ వ్యవహారించారు.ఈ పోటీల్లో ప్రధమ,ద్వీతీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్న మహిళలకు నగదు,జ్ఞాపికలను అందజేసారు.ఈ కార్యక్రమం పాడేరు ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బి.నాగరాజు,పాడేరు రూరల్ రిపోర్టర్ ఎం.మహేష్‌బాబు, ఎబిఎన్ రిపోర్టర్ బి.హరిబాబు,ఆలయ కమిటీ ప్రతినిధులు కొట్టగుల్లి రామారావు,ఉప్పల వెంకటరత్నం,ఎస్.సోమరాజు బాలన్న,బాబురావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కొట్టగుల్లి సింహాచలం,ఉమాదేవి దంపతులకు,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌కు,ఉప్పల వెంకటరత్నంకు పలువురికి ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బి.నాగరాజు,రూరల్ రిపోర్టర్ మహేష్‌బాబు,ఎబిఎన్ రిపోర ్టర్ హరిబాబు ఆధ్వర్యంలో అతిధులకు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అక్షర ఉన్నతపాఠశాల ప్రిన్స్‌పాల్ ఇమ్మిడిశెట్టి రాజేష్ అధ్యక్షతన జరిగింది.ఈ ముత్యాల ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సీతమ్మధార కెవిఆర్ ఎస్టేట్స్ ఆఫీస్ వద్ద కెవిఆర్ గ్రూప్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి అన్నయ్య పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి





ముఖ్యఅతిథిగా ఈ వేడుక వెంకటరెడ్డి అన్న కేక్ కటింగ్ చేసిన తదుపరి కెవిఆర్ గ్రూప్ సభ్యులు, కెవిఆర్ కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)



## 14వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డులో 37లక్షల 83 వేల రూపాయల వ్యయంతో ఎఎస్ఆర్‌నగర్, బి.ఎస్. లేఅవుట్‌లో బిటి రోడ్లు నిర్మాణం పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఎఐ శ్రీరాంమూర్తి, కిరణ్‌రాజు, నీలి రవి, సెక్యూరిటీ శ్రీను, ప్రవీణ్ వర్మ, ఆదిరెడ్డి అప్పారావు, ధనరాజు, ఎం.సునీల్, కె.చిన్నా, కాలనీ అసోసియేషన్ పెద్దలు పి.ఆర్.కె.రాజు, రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు



## కెజిహెచ్‌లో విధానపరమైన నిర్ణయాల్లో అపశ్రుతి

- మల్టిపుల్ ఆర్గాన్స్ రోగుల ప్రాణాలు పోతున్నా ... అటుగా చూడని వైద్యులు
- ఈ తరహా రోగులకు ఒకేచోట వైద్యం అందించాలంటున్న బాధితులు
- కలెక్టర్ పరిశీలన చేయాల్సిందేనంటున్న రోగి బంధువులు

జ్ఞానాపురం, జనవరి 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయినిగా పేరొందిన కింగ్ జార్జి ఆసుపత్రి విధానపరమైన నిర్ణయాల అమలులో విఫలం చెందుతూ రోగుల బంధువులకు విషాదం మిగులుస్తున్నారు. మల్టిపుల్ ఆర్గాన్స్ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులకు పిజి వైద్యులతో వైద్యం చేయిస్తూ సరిపెడుతున్నారు. పిజి వైద్యులకు వచ్చీరాని వైద్యం రోగులకు అందిస్తూ వారి ప్రాణాల మీదకు తెస్తున్నారు. ప్రభుత్వ వైద్యులు కూడా పిజి వైద్య విద్యార్థుల రిపోర్టులపై ఆధారపడుతూ రోగి ఆరోగ్య పరిస్థితిని సరిగా అంచనా వేయడం లేదు. కెజిహెచ్ ఆసుపత్రిలో చేరిన రోగులు శరీరంలో ఏదైన ఒక భాగానికి రోగం వస్తే బతికేయవచ్చు. కాని మల్టిపుల్ ఆర్గాన్స్‌కు రోగం వస్తే రోగి బతుకుతాడన్న నమ్మకం లేదు గత అనేక ఏళ్ళుగా సాగుతున్న వైద్యుల నిర్లక్ష్యాన్ని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇటీవల కడుపు నొప్పితో సాలురుకు చెందిన రోగి గ్యాస్ట్రోఎంట్రాలజీలో చేరి పేగులు అతుక్కుపోయాయని శస్త్రచికిత్స కోసం సర్జరీ వార్డుకు తరలిస్తే అక్కడి వైద్యులు సరిగా తనిఖీ చేయకుండా ఆపరేషన్ అవసరం లేదని, ముడ్డి నుంచి కారుతున్న రక్తం అరికట్టిన తర్వాత చూద్దాం అని జనరల్ మెడిసిన్‌కు రోగిని తరలించారు. ఇలా తరలింపు నేపద్యంలో రోగి ఇటీవల మరణించారు. కెజిహెచ్ వైద్యుల నిర్వాహకంపై బాధిత రోగులు కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.



ఇదిలా ఉండగా కెజిహెచ్ ఆసుపత్రిలో ఆరోగ్య విభాగాల మధ్య సయోధ్య ఉండటం లేదు. ఒక వార్డులో చేరిన రోగికి ఇతర విభాగాల చికిత్స అవసరం అయితే రోగిని ఆయా వార్డులకు తరలిస్తున్నారు. ఇలా తరలిస్తున్న నేపద్యంలో తరలింపు జరిగిన వైద్య విభాగాలు వైద్యులు రోగి ఆరోగ్య పరిస్తితిని పూర్తి స్థాయిలో అంచనా వేయడం లేదు. దీంతో రోగి ఆరోగ్యం క్షీణిస్తూ మంచాన పడుతున్నారు. ఆసుపత్రిలో చేరిన రోగులు క్యాజువాలిటీ నుంచి ఓపిగా చూపించుకునే రోగులు వైద్యులు సూచనల మేరకు నేరుగా ఇన్‌పేషెంట్‌గా ఆయా విభాగాల్లో చేరుతారు. వార్డులో చేరిన రోగులను వైద్యులు పరీక్షించి రోగికి వేరే రోగాలుంటే వారిని సంబంధిత విభాగాల వైద్యుల వద్దకు పంపుతున్నారు. మరికొన్ని సంధర్భాల్లో వైద్యులను రోగులుండే వార్డుకు పిలుస్తున్నారు. ఆయా యూనిట్ వైద్యులు రోగిన చూసేందుకు వారాలపాటు రావడం లేదు. దీంతో రోగి బందులతోనే రోగిని ఆయా విభాగాలకు తరలిస్తున్నారు. ఇది అతి పెద్ద సమస్యగా మారుతోంది. రోగిని కేషీట్‌తో పాటు తరలిస్తున్న నేపద్యంలో సంబందిత యూనిట్ వైద్యులు పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. జూనియర్ వైద్యులు రోగులను తనిఖీ చేసి వచ్చీరాని వైద్యం అందించి రోగి ఆరోగ్యాన్ని మరింతగా క్షీణించే పరిస్థితిని తీసుకొస్తున్నారు. ఈ సందర్భంలో రోగి ఆరోగ్యం క్షీణిస్తే బందువులను పిలిచి రోగి అత్యవసర పరిస్థితిలో ఉన్నాడని, తాము ఏమీ చేయలేని చెబుతూ సంతకాలు తీసుకుంటున్నారు. రోగి చివరి క్షణాలకు చేరేంత వరకు మెరుగైన వైద్యం అందించకుండా కాలయాపన చేస్తూ జూనియర్ వైద్యులతో తూతూ మంత్రంగా వైద్యం అందిస్తున్నట్టు రోగులు నేరుగా చెబుతున్నారు. కోవిడ్ వ్యాధిగ్రస్తులకు బ్లాక్‌ఫంగస్ వ్యాపించిన నేపద్యంలో కూడా ఆయా రోగులకు చర్మ, ఇఎన్‌టి తదితర విభాగాలకు తరలించి వైద్యం అందించడంలో కూడా అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం కెజిహెచ్ సూపరంటెండెంట్ పరిశీలనకు వెళ్ళినప్పుడు స్వయంగా సూపరంటెండెంట్ తనఖీ చేసి రోగులను ఆదుకున్నారు. ఈ విషయం అప్పట్లో విశాఖ పార్లమెంట్ సభ్యుని దృష్టికి కూడా వెళ్ళింది. మల్టిపుల్ ఆర్గాన్స్ సమస్యతో బాదపడుతున్న రోగులకు సరిగా ఈ ఆసుపత్రిలో వైద్యం అందడం లేదు. దీనిపై వస్తున్న పిర్యాదులను కూడా ఆసుపత్రి యాజమాన్యం పట్టించుకోవడం లేదు. న్యూరో సర్జరీ విభాగాన్ని పరిశీలిస్తే నెలల తరబడి ఆపరేషన్‌ల కోసం రోగులు నిరీక్షిస్తున్నారు. వేరే విభాగాల్లో చేరిన రోగులకు న్యూరో సర్జికల్ ఆపరేషన్ జరగాలంటే కనీసంగా రెండు నెలలు ఆసుపత్రిలో ఉండాలి . ఈ లోగ రోగి మందులతోనే కాలం గడపాలి. ఆపరేషన్ వరకు రోగి బతికుంటే అదృష్టవంతులే, మరణిస్తే మాత్రం దీనికి ఎవరిదీ భాధ్యత కాదు. ముందుగా సంతకాలు తీసుకుంటున్న వైద్యులు మరణించిన రోగిని సంబంధీకులు తీసుకువెళ్ళక పోతే మార్చురీకి తరలిస్తున్నారు. సర్కార్ వైద్యులు కెజిహెచ్‌లో వైద్యం చేయకుండా కెజిహెచ్ చుట్టపక్కల ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిత్యం బిజీగా ఉంటున్నారు. దీంతో వార్డుల్లో ఉన్న రోగులకు పిజి విద్యార్థులే దిక్కవుతున్నారు. వేతనాలు తీసుకుంటున్న వైద్యులు ఎంఎల్‌ఎ, మంత్రులు వస్తున్న సందర్భాల్లోనే ఆయా వార్డుల్లో కనిపిస్తుంటారు. మిగిలిన సందర్భాల్లో ఎంచక్కా ప్రైవేటు వైద్యం చేసుకుంటూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. కలెక్టర్ దీనిపై దృష్టి సారించడం లేదు. ఆసుపత్రి సూపరంటెండెంట్ కూడా మల్టిపుల్ ఆర్గాన్స్ సమస్యతో చేరిన రోగులను ఒక్కచోటే వైద్యం అందించే ఏర్పాట్లు చేయడం లేదు. కేషీట్‌లు చేతబట్టి, మరో చేత్తో రోగిని తోసుకుంటూ రోగి బందువులే వార్డుల్లో తిరుగుతున్న సందర్భాలు కోకొల్లలు. ఇలా తిరుగుతున్న సమయాల్లో రోగులు సొమ్మసిల్లి పడిపోతున్నారు. రోగుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే అర్ధం చేసుకుని వైద్యం అందించే పరిస్తితి ఇక్కడ కనిపించడం లేదు. వైద్యుల కళ్ళముందే పిట్టల్లా ప్రాణాలు రాలిపోతున్నా వైద్యులకు కనికరం లేకుండా వారి దారి వారు చూసుకుంటున్నారు. వైద్యులపై నియంత్రణ లేదు. వార్డు చీఫ్‌లు కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్‌లపైనే ఆధారపడుతున్నారు. దీనికి కారణం వీరు కూడా ఆసుపత్రికి సకాలంలో రావడం లేదు. మల్టిపుల్ ఆర్గాన్స్ సమస్యతో అవస్థపడుతున్న రోగుల లిస్టులు వార్డు చీఫ్‌లకు చేరడం లేదని తెలుస్తుంది. దీంతో జూనియర్ వైద్యులే చూసేసి ఏమీ లేదని పంపేస్తున్నారు. ఈ పరిస్థితిని సమీక్షించాల్సిన ప్రభుత్వ వైద్యులు కూడా పిజి వైద్యులు చెబుతున్న వైద్యంపైనే ఆధారపడుతుండటం రోగులకు శాపంగా మారుతోంది. మల్టిపుల్ ఆర్గాన్స్ సమస్యతో ఆసుపత్రిలో చేరిన రోగులకు అందుతున్న వైద్యంపై ఆసుపత్రి యాజమాన్యం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. దీనిపై కలెక్టర్ కూడా కల్పించుకోవాల్సి ఉంది. మల్టిపుల్ ఆర్గాన్స్ సమస్యతో వచ్చిన రోగికి అన్ని వైద్యాలు ఒకేచోట లభించేలా, అందుకు అవసరమైన మౌళిక వసతుల అందించడంలో కలెక్టర్ ఆసుపత్రికి నిధులను సమకూర్చాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం కూడా కల్పించుకుని మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది.

## కంచి పీఠాధిపతి రాష్ట్ర పర్యటన శుభదాయకం

### సింహాచలం సందర్శనకు రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాట్లు

### టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త



రాష్ట్రంలో కంచి పీఠాధిపతి పర్యటన శుభదాయకమని టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. శంకరమఠంలో ఆదివారం కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతిని కలిసిన అనంతరం తనను కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ చాతుర్మాస సందర్భంగా రాష్ట్రంలో విజయేంద్ర సరస్వతి చేస్తున్న పర్యటన ఆధ్యాత్మిక చింతనను మరింతపెంచిందని తెలిపారు. సింహాచలం సందర్శన సందర్భంగా కంచి పీఠాధిపతికి ప్రభుత్వం తరపున అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఈ నెల 26న భీమిలిలో శంకర విజయేంద్ర సరస్వతి మహా కుంభయాగంలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వచనం చేయాలని విజయేంద్ర సరస్వతిని కోరానన్నారు. అంతకు ముందు శంకరమఠంలో సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గోశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, కుమారులు హీరో దీపక్‌సరోజ్, నటుడు సందీప్‌సరోజ్.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)



## మెగా అక్వేరియం ఎక్స్‌పో-2023 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త



రామాటాకీస్ రోడ్డులో డా.బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన మెగా అక్వేరియం ఎక్స్ పోను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ సందర్శించారు. దేశ, విదేశాల్లో గల రకరకాల చేపలతో కూడిన అక్వేరియంలను వంశీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్టేట్ అక్వేరియం వెల్ఫేర్ అసోసియేషన్, వైజాగ్ అక్వేరియం, పిట్స్ అసోసియేషన్ సంయుక్తంగా మంచి కార్యక్రమం నిర్వహించారని నిర్వాహకులను అభినందించారు. రెండవ రోజు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ వర్మ, రాజేష్ యాదవ్, సన్యాసిరావు, సంతోష్, భాష, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దక్షిణంలో ఎన్నికల పిక్నిక్ సందడి


- విందులో పోటా పోటీగా టిడిపి, వైసిపి కేడర్
- వార్డుల్లో సమాచారం ఇవ్వలేదంటున్న తెలుగు తమ్ముళ్లు

జ్ఞానాపురం, జనవరి 8, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గంలో ఎన్నికల విందు భోజనాలు మొదలయ్యాయి. వైఎస్సార్, టిడిపి పార్టీలు వారి కేడర్‌కు పిక్‌నిక్‌లంటూ తీసుకెళ్ళారు. ఆదివారం ఉదయం నుంచి ఆయా పార్టీలకు చెందిన బస్సులను ఏర్పాటుచేసి వార్డుల వారీగా పార్టీ కేడర్‌ను పిక్‌నిక్ ప్రాంతాలకు తరలించారు. టిడిపి పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండిబాబ్జీ నేతృత్వంలో ఆదివారం పార్టీ కేడర్ అంటే దక్షిణ నియోజకవర్గం కేడర్‌కు ఆయన స్వయంగా పిక్‌నిక్ ఏర్పాటు చేశారు. దీనికోసం పార్టీ కార్యాలయం వద్ద బస్సులను ఏర్పాటు చేసి కార్యకర్తలను తరలించారు. వైఎస్సార్‌సిపికి చెందిన ప్రస్తుత శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ కూడా పార్టీ కేడర్‌కు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. దీని కోసం జ్ఞానాపురం వెజిటిబుల్ మార్కెట్ వద్ద బస్సులను ఏర్పాటు చేశారు. ఒక్కో వార్డుకు రెండు బస్సుల చొప్పున ఏర్పాటు చేశారు. ఆయా వార్డులకు చెందిన కార్యకర్తలు, నాయకులను బస్సుల్లో పిక్‌నిక్ ఏర్పాటు స్థలానికి తీసుకెళ్లారు. ఈసారి కూడా తనకే టికెట్ వస్తుందన్న నమ్మకంతో పాటు ఇంటిలిజెన్స్ రిపోర్టులు కూడా వాసుపల్లికి అనుకూలంగా ఉండటంతో ముందస్తుగా వైఎస్సార్ కేడర్‌ను వాసుపల్లి సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా దక్షిణ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా గండిబాబ్జికి అవకాశాలు దక్కేలా ఉండటంతో ఆయన కూడా పార్టీ కేడర్‌ను సంసిద్ధం చేస్తున్నారు. ఎలాగైన దక్షిణంలో గెలుపొందాలన్న పట్టుదలతో ఆయన దక్షిణ నియోజకవర్గంలోని 14 వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలియతిరుగుతున్నారు. పార్టీ అదేశించిన కార్యక్రమాలన్నీ వార్డుల్లో విజయవంతంగా నిర్వహిస్తూ దూసుకుపోతున్నారు. గత రెండు పర్యాయాలు ఎంఎల్‌ఎగా గెలుపొందిన వాసుపల్లి మీద గెలుపొందడం అంత సులువైన విషయం కాదనేది తెలిసిందే. అందుకే గండి బాబ్జీ తనదైన శైలితో ముందుకు దూసుకుపోతూ ప్రజల్లో మమేకం అవుతున్నారు. ఇదిలా ఉండగా వాసుపల్లి రెండు పర్యాయాలు ఎంఎల్‌ఎగా గెలుపొంది, 14 వార్డుల ప్రజలతో ఇప్పటికే మమేకమై ఉన్నారు. దీంతో పార్టీ ఆశీర్వాదం కూడా ఉండటంతో వాసుపల్లి దక్షిణంలో కలియతిరుగుతున్నారు. ఇరు పార్టీలకు చెందిన నాయకులు గెలుపు కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే తొలిదశలో పార్టీ కేడర్‌కు విందు భోజనాలు అందులోను ఆదివారం రోజును ఎంచుకుని మరీ కేడర్‌ను తృప్తి పరిచేలా విందులు ఏర్పాటు చేశారు. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీగానే పిక్నిక్‌కు తరలివెళ్ళారు. వాసుపల్లి వారం రోజులకు పైగానే కార్యకర్తలకు పిక్‌నిక్ విషయం చెబుతూ వార్డుల వారీగా లిస్టులు సిద్ధం చేసుకుంటూ కార్యకర్తలను తీసుకెళ్ళినట్టు వాసుపల్లి వర్గం చెబుతుంది. తెలుగుదేశం పార్టీ పిక్‌నిక్ సమాచారం వార్డులో ఉండే కార్యకర్తలకు పూర్తిగా అందకపోవడంతో అనేకమంది పిక్‌నిక్‌కు వెళ్ళలేకపోయినట్టు పలువురు ప్రభాతవార్తకు తెలిపారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో పార్టీ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గోనే అవకాశాలు లేకుండా పోయినట్టు పలువురు చెబుతున్నారు. అప్పటికప్పుడు సమాచారం తెలిసినప్పటికీ పిక్‌నిక్‌కు వెళ్లలేకపోయినట్టు పలువురు కార్యకర్తలు చెబుతున్నారు. ఏది ఏమైనా రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎన్నికల పిక్‌నిక్‌ల్లో సందడి చేశారు.

## సంగీత లోకంలో విహరింపచేసిన ప్రవాసాంధ్ర గాన గంధర్వ సంగీత మణిహారం

జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త





ప్రవాసాంధ్ర గాయని మణిశాస్త్రి, ప్రముఖ సీనియర్ గాయనీ గాయకులు చంద్రతేజ, వినోద్‌బాబు, శేషుకుమారి అరుదైన కలయికలో విశాఖనగరానికి ప్రత్యేక సంగీత సినీ సంగీత కార్యక్రమం డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఈ సంగీత కార్యక్రమం జరిగింది. రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ గంగాధర్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ వేమలి త్రినాధరావు, అంజుశ్రీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఆద్యంతం సంగీత ప్రియులను అలరించింది. ప్రవాసాంధ్రా తెలుగు పాటకు, సినీ, శాస్త్రీయ సంగీతానికి విశ్వప్రాచుర్యాన్ని కల్పిస్తున్న మణిశాస్త్రి ఆంతర్జాతీయ పర్యటనలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో పలుసంగీత కార క్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా విశాఖపట్నంలో అమర గాయకుడు ఘంటసాల, గంధర్వగాయకుడు బాలసుబ్రహ్మణ్యం స్మారకంగా ప్రత్యేక సంగీత విభావరిని సమర్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు, స్టార్‌మేకర్ ఎల్.సత్యానంద్, లీడర్ పత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి అతిధులుగా పాల్గొని వారి సందేశాలను వినిపించారు. ముఖ్య అతిధి ఇన్‌కంటాక్స్ డిప్యూటీ కమిషనర్ జి.కృష్ణారావు డాక్టర్ అలాగే, తెలుగు రాష్ట్రాల్లో సినీ సంగీత రంగంలో పాడుతా తీయగా, స్వరాభిషేకంవంటి స్టేజ్, టివి రియాల్టీ షోల ద్వారా ప్రాచుర్యం పొందిన సీనియర్ గాయకులు చంద్రతేజ, వినోద్‌బాబు, ద్వయం తొలిసరిగా విశాఖవేదికపై పూర్తిస్థాయి కచేరీలో పాల్గొని అలరించారు. గానగంధర్వ గాయకులు పాడిన అలనాటి, నిన్నటి, మేటి సినీ గీతాల సంగమంగా ప్రియులకు ఒ ప్రత్యేక అనుభూతిని కల్గించింది. ఈ కార్యక్రమంలో అనేకమంది సంగీత ప్రియులు హాజరై సంగీత లోకంలో విహరించారు.

## 98వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా ఇక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 440 మంది హాజరు కాగా 410 మందికి కంటిచూపు పరీక్షించారు. ఇందులో పది మంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ చికిత్సలతో పాటుగా 308కి ఉచిత అద్దాలను అందించి మిగతా 120 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 19 మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించు కోవల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలిన వారికి 99వ శిబిరానికి టోకెన్లను ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో వచ్చిన వారికి మజ్జిగ, ఫలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ, ఇండియా పార్టనర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ 'బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం' ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




## వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు

### తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త



తెలుగేదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటీతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఇద్దరి కలయిక వల్ల రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు తెర పడుతుందన్నారు. రాష్ట్రం తిరిగి పుంజుకోవాలంటే కేవలం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేక ప్రజలు అసహనంతో ఉన్నారని, అవకాశం కోసం ఎదురు చేస్తున్నారన్నారు. దొరికిన చోటల్లా అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని మండిపడ్డారు. నేటి వరకూ ఉద్యోగులకు, పెన్షనర్లకూ పూర్తిగా జీతాలు చెల్లించలేదన్నారు. పరిపాలన చేతకాక మూడు రాజధానులంటూ ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారని విమర్శించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి కూల్చివేతలే లక్ష్యంగా పాలిస్తున్నారన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని విపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, కోర్టులు ఎన్ని మొట్టికాయలు వేసినా సిగ్గు లేదన్నారు. ప్రతిపక్షాలను అణగ దొక్కాలని జీవో నెం.1 ప్రవేశ పెట్టడం నీతిమాలిన చర్య అని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల కలయికతో రాష్ట్రానికి మంచి రోజులొచ్చినట్టేనని నజీర్ అన్నారు.

## గురుకులంలో ఘర్షణ

- పదో తరగతి విద్యార్థిపై దాడికి పాల్పడిన ఇంటర్ విద్యార్థులు
- పరుగులు తీసిన తోటి విద్యార్థులు
- పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన
- దాడికి పాల్పడిన విద్యార్థులను అదుపులో తీసుకున్న పోలీసులు

ఆరిలోవ, జనవరి 8, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులు తప్పుడు దారిలో నడుస్తూ చెడు వ్యసనాలు అలవరుచుకొని ఒకరిపై ఒకరు దాడి పాల్పడుతున్నారని శ్రీకృష్ణాపురం అంబేద్కర్ గురుకులం (బాలురు)లో విద్యార్థుల తల్లిదండ్రులు అందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే శ్రీకృష్ణాపురం అంబేద్కర్ గురుకులంలో ఆదివారం విద్యార్థులు గందరగోళం సృష్టించారు. భోజనశాలలో విద్యార్థులు మధ్య చిన్నపాటి తగదా చినుకు చినుకుగా మారి చివరికి పోలీసుస్టేషన్ వరకు చేరింది. పదో తరగతి చదువుతున్న విద్యార్థికి ఇంటర్ రెండోవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మధ్య మాట మాట పెరిగి తగదాకు దారితీసింది. పదో తరగతి విద్యార్థికి వెంటాడి వెంటాడి మరీ పిడి గుద్దులతో ఇంటర్ విద్యార్థులు చితకబాదారు. చివరికి ఆ విద్యార్థి గురుకులం భారీ గోడ దూకి ఇంటికి వెళ్ళే ప్రయత్నం చేశాడు. పోలీసులకు సమాచారం అందడంతో దాడికి పాల్పడిన ఆరుగురు విద్యార్థులకు అదుపులో తీసుకున్నారు.

**ఇంత జరుగుతున్న గురుకులం సిబ్బంది లేకపోవడం ఆశ్చర్యం.**



పాఠశాల భోజనశాలలో విద్యార్థులు మధ్య జరిగి ఘర్షణలో పదో తరగతి విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి.

ఇంత ఘర్షణ జరుగుతున్న పాఠశాల ప్రధానోప్యాయులు గాని, ఉపాధ్యాయులు గాని లేక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండోవ ఆదివారం కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తమ తమ పిల్లలను కలిసేందుకు విచ్చేసిన సమయంలో ఈ తగదా చూసి తమ పిల్లలను ఇంటికి తీసుకువెళ్ళిపోతామని పాఠశాల ప్రధానోపాద్యాయుల ఆఫీసు వద్ద అందోళన చేశారు.



**పాఠశాలలో యద్ధేచ్ఛగా గంజాయి...**

పాఠశాలలో యద్ధేచ్చగా గంజాయి సాగుతుందని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. గత మూడు నెలలు క్రిందట తొమ్మిదోవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి గంజాయి సేవించి హాల్‌చల్ చేయడంతో విషయం తెలుసుకున్న ప్రధానోపాద్యాయులు ఫ్లోరెన్స్ ఆ విద్యార్థికి టీసీ ఇచ్చి గురుకులం నుండి పంపించినట్లు సమాచారం. గురుకులంలో సిబ్బంది లోటు, సెక్యూరిటీ కోరత కారణంగా బయట వ్యక్తులు లోపలికి ప్రవేశించి విద్యార్థులతో స్నేహం చేసి చెడు మార్గంలోకి తీసుకువెళ్తున్నారని సిబ్బంది ఆరోపిస్తున్నారు.

## మాకు రక్షణ కల్పించండి - విధులకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోండి

### పంచాయితీ కార్యదర్శులు డిమాండ్

నక్కపల్లి, జనవరి 8,ప్రభాతవార్త



బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న పంచాయితీరాజ్ ఉద్యోగుల పట్ల గ్రామాల్లో కొంతమంది ఆటంకం కలిగిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలుతీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి ఎస్.ఐను కోరారు. శుక్రవారం రాజయ్యపేటలో జరిగిన గ్రామ సభలో గ్రామానికి చెందిన పిక్కి స్వామి, కోటి, మైలపల్లి ప్రసాద్ దౌర్జన్యానికి పాల్పడ్డారని, ప్రభుత్వ ఉదో యగులపై దాడిచేయడానికి ప్రయత్నించారని ఈవిధంగా గ్రామాల్లో ఏవిధంగా పనిచేయగలుగుతామని, రక్షణ లేకుండా పోతుందని, భయబ్రాంతులకు గురిచేస్తున్నారని, ఒక్క రాజయ్యపేట సంఘటనే కాదు, కొన్ని గ్రామాల్లో ఇటువంటి పరిణామాలు చోటుచేసుకుండా రక్షణ కల్పించాలని సొసైటీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రజలకు చేరవేయుటలో ఉదో యగులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని, రాజయ్యపేట గ్రామంలో ఈ ముగ్గురు వ్యక్తులు అమానుషంగా వ్యవహరిస్తున్నారని వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్.ఐను కోరారు. ఈ విధంగా పంచాయితీ కార్యదర్శుల పట్ల, ఉదో యగుల పట్ల అమరా ్యదగా వ్యవహరిస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఎండిఓ ద్వారా ఎస్.ఐను కలసిన వారిలో జిల్లా నాయకులు మజ్జిశ్రీను, పి.వి.పి.రాజశేఖర్, నర్సింహారావు, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## రీజనల్ జాయింట్ డైరెక్టర్‌కు సన్మానం



పీఎం.పాలెం, జనవరి 8 ప్రభాతవార్త

విద్యాశాఖ ఆరు జిల్లాల రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎం. జ్యోతి కుమారిని ఆదివారం పిఆర్‌టీయు 102 జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్, సీనియర్ నాయకులు శివప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా అభినందనలు తెలిపి సన్మానించారు. పలు ఉపాధ్యాయ సమస్యలు ఆమె దృష్టికి తేగా సానుకూలంగా స్పందించడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ తెలిపారు.

## గిరిజన మత్స్యకారులంటే వైసిపి ప్రభుత్వానికి చిన్న చూపు

### ఈ ప్రభుత్వం మత్స్యకారులకు ఏమి చేశారో చెప్పాలి : దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, జనవరి 8 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో గల పెదపేట గ్రామంలో సముద్రంలో చేపలవేటకు వెళ్లిన మత్స్య కారులతో సమావేశంలో పాల్గొన్న దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన మత్స్యకారులకు వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదనీ మైదనప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలు గా ఆదుకుంటుందని గిరిజన ప్రాంతంలో ఉన్న మత్స్యకారులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తు ందని మత్స్య కారులు రూ.10వేలు ఆర్థిక సహాయం చేస్తున్నామని ఆర్భాటం చేస్తుందని కానీ ఇప్పటివరకు ఏ గిరిజన మత్స్యకారులకు అందలేదని అనేక సార్లు వలలు బోట్లు లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇంకోపక్క మత్స్యకారులకు 60శాతం రాయితీ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతుందని ఏ రాయితీ ఇస్తు న్నారో అర్థం కావటం లేదని ఇప్పటికైన ప్రభుత్వంలో చలనం రావాలని, లేకపోతే గిరిజన మత్స్య కారుల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చవిటియ గోపాలం, గిరిజన మత్స్య కరులు వార్డు మెంబర్ రామకృష్ణ, లక్ష్మణ్, సోన్ను, మొంగు, ధనపతి, దొబ్లు, రామస్వామి, ననిబాబు, ఉర్థోబ్, బొంజుబాబు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ కళాశాలలో అంధ విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌ల పంపిణీ



మాధవధార, జనవరి 8 ప్రభాతవార్త

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం అంధ విద్యార్థులకు లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సారథి వెల్ఫేర్ అసోసియేషన్, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం అంధ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో ఒక లక్ష ఇరవై వేల రూపాయలు విలువ చేసే ట్రావెల్, స్కూల్ బ్యాగులను సత్య విద్యాసంస్థలు, ధీర ఫౌండేషన్ వారు కలసి ఉచితంగా పంపిణీ చేశారు. సత్య కళాశాలలో ఆర్గనైజర్స్‌కు ఈ బ్యాగులను అందజేశారు. ఈ ఆర్గనైజేషన్ వారు సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావుకు ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.బొత్స సందీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేసి సమాజానికి సేవ చేయాలని ఈ ఆర్గనైజేషన్ వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, సారథి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రదీప్ పాల్గొన్నారు.

### ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్ న్యూ కేబినెట్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా

## ఉప్పలపాటి శుభ ప్రమాణ స్వీకారోత్సవ సభ

విశాఖపట్నం,జనవరి 8 ప్రభాతవార్త



వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 న్యూ కేబినెట్-2023 డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఉప్పలపాటి శుభ ప్రమాణ స్వీకారోత్సవ సభ ఆద్యంతం అత్యంత ఆహ్లాదంగా జరిగింది. నగరంలోని ఎంవిపి కాలనీలోగల ఐఐఎం ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఈ సభలో వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.ఎస్.పి.రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ 1987సం.లో స్వర్గీయ సుంకర ఆల్వార్ దాస్ నడవండి- నడిపించండి నినాదంతో స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశవిదేశాల్లో రెండు లక్షలకుపైగా సభ్యులతో 1350 శాఖలుగా విస్తరించిందని పేర్కొన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -101 న్యూ కేబినెట్-2023 గవర్నర్‌గా డబ్ల్యుఆర్ ఉప్పలపాటి శుభ, కార్యదర్శిగా డబ్ల్యుఆర్ సిహెచ్.జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా డబ్ల్యుఆర్ ఎం.జయ, కోశాధికారిగా డబ్ల్యుఆర్ పి.మహలక్ష్మి, బులెటన్ ఎడిటర్‌గా డబ్ల్యుఆర్ సిహెచ్. పద్మావతి తదితర క్యాబినెట్ టీంతో ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ వేడుకలలో ఇమీడియట్ పాస్ట్ గవర్నర్ డబ్ల్యుఆర్ డా.నందూరి రామకృష్ణ, వాకర్స్ పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వాకర్ ఏఎస్ఎన్ ప్రసాద్, వెంకటరావు, ఇంటర్నేషనల్ కార్యదర్శి డబ్ల్యుఆర్ కె.ద్వారకానాథ్, సెక్రటరీ జనరల్ డబ్ల్యుఆర్ ఎస్.ఐజాక్, సెక్రటరీ జనరల్ డబ్ల్యుఆర్ ఆర్. సత్యనాదం ఏరియా వైస్ ప్రెసిడెంట్ డబ్ల్యుఆర్ డిడి నాయుడు ఆర్‌సి ఫైవ్ డబ్ల్యుఆర్‌వి లక్ష్మిరెడ్డి, గవర్నర్ ఎలక్ట్ డబ్ల్యుఆర్ టి.రంగారావు, అలాగే మూడు వందలకు పైగా వివిధ వాకర్స్7 క్లబ్స్ ప్రతినిధులు పాల్గొని సభను విజయవంతం చేశారు. డిస్ట్రిక్ట్ 101-2023 డైరెక్టరీని వాకర్స్ క్యాలెండర్‌ని డా.విజయరవీంద్ర, శుభ, సిహెచ్.శ్రీనివాసరాజు, వాకర్స్ ప్రతినిధులు ఆవిష్కరించారు.

## శ్రీ మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పాడేరు సబ్ కలెక్టర్



హుకుంపేట, జనవరి 8 ప్రభాతవార్త

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మత్స్యలింగేశ్వర స్వామిని ఆదివారం పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి నిత్య దీపారాధన చేయడానికి కంచుతో చేసిన సామాగ్రిని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా హుకుంపేట తహశీల్దార్ రాజ్యలక్ష్మికి, సబ్ కలెక్టర్ అభిషేక్ వారిని కమిటీ సభ్యులు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంగారావు విఆర్‌ఓ రెడ్డి సూర్య ప్రకాష్ సర్పంచ్ సోమిలి శాంతకుమారి ఆలయ కమిటీ సభ్యులు మత్స్య కొండబాబు మఠం సింహాచలం నాయుడు అప్పారావు రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రికను విడుదల చేసిన జనసేన నాయకులు

భీమునిపట్నం, జనవరి 8, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహనీయులు స్వామీ వివేకానంద జయంతి, యువకుల దినోత్సవం రోజున నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు భీమిలి నియోజకవర్గ ప్రజలకు, యువకులకు పిలుపునిస్తూ భీమిలి నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నరివి రాజు, రామోజీ సతీష్, గుడివాడ కిరణ్, పుప్పాల స్వరాజ్, మామిడి వీర స్వామి, లోవరాజు, జన సైనికులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భీమునిపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

భీమిలి మండలం, టి.నగరపాలెం పంచాయితీ, అంబేద్కర్ ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో టీటీడీ వారి ఆర్థిక సహాయంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించుటకు ఆదివారం భూమి పూజ కార్యక్రమం తిరు మల తిరుపతి అర్చకులు, జడ్పీటిసి గాడు వెంకటప్పడు, గ్రామ సర్పంచ్ చాయ గౌతమి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పోట్నూరు రాము, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు తమ్మిన వెంకటరమణ పాత్రుడు, ఎంపీటీసీ సభ్యులు పిల్లా నీలిమ సన్యాసిరావు, సీనియర్ నాయకులు తమ్మిన కనుక సింహం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించారు.



మార్పు బాలకృష్ణమ్మ 10వ వర్థంతి సందర్భంగా వైఎస్సార్ ప్రెస్ క్లబ్, కడపలో మాట్లాడుతున్న సీనియర్ ఏపీటీఎఫ్ కామ్రేడ్, ఐఫియా కౌన్సిల్ సభ్యులు, విశాఖ జిల్లా ఏపీటిఎఫ్ గౌరవాధ్యక్షులు ఏఎస్ నాయుడు (మాధవధార, ప్రభాతవార్త)

## నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నర్సీపట్నం జనవరి 8 ప్రభాతవార్త



నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వికలాంగులకు 5 వీల్ చైర్లు, ఉన్నత పాఠశాల విద్యార్థినులకు 28 సైకిళ్ళు, స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు 26 కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా రోటరీ క్లబ్‌కు బిల్డింగ్ విరాళంగా అందజేసిన దండే టి.లక్ష్మణ్‌మూర్తిని వారి కుమా రులను సత్కరించారు. ఈనెల 26న వాసవి కళ్యాణ మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్లడ్ క్యాంప్ ఛైర్మన్ జలుమూరి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సుతాపల్లి అప్పలరాజు, సెక్రటరీ జంపన నాగేంద్ర రాజు, ట్రెజరర్ గ్రంధి ఫణి, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ సుతాపల్లి శ్రీకాంత్, అసిస్టెంట్ గవర్నర్ ఎలెక్ట్ పచ్చిగోళ్ళ నారాయణ రావు, ఇతర సభ్యులు పాల్గొని వారు చేసిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు.

## పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వైకాపా

### తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు



చింతపల్లి జనవరి 8 ప్రభాతవార్త

నవరత్నాలంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ధరలను పెంచి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని తెదేపా మండల నాయకులు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మండలంలోని చౌడుపల్లి పంచాయితీ సామర వీధి, పశువుల బంధ, గురుగూడెం తదితర గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పంచాయితీ అధ్యక్షుడు గొల్లోరి మంగు, ఆనంద్, అప్పారావు, రామకృష్ణ, చిన్న కాసింవల్లి ఐటీడీపీ నాయకుడు గోవర్ధన్, బూత్ కన్వీనర్ మధు, శివకుమార్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేవారికి లైసెన్స్ తప్పనిసరి



చింతపల్లి జనవరి 8 ప్రభాతవార్త

వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని చింతపల్లి సీఐ రమేష్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం చింతపల్లి పాత బస్టాండ్ ప్రాంతంలో లైసెన్సులు లేకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వ్యక్తుల నుండి వాహనాలు స్వాధీనం చేసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సులు విధిగా ఉండాలని సెకండ్ హ్యాండ్ మోటార్ వాహనాలను కొన్నవారు ఆ వాహనాలను వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకుంటే ఇబ్బంది పడతారని సిఐ సూచించారు. ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై ప్రయాణించినట్లైతే నేరమని వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. త్వరలో గిరిజన యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడానికి చింతపల్లిలో లైసెన్స్ మేళా ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని చింతపల్లి సీఐ రమేష్ చెప్పారు. అదనపు ఎస్సై ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు అందజేత

భీమునిపట్నం, జనవరి 8, ప్రభాతవార్త



ఇటీవల చిట్టివలస ప్రాంతంలో జీవిఎంసీ వాహనంతో ప్రమాదానికి గురై మరణించిన భవిరిశెట్టి రాంబాబు కుటుంబానికి నిత్యావసర వస్తువులు అసరమని ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు తెలియజేయగా దాతల సహకారంతో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ, వుయ్ కేర్ యు తరుపున ఒక రైస్ బ్యాగు ఏర్పాటు చేయడం జరిగింది. వెంపాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వారు కుటుంబ సభ్యులకు ఏ అవసరం వచ్చినా ఇంటికి పెద్ద దిక్కుగా ప్రతీ విషయంలో తన సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు.



## కాటికాపరికి ఆర్థిక సహాయం

భీమునిపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు చిట్టివలస, కొత్తపేట స్మశనవాటిక కాటికాపరి రాంబాబు యాక్సిడెంట్ వల్ల చనిపోవడంతో వారి కుటుంబానికి ఆదివారం రు.5000 ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.

## సర్వీస్ రోడ్‌లో భారీ వాహనాలు ఆపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు

భీమునిపట్నం, జనవరి 8, ప్రభాతవార్త



తగరపువలస కనకదుర్గ గుడి దగ్గర, ఆటో మొబైల్ షేడ్ దగ్గర భారీ లారీలు రోడ్డు పక్కన ఆపివేయడం వల్ల ప్రతీ రోజూ ట్రాఫిక్ జామ్ అవుతోందని డ్యూటీలుకి, కాలేజీ, స్కూల్‌కి, తదితర పనుల నిమిత్తం వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారని, బైపాస్ నుండి సంగివలస వరకు ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేస్తున్నందున నేషనల్ హైవే అధికారులు, పోలిస్ సిబ్బంది ఈ సమస్యను పరిష్కారం చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఈ సర్వీస్ రోడ్డుపై భారీ వాహనాలను నిలిపివేయకుండా రోడ్డు ప్రక్కన ఐరన్ గ్రిల్‌ను ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## స్కూళ్లకు ఫ్యాన్లు వితరణ

భీమునిపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయితీలో హెచ్ఎన్ఎస్ అధినేత కెఎస్ఎన్ మూర్తి (శ్యామ్) తన సంస్థ నుండి ఈశ్వర్‌కుమార్ అధ్యక్షతన విలేకరులకు స్లేట్ బాక్స్, డైరీ, పెన్, ఇవ్వడం జరిగినది. హెచ్ఎన్ఎస్ ఫౌండేషన్ అధినేత శ్యామ్ మాట్లాడుతూ గతంలో కొన్ని స్కూళ్లకు, సచివాలయాలకు తన వంతు ఫ్యాన్లు, కుర్చీలు, లైట్లు ఇవ్వడం జరిగిందని, నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక సోదరులకు ఏమిచ్చినా తక్కువేనని త్వరలో వీళ్ళకు రగ్గులు, చలి కోట్లు తమ సంస్థ నుంచి ఇస్తానని అన్నారు.

## ఆకట్టుకున్న విజ్ఞాన విహార విన్యాసాలు

ఆనందపురం జనవరి 8 ప్రభాతవార్త



ఆనందపురం మండలం గుడిలోవ విజ్ఞాన్ విహార్ పాఠశాల 43వ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన మోటార్ సైకిల్ విన్యాసాలు, ఫైర్ జంపింగ్, ట్యూబ్ లైట్లు, పిరమిడ్స్ విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. వార్షికోత్సవ సభలో నోవస్ కనస్ట్రక్షన్ మేనేజింగ్ పార్టనర్ ధర్మేంద్ర వరదా, విజయనగరం డీఆర్వో ఎం.గణపతిరావు, వ్యాపారవేత్త జి.సుభాష్ చంద్రబోస్, విద్యావేత్త ఏ.వేణుగోపాలనాయుడు, పాఠశాల ప్రిన్సిపల్, పీవీ నారాయణరావు, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయండి



ఆనందపురం జనవరి 8 ప్రభాతవార్త

12న రణస్థలంలో జరగబోయే యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వెల్లంకి గ్రామంలో భీమిలి నియోజకవర్గం స్థాయి సమావేశం ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆనందపురం, పద్మనాభం, భీమిలి వార్డుల జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దొంగ జీవోలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. భీమిలి ఇన్‌చార్జ్ సందీప్ మాట్లాడుతూ జనవరి 12 సభను భీమిలి నియోజకవర్గ నాయకులు సైనికులు వీర మహిళలు అందరూ భారీ ఎత్తున తరలిరావాలన్నారు. జనసేన నాయకులు శాకరి శ్రీనుబాబు, కృష్ణయ్య, పరిమి భువనేశ్వరి, తమ్మిన అప్పలరాజు మజ్జి శ్రీను, తాడివాడ శివరామకృష్ణ, మీసాల నాగేశ్వరరావు, బాలు చందల అప్పలరాజు, కుప్ప రామలక్ష్మి, దుక్క వెంకటరావు, డా.పి.సన్యాసిరావు, బాలు, నాని, బి.గోవింద్, సురేష్ , బంగారు నాయుడు, ఆల్తి రాజు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగపు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణిని విశాఖలోని ఆమె ఇంటి వద్ద కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న నక్కపల్లి చెందిన మాజీ సర్పంచ్ తుమ్మ కల్పన, ఎల్లేటి సత్యనారాయణ దంపతులు దృశ్యం. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## పెన్షన్ అందజేస్తున్న సర్పంచ్ రంపచోడవరం



రంపచోడవరం, జనవరి 8ప్రభాతవార్త

రంపచోడవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవానికి పెన్షన్ అందుతుందని వివిధ రకాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి.కన్నబాబు వార్డు మెంబర్ లక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో చిల్డ్రన్ క్లబ్

నక్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త



విద్యార్థి దశ పుస్తక పఠనం ఒక వరం లాంటిదని ఉపాధ్యాయులు సి.హెచ్.సతీష్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయం గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం చిల్డ్రన్ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ చిల్డ్రన్ క్లబ్ విద్యార్థులు నీతి కథలు పుస్తకాలు చదివించారు. విద్యార్థులు కథలు చూడకుండా చెప్పించడం ఉపాధ్యాయులు సతీష్ పర్యవేక్షించారు. వివిధ పాఠశాలల నుండి 28మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎ.అప్పలరాజు, ఎన్విరాన్‌మెంటల్ సెక్రెటరీ డి.నూకరాజు, ఉపాధ్యాయులు సిహెచ్.సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాఢ వీధుల్లో దేవ దేవుడు... లక్కగరుడ వాహనంపై శ్రీవారి దర్శనం



నక్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ఆది వారం ఉదయం లక్క గరుడ వాహనంపై దేవ దేవుడి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ముం దుగా ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున కొండపై ఉన్న స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు కృష్ణమాచార్యులు పంచామృత అభిషేకం చేసి పుష్పాలంకరణ చేశారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామికి ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, నల్లాన్ చక్రవర్తులు శ్రీనివాసాచార్యులు నిత్యపూజలు, హోమాలు చేసి ధూపదీప నైవేద్య, నిరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. అనంతరం లక్క గరుడ వాహనంపై అలివేలు మంగా, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను, చిన్నపల్లకిపై గోదాదేవి అమ్మ వారి ఉత్సవ మూర్తిని అలంకరించి తిరువీధి సేవ నేత్రపర్వంగా సాగింది. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఇందులో ఆలయ సిబ్బంది నవీన్, సందీప్, రమణ, గురు భవానీ దవరసింగి రాంబాబు, శ్రీవారి సేవకులు సిద్దాబత్తుల కృష్ణ, మీగడ ఈశ్వరరావు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు డీవీఎస్ రావు, నరిశే హరిబాబు, బద్ది హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవానీ పీఠాన్ని దర్శించుకున్న లోవ దేవస్థానం ధర్మకర్త

నక్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక దుర్గా భవానీ పీఠాన్ని ఆదివారం కాకినాడ జిల్లా తలుపులమ్మతల్లి దేవస్థానం ధర్మకర్త వంగలపూడి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. గురు భవానీ రాంబాబు ఆయన్ని శేషవస్త్రంతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి రుద్రాక్షలు అందజేశారు. ఈ పీఠాన్ని సందర్శించుకోవడం పట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. ఇందులో శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, డీవీఎస్ రావు, లోవ తదితరులు పాల్గొన్నారు.



## యోగా టీచర్‌కు ఘన సత్కారం

నక్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం యోగా టీచర్ దవరసింగి రాంబాబును ఘనంగా సత్కరించారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి పలు ఆసనాలు, ప్రాణయామంపై శిక్షణ ఇచ్చిన యోగా టీచర్ రాంబాబును ప్రిన్సిపాల్ కె.శైలజ, ఎన్ఎస్ఎస్ పీవో వి.అప్పారావు, అధ్యాపకులు భీమసేన, చంద్రశేఖర్ జ్ఞాపికను బహూకరించి సన్మానించారు. యోగాసనాలవల్ల ఉపయోగాలను రాంబాబు వివరించారు.

## ఘనంగా గ్రామ సేవ

నక్కపల్లి, జనవరి 8 ప్రభాతవార్త



సత్య సాయి భజన మండలి (నక్కపల్లి) ఆధ్వర్యంలో మండలంలోని ఉప్మాక శివారు సారిపల్లి వారిపాలెంలో గ్రామ సేవ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చిన్నారులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సత్య సాయి భజన మండలి కన్వీనర్ కక్కిరాల సురేష్, కొత్త భగవాన్, విశ్వేశ్వరరావు, కొత్త రాము, గౌర్నాయుడు, అప్పలనాయుడు, కృష్ణలు ఉన్నారు.

## రణస్థలం యువశక్తిని విజయవంతం చేయండి



చోడవరం జనవరి 8 ప్రభాతవార్త

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వ హించబోయే యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన ప్రచారకర్త చింత సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఆది వారం బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో జనసేన సన్నాహక సమావేశాన్ని చోడవరం నియోజవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు అధ్యక్షతన ఈ సమావేశానికి నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ప్రచారకర్తగా పార్టీచే నియమించబడిన చింత సురేష్ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువశక్తి సభ ప్రాముఖ్యత గూర్చి తెలియజేస్తూ నియోజవర్గం నుండి అన్ని గ్రామాల నుండి యువశక్తి కార్యక్రమమునకు వెళ్ళుటకు గాను చేస్తున్న ఏర్పాట్లు గురించి తెలియజేయడమైనది. పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ పార్టీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున జనసైనికులు తరలి రావాలని కోరారు.

## శ్రీరామ ఏక మంత్రంపై దస్తూరి పోటీలు



మాడుగుల జనవరి 8 ప్రభాతవార్త

ధనుర్మాసంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం మాడుగుల సీతారామ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో విద్యార్థులకు శ్రీరామ ఏక మంత్రంపై దస్తూరి పోటీలు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ దస్తూరిపై ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమం నిర్వాహక ప్రతినిధులు పుట్టా బలరామ్, కొప్పోజి శ్రీను మాస్టర్, సిరిపిల్లి సూర్యనారాయణ మాస్టారు ఆధ్వర్యంలో జరిగింది.



పాయకరావుపేటలో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి వచ్చిన టిటిడి చైర్మన్, రీజియన్ ఇన్‌చార్జ్ వైవి సుబ్బారెడ్డి, ఎంపీ డా.భీశెట్టి సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీలకు ఘనంగా స్వాగతం పలికిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావులతోపాటు పలువురు పార్టీ నాయకులను దృశ్యం (పాయకరావుపేట, ప్రభాతవార్త)

# గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం ఆగడాలు ఆపాలి

## -కంచరపాలెం మార్కెట్ మూసివేతపై వ్యాపారస్తుల ఆగ్రహం - వ్యాపారాలు చేయనివ్వకపోతే ఆందోళన ఉధృతం

జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త



దశాబ్దాల కాలంగా ఇక్కడే కూరగాయలు చేపలు అమ్ముకుంటున్న తమపై గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం నాయకులు కక్ష కట్టి మార్కెట్‌ను ఖాళీ చేస్పేయత్నంచేయడం దుర్మార్గమని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేసారు. శనివారం రాత్రి మార్కెట్‌కు తాళాలు వేసి వ్యాపారాలుజరగకుండా ఇసక అడ్డుగా వేయడంతో చిరు వ్యాపారులూందోళనకుదిగారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఏ సంబంధం లేని గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘానికి 70 ఏళ్ళుగా హద్దులు,కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. కంచరపాలెంమెట్టుపై స్థలాన్ని ఆక్రమించిన గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం వ్యాపారస్తులపై దశాబ్దాల కాలంగా దోచుకోవడమే కాకుండా, ఈ స్థలంలో భారీ భవనాన్ని నిర్మించి తమనే తరిమయోయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. కరెంటు బిల్లులు లేట్ అయినరోజువారి డబ్బులుకట్టకపోయినా వారిపైరంగస్థలం ఆంక్షలు విధించి తమను పలు ఇబ్బందులకు గురిచేసే వారని ఆవేదనను వ్యక్తం చేసారు.భవనం పూర్తయిన నాటి నుండి వ్యాపారస్తలను ఇక్కడ నుండి తరిమికొట్టాలని సతవిధాలుగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.దీనిపై ఆర్డిఒ, కలెక్టర్లను ఆశ్రయించామన్నారు. కోర్టులో స్టే ఆర్డర్ ఉన్నప్పటికి నిర్మాణాలు ఆపకుండా తమ వ్యాపారం అడ్డుకుని తమ పొట్టకొట్టడం అన్యాయం అన్నారు సెల్లార్లో వ్యాపారాలు ఏ విధగా అయినా ఆపాలని రాజకీయ అండతో రెండేళ్ళుగా తమ వ్యాపారాలు సాగనివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు.ఆదివారం మార్కెట్ నిలిచిపోవడంతో ఇక్కడ ఉన్న 142 దుకాణాల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.మార్కెట్‌కు తాళాలు వేసి అడ్డుగా ఇసుక వేయడంతో ఎన్నో వేల రూపాయలు ఖర్చుచేసి అమ్మకానికి తెచ్చిన చేపలు, మాంసం, కాయగూరలుఅన్నినష్టపోయామన్నారు. తమ స్థలంలో వ్యాపారాలు చేయనివ్వకపోతే ఇకపై సహించేది లేదని, తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న డిసిప్పి ఆనందరెడ్డి, ఎసిపి నరసింహమూర్తి,సిఐ, ఎస్ఐలు ఇరువర్గాలతో చర్చించారు.

# పండగ 'సంత'..నిండెను 'మనసంతా'

## పోటెత్తిన కొనుగోలుదారులు.. రూ.వేలల్లో వ్యాపారం

కొయ్యూరు, జనవరి 8, ప్రభాతవార్త



ఆదివారం మండలకేంద్రమైన రాజేంద్ర పాలెంలో జరిగిన పండగ'వారపుసంత' కొనుగోలుదారులతో క్కికిరిసిపోయింది. సంక్రాంతిపండగ నేపథ్యంలో కొనుగోలు దారులు సంతకు పోటెత్తారు. దీనితో రూ.ఒక్కరోజులో వేలల్లో వ్యాపారంసాగి ఉంటుందని అంచనా. సాధారణంగా మండల



కేంద్రమైన రాజేంద్రపాలెం వారపుసంతపైనే మండలకేంద్రంతోపాటు చుట్టుప్రక్కల సుమారు 200 గ్రామాల ప్రజలు నిత్యావసరసరుకుల కొనుగోలుకై ఆధారపడుతూ ఉంటారు. ఇక సంక్రాంతి పండగ నేపథ్యంలో బట్టలు, పిండివంటల సామాగ్రికై మరికొన్ని విక్రయాలు పెరగడంతో ఆదివారం వారపుసంత కొనుగోలుదారులతో కిటకిటలాడింది. సామాగ్రి కొనుగోలుచేయడానికి కొనుగోలుదారులు వస్తే, పండగవారపుసంతను తిలకించడానికి మరికొంతమంది రావడంతో వారపుసంత కళకళలాడింది. మొత్తంమీద ఈ వారపుసంతతో సంక్రాంతిపండగ సందడి మొదలైనట్టయింది.

# 'గడప గడప' దేవుడెరుగు..నీ 'గడప' నువ్వెరుగు

## వైసిపి నేతల తీరుపై ఆదివాసీ జెఎసినేత మొట్టడం రాజుబాబు ఎద్దేవా



కొయ్యూరు, జనవరి 8, ప్రభాతవార్త

కడపరెడ్డి కోసం గడపగడపకూ తిరుగుతున్న ఏజన్సీలోని వైసిపిఆదివాసీనేతలు, ముందు మీ గడపసంగతి తెలుసుకోవాలంటూ'ఆదివాసీజెఎసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్టడంరాజుబాబు ఒకప్రకటనలో ఎద్దేవాచేసారు. భవిష్యత్‌లో ఆదివాసీల అధికారాన్ని బోయవాల్మీకిలు తన్నుకుపోతారన్నారు. ఇప్పటికే పాడేరు ఏజన్సీలో ఒక ఎంపిపి, ఒక జెడ్పీటిసి, పలుసర్పంచ్,ఎంపిటిసి పదవులను భోగస్‌గిరిజనులు అనుభవిస్తున్నారన్నారని ఆయన విమర్శించారు. అచ్చమైన గిరిజనులైన ఎంపి,ఎమ్మెల్యేలు వారికి వంతపాడుతున్నారన్నారు. బోయ,వాల్మీకిలను ఎస్టీజాబితాలో కలిపితే భవిష్యత్‌లోఎంపి,ఎమ్మెల్యేపదవులు కూడా వారే తన్నుకుపోతారని జోస్యంచెప్పారు. బోయవాల్మీకిలు రాయలసీమప్రాంతంలో ఉన్నారని, ఈ ప్రాంతంలోలేరంటూ కళ్లుండి చూడలేని, బుర్రుండి ఆలోచించలేని కొంతమంది రాజకీయనేతలు వాదిస్తున్నారన్నారు. ఎస్టీకమిషన్‌చైర్మన్ కుంభారవిబాబు గుంటూరుప్రాంతానికి చెందిన గిరిజనుడు, కానీ 2004లో ఎస్టీరిజర్వుడైన ఎస్.కోట నియోజకవర్గంనుండి గెలిచారన్నారు. అతనిని గెలిపించింది కూడా స్థానిక ఆదివాసీలేనని, అలాగే బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో కలిపితే భవిష్యత్‌లో జరిగేది ఇదేనన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న ఎంపి,ఎమ్మెల్యేలు ఇప్పటికైనా కళ్లుతెరవాలని, లేదంటే భవిష్యత్‌లో ఆదివాసీద్రోహులుగా మిగిలిపోతారని ఆదివాసీజెఎసినేత మొట్టడంరాజుబాబు హితవుపలికారు. ఎంపి,ఎమ్మెల్యేలు భోగస్‌గిరిజనులను చంకనేసుకుని తిరగడంతో ఆదివాసీలు అసహ్యించుకుంటున్నారని, ఇప్పటికైనా మారకపోతే ప్రజలే మార్చడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం



జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త

సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ సిఐ తండ్రి స్వర్గీయ సయ్యద్ మీర్‌మహ్మద్ జ్ఞాపకార్థం ఆదివారం బీచ్‌రోడ్డు జాలారిపేట ఫిషింగ్ హార్బర్, గాంధీ బొమ్మ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషాప్రసాద్ హాజరై మాట్లాడుతూతల్లి దండ్రుల జాకఇపకార్థం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సిఐ ఇలియాస్ అహమ్మద్‌ను అభినందించారు.వైద్య శిబిరం నిర్వాహకులు సిఐ సయ్యద్‌అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి నెలలో రెండు ఉచిత వైద్య శిబిరాలు వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందిస్తున్నామన్నారు.ఈ కార్య క్రమంలో రిటైర్డ్ జడ్జి పైలా సన్నిబాబు, డాక్టర్ కె.కూర్మనాథ్ డాక్టర్ డి.సుధాకర్ పట్నాయక్, డాక్టర్ ఎ.అచ్చుతరావు,డాక్టర్ అమీర్, 37వ వార్డుకార్పొరేటర్ జానకీరామ్,విఎస్‌కృష్ణాకళాశాల లెక్చరర్ డాక్టర్ గోపి, హిమహ్యూమానిటేరియన్ సంస్థ ఫౌండర్ టి.వి.డి.దాస్, కె.వై.శ్రీనివాస్, కెజిహెచ్ స్టాఫ్ నర్సులు,ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొని వైద్య సేవలందించారు.

# టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు చంద్రన్న కానుకలు పునరుద్ధరిస్తాం

## మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒక ప్యాకేజీ స్టార్ - ప్యాకేజి కుదరకే మెడికల్ కాలేజి నర్సీపట్నం తరలింపు

## -మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

కశింకోట, జనవరి 8,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రన్న సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలను తిరిగి పేదలకు అందిస్తామని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒక ప్యాకేజి స్టార్‌గా మారడని ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ప్యాకేజి సేట్ అవ్వకే మెడికల్ కాలేజీని అనకాపల్లి నుండి నర్సీపట్నం తరలించారని అన్నారు. ఈ రోజు అనకాపల్లి మండలం భట్లపూడి, రాయుడు పేట గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నారా చ ంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 129 సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరిగి వైకాప నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడమే ఈ రాష్ట్రనికి పట్టిన ఖర్మ అని అన్నారు. జగన్ రెడ్డి పాలన వలన రాష్ట్రం అభివృద్ధి విషయంలో 40 సంవత్సరాల వెనక్కి వెళ్లిపోయిందని అన్నారు. అవ్వా తాతలు పై కక్షతోనే పించన్లనూ తొలగించారని అన్నారు. టీడీపి అధికారంలోకి రాగానే తొలగించిన పించన్లను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల రత్న కుమారీ, జేరిపోతుల ఉమమహేశ్వరి శ్రీను, పందురి రఘు,గండిబోయిన సత్తిబాబు,అనసురి అప్పారావు,తలారి కశీ నాయుడు,కరణం రమణ,కరణం కోటి,భట్లపూ భట్లపూడి, రాయుడు పేట గ్రామల టీడీపి నాయకులు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# విశాఖ అంటే నాకు చాలా ఇష్టం : మెగాస్టార్ చిరంజీవి

## - విశాఖలో స్థిరపడతా - ఇటీవల భీమిలిలో స్థలం కొన్నా

## - ఇళ్లు నిర్మిస్తాను - విశాఖ పౌరుడ్ని కావడం నా కోరిక

విశాఖపట్నం, జనవరి 8 ప్రభాతవార్త

విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ మైదానం వేదికగా వాల్తేరు వీరయ్య ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్లో చిరంజీవి మాట్లాడుతూ విశాఖ అంటే నాకు ఎంతో ఇష్టమని, విశాఖ ప్రజలు ఎంతో స్నేహంగా ఉంటారని... విశాఖలో ప్రకృతి అందాలతో పాటు రామకృష్ణ బీచ్‌లో సేదతీరడం అంటే నాకు ఎంతో ఇష్టమని అన్నారు. వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా వాల్తేరు వీరయ్య చిత్రబృందం ఆదివారం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ మేరకు ప్రత్యేక విమానంలో విశాఖకు చేరుకున్న చిరంజీవి-సురేఖ దంపతులు, హీరో రవితేజ, నిర్మాత, మూవీ డైరెక్టర్ విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి నగరంలో ఓ ప్రముఖ హోటల్‌కు బయలుదేరారు. బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతాలా ఎయిర్‌పోర్టులో సందడిచేశారు. సాయంత్రం ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ ఈవెంట్లో టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో చిరంజీవి మాట్లాడుతూ ఎప్పటికైనా విశాఖలో స్థిరపడాలనేది తన చిరకాల కోరికని, ఈ కోరిక ఇప్పటికి నెరవేరిందని ఇటీవలే భీమిలిలో ఒక స్థలం కొన్నానని అక్కడ ఇల్లు నిర్మించుకుని ఉంటానని, విశాఖ పౌరుడిగా ఉండాలన్నదే తన కోరికని అది ఆ భగవంతుడు ఇన్నాళ్లకి నెరవేర్చాడని అన్నారు. తను నటించిన సినిమాలు చాలావరకూ విశాఖపట్నంలోనే తీశారని వీటిలో ఎక్కువ హిట్ సినిమాలు కూడా ఉన్నాయని విశాఖతో తనకు ఉన్నది ఎంతో గొప్ప బంధమని, ఇక్కడి ప్రజలతో తనకు ఉన్న బంధం వెల కట్టలేనిదని ఆయన అన్నారు. వాల్తేరు వీరయ్య సినిమా ప్రతీ ఒక్కరినీ అలరిస్తుందని ఈ సినిమా ప్రతీ ఒక్కరూ ఫ్యామిలీతో సహా కలిసి చూడవచ్చని ఆయన అన్నారు.

## సంక్రాంతి మామూళ్ల కోసం

# దత్త తండ్రి వద్దకు వెళ్లిన దత్తపుత్రుడు

7వపేజీ తరువాయి

కలయికను తమ పార్టీ పట్టించుకోవడం లేదని అమర్నాథ్ చెప్పారు. ఈ కలయిక తెలుగుదేశం పార్టీ వారికి కొత్త కాదని, జనసేన పార్టీ నాయకులకు మాత్రమే కొత్తగా ఉంటుందని, ఈ కలయిక జీఓ నెంబరు వన్ మీద చర్చించడానికి వెళ్లినట్టు మాత్రం బయటకు చెబుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు మారణహోమాన్ని నిలిపి వేయడానికి ఈ జీఓ తీసుకువచ్చామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. బహిరంగ సభలు పెట్టుకోవద్దని జీవో నెంబర్ ఒకటి చెప్పడం లేదని, సురక్షితం కాని ప్రదేశాల్లో రోడ్‌షోలు నిర్వహించుకోవద్దని మాత్రమే చెబుతున్నామని ప్రజా క్షేమాన్ని కోరే ఈ జీవో విడుదల చేశామని చెప్పారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో తమ మంత్రుల మీద దాడిచేసిన విజయవాడకు వెళ్లి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ పరామర్శించారని, ఇప్పుడు పవన్‌కళ్యాణ్ వెళ్లి చంద్రబాబునాయుడు పరామర్శిస్తున్నారని 11 మందిని పొట్టన పెట్టుకున్న హంతకుడు చంద్రబాబునాయుడును పవన్‌కళ్యాణ్ పరామర్శించడం పద్ధతిగా ఉందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్, చంద్రబాబునాయుడు పొత్తుల విషయంలో ఏ మాత్రం అనుమానం లేదని, పవన్‌కళ్యాణ్ వెంట తిరుగుతున్న వారంతా ఆయన సిఎం అయిపోతాడని భావిస్తున్నారని చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో బిచ్చంగా ఇచ్చే 15-20 సీట్లులో జనసేన పార్టీ పోటీ చేస్తుందని అప్పుడు పవన్‌కళ్యాణ్ ఎలా సీఎం అవుతారని అమర్నాథ్ ప్రశ్నించారు. ఆయన వెంట తిరిగే వారంతా ఈ వాస్తవాన్ని గ్రహించాలని అమర్నాథ్ కోరారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమైందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలూ కలిసి వచ్చినా, సింగిల్‌గా పోటీ చేసే వైసిపిని ఓడించలేరని, తిరిగి వైసిపి అధికారం కైవసం చేసుకుంటుందని అమర్నాథ్ చెప్పారు.

# పాచిలవానిపాలెం గ్రామం అందరికి ఆదర్శంగా రూపుదిద్దుకుంది

7వపేజీ తరువాయి

ఎరుగని రీతిలో ఘనస్వాగతం పలికారు. గ్రామానికి మంత్రి వరాల జల్లు కురిపించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరు, ఇంటింటి కుళాయిలో భాగంగా బంటువారి కల్లాలుకు 19 లక్షల రూపాయలతో 10వేల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ప్రారంభం, సిరికివారి కల్లాలో ఇంటింటికి కుళాయి కోసం 19లక్షల రూపాయలతో 10వేల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ప్రారంభం, సిసిరోడ్లు కోసం 24.78 లక్షల రూపాయలు మంజూరు, సిసి డ్రైనేజీల కోసం 3.84 లక్షల రూపాయలు మంజూరు, మండల ప్రాథమిక పాఠశాల పరిశీలన చేసి నాడు నేడు ద్వారా పాఠశాల ప్రహరిగోడ ఏర్పాటు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బంది పనితీరు పౌష్టిక ఆహార అమలుపై ఆరా, చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందుకోలేని వివరాలు, లోటుపాట్లు నమోదు త్వరిత పరిష్కారం చేసిన మంత్రి. గ్రామంలో శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి రెడ్డి మోహన్, ఎంపిడిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 2024లో ఎమ్మెల్యే గొల్లను భారీ మెజార్టీతో గెలిపించండి

7వపేజీ తరువాయి

నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సభకు కార్యకర్తలు కూడా భారీగా హాజరయ్యారు. ఇంతమంది కార్యకర్తల మధ్య నాయకుల మధ్య వైవిసుబ్బారెడ్డి ఈప్రకటన చేయడంపై 2024లో వైసీపీ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదనిఎమ్మెల్యే వర్గీయులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బ వుతున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే కార్యకర్తలునాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాలని అంతేతప్ప బహిరంగ విమర్శలు చేయవద్దని హెచ్చరించారుఇది జగన్మోహన్‌రెడ్డి ఆదేశంగా సూచించారు. సుబ్బారెడ్డి ప్రకటనతో వైసీపీ నాయకులు ఒకే తాటిపై పయనిస్తారో లేదో వేచి చూడాలి. మీటింగ్ చివర్లో పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మరోమాట వైవిసుబ్బారెడ్డి నోట వెల్లడయ్యింది. ఈ మాట మళ్ళీ ఎందుకన్నారో అనే సందేహం ఎమ్మెల్యే వర్గీయుల్లో లేకపోలేదు. ఏది ఏమైనా 2019 ఎన్నికల్లో కన్నా 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్ల బాబూరావును భారీ మెజార్టీతో గెలిపించాలని సుబ్బారెడ్డి అన్న మొట్టమొదటి మాటలు పాయకరావుపేటలో హాల్‌చల్ చేస్తున్నాయి.


# అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపి) ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ మధ్య ఒప్పందం

7వపేజీ తరువాయి

కార్యదర్శి మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన ప్రవాస భారతీయ వైద్య ప్రముఖులు సేవలు రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాలలు, వైద్య విద్యాలయాలు వినియోగించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. గ్లోబల్ హెల్త్ సమ్మిట్ వైద్య రంగ నిపుణుల సలహాలు, సూచనలను ప్రభుత్వం తీసుకుని ఆచరణకు కృషి చేస్తుందని అన్నారు. విదేశీ వైద్య ప్రముఖులు రాష్ట్రానికి వచ్చిన సమయంలో ముఖ్య ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యవసర చికిత్సలతో పాటు సూపర్ స్పెషాల్టీ వైద్య సేవలు అందించాలని కోరినట్టు కృష్ణబాబు చెప్పారు. ఇతర దేశాల్లో స్థిరపడిన మన వైద్యులు వారి అనుభవాలను మన రాష్ట్ర వైద్య విధానంలో మార్పులు కోసం సహకరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో చేస్తున్న పలు కార్యక్రమాలు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య ఆరోగ్య రంగంలో నాడునేడు కార్యక్రమం ద్వారా 16వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఒక క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం ప్రారంభించినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం తలపెట్టినట్టు వెల్లడించారు. అలాగే కడప, పలాసలోకూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొట్టమొదటి సారిగా ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పిహెచ్‌సి నందు ఇద్దరు డాక్టర్లు ఉంటారని, ఒకరు రెగ్యులర్ ఓపి, ఇంకొకరు మొబైల్ యూనిట్‌తో వెళ్లి పల్లెల్లో వైద్యం చేస్తారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 67 రకాల ఔషధాలు, 14 రోగ నిర్ధారణ విశ్లేషణ పద్ధతులు ద్వారా ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంప్యానెల్ చేయబడిన 2225 హాస్పిటల్స్ ద్వారా 3255 వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిఎస్ నవీన్‌కుమార్, సెక్రటరీ వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ టి.రవిరాజు, ఎపిపిఐ ప్రెసిడెంట్ ఇండియా డాక్టర్ రవీంద్రకొల్లి, ఎపిపిఐ ప్రెసిడెంట్ అమెరికా డాక్టర్ రవిశంకర్‌నారాయణ, డైరెక్టర్ జనరల్ డ్రగ్ కంట్రోల్, డాక్టర్ చల్లసాని ప్రసాద్, ఎపిపిఐ కోఆర్డినేటర్, పలువురు భారతీయ సంతతి అమెరికా వైద్యులు, దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# నయన మనోహరం కూచిపూడి నృత్యాలు

జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త



రామకృష్ణాబీచ్ అన్నమయ్య ఆవరణ వేదికగా నిర్వహించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒక పక్క సాగర ఘోష,మరో పక్క నృత్య ఘోషతో సాగర తీరం సందడి చేసింది.ముగ్ధ మనోహరమైన ఈ దృశ్యం కళాప్రియుల హృదయాలను తన్మయత్వానికి గురిచేసింది. తారకేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శ్రీ సిద్దేంద్ర యోగి కళానిలయం వ్యవస్థాపకురాలు ఎస్ఎస్‌వి సత్యభాను శిష్యులు వైదావేద్య, ప్రహర్షిత నృత్య ప్రదర్శన చేసారు. అలరులు కురియగ, శివస్తుతి, తిల్లానా వంటి కీర్తనలకు వేదా, ప్రహర్షితలు చేసిన నృత్యరూపకాలు అలరించాయి. అనంతరం శాస్త్రీయ నృత్యపోషక్ ఉపాహారం అవార్డులతో నృత్యకారుల్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు ఇంద్రమోహన్‌వర్మ, ఫౌండేషన్ ఎండి స్వామి జ్ఞాన ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానంతో ఉజ్వల భవిష్యత

7వపేజీ తరువాయి

విద్యా సంస్థలు ఏర్పడతాయని తద్వారా విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. డిజిటల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు ఉత్తమ నైపుణ్యమైన విద్య పొందుతారని అన్నారు. ఈ కొత్త విద్యా విధానం ద్వారా విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్ వంటి విదేశీ భాషలతోపాటు, యోగా, క్రీడలు, నాట్యం, సంగీతం వంటివి కూడా నేర్చుకునే అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక కోర్సులు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. మొత్తంగా దేశీయ విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు.

### విమాన ప్రయాణీకులకు ప్రవర్తనా నియమావళి అవసరం

కొందరి విమాన ప్రయాణీకుల నేరపూరిత అనుచిత ప్రవర్తన సంఘటనలు ఆందోళనలు కలిగిస్తున్నాయని ఈ మేరకు విమాన ప్రయాణీకుల ప్రవర్తనా నియమావళి రూపొందించడం అవసరమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విమానయాన మంత్రిత్వ శాఖ స్పందించి 18కోట్ల విమాన ప్రయాణీకులతో పాటు విమానయాన రంగంలో పనిచేస్తున్న సిబ్బంది భద్రతకు సంబంధించి తక్షణమే చర్యలు చేపట్టాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కోరుతున్నట్లు తెలిపారు.

### నకిలీ కాల్ సెంటర్లపై చర్యలు చేపట్టాలి

బ్యాంకులు, క్రెడిట్ కార్డు కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రజలను నమ్మించి, సొమ్ములు కాజేస్తున్న నకిలీ కాల్ సెంటర్లపై తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరుతున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. అటువంటి నకిలీ కాల్ సెంటర్లను గుర్తించేందుకు, శిక్షించేందుకు, ప్రజల నుంచి దోచుకున్న సొమ్ము రికవరి చేసేందుకు పటిష్టమైన చర్యలు అవసరమని అన్నారు. ఇప్పటికే చేపడుతున్న పలు చర్యలు విఫప్రయోజనంగా మారడంతో నకిలీ కాల్ సెంటర్ల కుంభకోణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు.

# సేంద్రీయ పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం

7వపేజీ తరువాయి

కలుషితమైన భూములు సారవంతమవుతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా సేంద్రీయ పంటల ప్రోత్సాహించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలని అభిప్రాయపడ్డారు. వివిధ రుగ్మతలతో బాధ పడుతున్న వారికి సేంద్రీయ పంటలతో తయారు చేసిన ఆహారం ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందన్నారు. సేంద్రీయ పంటలు పండించడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని తెలిపారు. మేళాలో చిరు ధాన్యాలు, సేంద్రీయ పంటలతో తయారు చేసిన అల్పాహారాన్ని సుబ్బారెడ్డి రుచి చూశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, స్మార్ట్ సిటీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సీఎం జగన్

7వపేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రిని చేయడం ఖాయమనిఅన్నారు. మనలోని ఎన్ని మనస్పర్థలు ఉన్నా నాలుగుగోడల మధ ఉంచుకోవాలని పార్టీకోసంఅందరూ అంకితభావంతో పనిచేసి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం గౌరవించాలని పిలుపుఇచ్చారు.పార్టీకోసం పనిచేసే ప్రతికార్యకర్తను పార్గీ గుర్తిస్తుందని కొంతమందినే గుర్తించారన్న అపోహపడకండని ఒక అడుగు ముందూ వెనుక అందరికీ పార్టీలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.పార్టీపై చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ఏకమై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుద్రోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని దీనికి దుష్టచతుర్భుజం కూడా తోడవుతుందని అన్నారు.వీటన్నింటినీ ఎదుర్కొనేందుకు ప్రతిగ్రామవార్డు సచివాలయవార్డు పరిధిలో పార్టీతరుపున రథసారదులను నియమించడం జరిగిందని వీరంతా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం త్రిప్పికొట్టాలని పిలుపుఇచ్చారు.మంత్రి దాడిశెట్టిరాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేనివిధంగా పాయకరావుపేటలో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీకి గట్టి బలం ఉందని అందరూ కలిసి పార్టీని గెలిపించుకోవాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి బాగా బలం పెరిగిపోయిందని దాన్ని ఎదిరించాలంటే ఇంకా కుట్రలు పన్నాలని జనసేన నాయకులు పవన్‌కళ్యాణ్ చంద్రబాబుతో చెప్పి మరో భారీ ప్యాకేజీకోసంచంద్రబాబు నాయుడ్ని కలిసేందుకు వెళ్ళినట్లు విమర్శించారు. అనకాపల్లి జిల్లాఅధ్యక్షులుకరణం ధర్మశ్రీ మాట్లాడుతూ పార్టీఅంటే ప్రాణం ఇచ్చేవాళ్ళను రథసారదులుగా చేయాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని అలాంటివారిని నియమిస్తున్నట్లు చెప్పారు. పాయకరావుపేటలో నాయకుల మధ్య ఎన్ని లుకలుకలు ఉన్నా వాటిని పకపకలు చేసేందుకే సమర్థుడైన చింతలపూడి వెంకట్రామయ్యనుఇక్కడ పరిశీలకులుగా నియమించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజల్లో మంచి స్పందన వస్తుందని మళ్ళీ జగన్మోహన్‌రెడ్డిసిఎం అవ్వడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీసిఎం బూడిముత్యాల నాయుడు, అనకాపల్లిఎంపి భీశెట్టిసత్యవతి, పరిశీలకులు వెంకట్రామయ్య, జిల్లావ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, మాజీఎమ్మెల్యే చెంగలవెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పట్టణపార్టీఅధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసి లంకసూరిబాబు, బొలిశెట్టి గోవిందు, వైసీపీ నాయకులు గారాప్రసాద్, చోడిపల్లిశ్రీను, బొల్లం చలపతిరావు, జగతా శ్రీను, కేశనకుర్తి సత్తిబాబు తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసిద్ధాంజనేయ స్వామి సన్నిధిలో మహిళా భక్తుల పారాయణం

జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త



ధనుర్మాసం సందర్భంగా జాతీయరహదారి రసూర్యనగర్లో వేంచేఇ ఉన్నశ్రీయోగ సిద్ధాంజనేయస్వామి వారి ఆలయ సన్నిధానంలో వివాఖపట్నం అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన స్వపంతి మాతృమండలి మహిళా సభ్యులుసామూహికంగాశ్రీలక్ష్మీ అష్టోత్తరం, శ్రీవిష్ణుసహస్రనామపారాయణ హనుమాన్ చాలీసా పారాయణం చేసి తదుపరి శ్రీరామచంద్రునిపై శ్రీ ఆంజనేయస్వామి వారిపై సంకీర్తనలు గానం చేసారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు సిద్ధాంజనేయస్వామి వారికి ధూ దీప నైవేద్యము , మంగళహారతి, మంత్రిపుష్పము సమర్పించారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అఅందచేసారు. ఈ సందర ్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ స్వతంత్రి మాతృమండలి అధ్యక్షురాలు ఆర్.వి.సూర్యకుమారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# భూవివాద మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం?

## చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలింపు



కొయ్యూరు, జనవరి 8, ప్రభాతవార్త

భూవివాదంతో తీవ్రమనస్థాపంచెందిన ఓ వ్యక్తి ఆదివార ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనవివరాలిలా ఉన్నాయి. మండలంలోని రావణాపల్లిపంచాయితీ, తోటలూరుకు చెందిన గొంపాగోవిందుకు, అదే గ్రామానికిచెందిన నడిగట్లరాముకు మధ్య గతకొంతకాలంగా భూవివాదం సాగుతున్నట్టు తెలుస్తోంది. ఈనేపథ్యంలో ఆదివారం ఆ వివాదస్పదభూమిలో గొంపాగోవిందు కంచెనిర్మించే ప్రయత్నంచేస్తుండగా, నడిగట్లరాము అభ్యంతరం వ్యక్తంచేయడంతో మనస్థాపంచెందిన గొంపాగోవిందు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు ప్రాథమికసమాచారం. కాగా బాధితుడు గొంపాగోవిందును కుటుంబీకులు నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి తరలించి అటుపై మరింత ఉన్నతచికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించినట్టు తెలుస్తోంది. కాగా ఈ విషయమై పోలీసులు ఆరాతీస్తున్నట్టు తెలుస్తోంది.

# మాజీ ఎమ్మెల్యే గిడ్డి-ఈశ్వరి పర్యటన నేడు

## రావణాపల్లి, కొండగోకిరి, రత్నంపేటలో' ఇదేమి ఖర్మరాష్ట్రానికి'

కొయ్యూరు, జనవరి 8, ప్రభాతవార్త



మాజీఎమ్మెల్యే, పాడేరునియోజకవర్గటిడిపి ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి ఈనెల9న మండలంలో పర్యటించనున్నట్టు ఆపార్టీ మండలప్రధానకార్యదర్శి తోటదొరబాబు ఆదివారం తెలిపారు. ఆదివారం మండలంలోని రత్నంపేట, కొండగోకిరి పంచాయితీల్లో పర్యటించిన టిడిపినేతలు ఓటర్లకు ఓటరులిస్టులను అందజేసారు. ఓటరులిస్టుల్లో పేరులేకపోతే వెంటనే సంబంధిత పంచాయితీలోని బిఎల్ఓ,విఆర్వోలకు తెలియచేసి వారికి తగిన ఆధారాలను అందించి మరలా ఓటునమోదు చేయించుకోవాలని టిడిపినేతలుతోటదొరబాబు ప్రజలకు సూచించారు. అలాగే సోమవారం రత్నంపేట, కొండగోకిరి, రావణాపల్లి పంచాయితీల్లో నిర్వహించే ఇదేమిఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపినేతలు బూదరాళ్లపండు, మాజీసర్పంచ్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ



**పాచిపెంట, జనవరి 8 ప్రభాతవార్త :** బ్రిటీష్ వారిని గడగడ లాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పి.రాజన్న దొర, విజయ నగరం, మన్యం పార్వతీపురం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఆదివారం మండల కేంద్ర మైన పాచిపెంట గ్రామంలో ఒక శుభకార్యానికి విచ్చేసిన ఇరువురు అనంతరం పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో అత్యంత ప్రతిభావంతులు, పేద విద్యార్థుల ఆశా దీపమైన పంచాది కృష్ణాజీరావు సారాద్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహా విష్కరణ గావించి,నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 199394 సంవత్స రాల్లో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులు కలసి వారి గురువులైన కృష్ణాజీ రావు తల్లి జ్ఞాపకార్థం నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. జీవితమంతా పేద విద్యార్థులకు సర్వస్వం అంకితం చేసిన కృష్ణాజీ రావునీ డిప్యూటీ సీఎం కొనియాడారు. ఎంత చెప్పినా తక్కువేనని అక్కడికి వచ్చిన పెద్దలు చెబుతున్నారు. ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందని నిస్వార్థ జీవిగా పేరుగాంచిన ఆయనకు శిష్యులు అందించిన గురుదక్షిణ నేతాజీ విగ్రహం అని ఆ విగ్రహాన్ని జిల్లా పరిషత్ హైస్కూల్ ముందు అతిరథ మహారథులైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర, జిల్లా పరిషత్ చైర్మన్ డైనమిక్ యంగ్ లీడర్ మజ్జి శ్రీనివాసరావు చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట జరిపించడం గొప్ప విషయమని పలువురుకృష్ణాజిల్లా శిష్యులను కొనియాడు తున్నారు.పూర్వ విద్యార్థులైన అప్పలనాయుడు, జగన్నాథరావు,ప్రహ్లాద రావు, తదితరులు మాట్లాడుతూ సమాజ సేవ కోసం పరితపించే గొప్ప వ్యక్తి కృష్ణాజి మాస్టారు అని, అటువంటి గొప్ప వ్యక్తి పాచిపెంట మండలానికి దిరకడం మనమంతా చేసుకున్న పుణ్యం అని కృష్ణాజి మాస్టర్ను ఆకాశానికి ఎత్తేశారు. పేద విద్యార్థులకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పనిచేసే హైస్కూలు అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని వారంతా ఆయనను కొనియాడారు. ముందుగా ఉపముఖ్యమంత్రి రాజన్న దిర నేతాజీ విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి ప్రతిష్టా కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాచిపెంట ఎంపీపీ ప్రమీల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, నాటి విద్యార్థులు నేడు రకరకాల ఉద్యోగాల్లో, రాజకీయ పదవుల్లో సెటిల్ అయిన కొటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, ఉపాధ్యా యులు జె,జగన్నాథ రావు, దుగ్గి వలస భాను ప్రకాష్, హైస్కూల్ ఉపాధ్యాయులు, సర్పంచులు, నేతాజీ అభిమానులు,వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# జగనన్న కాలనీలకు సకల సౌకర్యాలు



**గుర్ల, జనవరి8 ప్రభాతవార్త :** జగన్న కాలనీలకు సకల సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వము సన్నాహాలు చేస్తోందని. వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు తెలిపారు. గూడెం గ్రామంలో జగనన్న లే అవుట్లో శ్లాబ్ పనులను ఆదివారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్నీ రకాల మాలిక సదుపాయాలు అందుబాటులో తెస్తామన్నారు.ఇళ్ళ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న నిరుపేదలకు ఇళ్లు గొప్ప సదవకాశంగా భావించి ఆయన నిర్దేశించిన సమయానికి గృహ నిర్మాణ పనులకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగన్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రగుమండ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు

## – ఎస్పీ ఎం.దీపిక స్వీయ పర్యవేక్షణ



**విజయనగరం క్రైం, జనవరి 8 ప్రభాత వార్త :** ఏపీపీఎస్సీ గ్రూప్1 స్క్రీనింగ్ పరీక్షకు పోలీసుశాఖ ఆదివారం గట్టి బంద బస్తు ఏర్పాటు చేసింది.జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఎస్పీ ఎం. దీపిక సందర్శించి బందొబస్తు ఏర్పాట్లు ను పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల నిర్వాహ కులతో ఎస్పీ మాట్లాడారు జెఎన్ టియు, సీతం, తదితర పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించి అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేశారు.ఎస్పీ వెంట డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, వీరకుమార్, ఎల్.శేషాద్రి, సిఐలు టి.వి.తిరుపతిరావు, సీ.హెచ్.లక్ష్మణరావు, బి.వెంకటరావు ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

# నూతనంగా నియమితులైనవారికి ఘన సత్కారం



**రామభద్రపురం, జనవరి 8 ప్రభాతవార్త :** చింతల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన రామ భద్రపురం మండలం నాయుడువలస తెలుగుదేశం పార్టీ నాయకులు మడక సింహాచలం, లచ్చిపత్తుల అప్పన్న,గంట చిన్ననాయుడు, బొంగు గణపతి, మడక స్వామి నాయుడు, సమరాపు అప్పల నాయుడు, మడక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో రామకృష్ణని సత్క రించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కరణం భాస్కర్‌రావు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపయుక్తంగా యువశ్రీ



**గరివిడి, జనవరి 8 ప్రభాతవార్త :** స్థానిక యువశ్రీ గ్రంథాలయం నిరు ద్యోగుల పాలిట వరంలా నిలుస్తోందని జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. నిరుద్యోగుల విజ్ఞాన వికాసానికి తోడ్పాటు నందించే యువశ్రీ గ్రంథా లయం ఈ ప్రాంత విద్యార్థి నిరుద్యో గులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుం దని ఆయన పేర్కొన్నారు. యువశ్రీ గ్రంథాలయంతో నిరంతరం పుస్తకాలు, పత్రికలు, ఇతర పోటీ పరీక్షల పుస్తకాలు చదవి గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగం పొందిన ఒమ్మి జానకి రామ పృద్వీని వాకాడ అబినందించారు. ఈ మేరకు జ్ఞాపికను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. యువశ్రీ గ్రంథాలయ వ్యవస్థాపకులు ఎస్.ఎల్.ఎన్ రత్నగిరి మాట్లాడుతూ యువశ్రీ గ్రంథాలయాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అంధ విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ




**విజయనగరం (ప్రభాత వార్త) :** సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం అంధ విద్యార్థులకు లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను పురస్క రించుకుని సారథి వెల్ఫేర్ అసోసియేషన్, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం అంధ ఉద్యోగుల యూనియన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో లక్ష 20 వేల రూపాయల విలువ చేసే ట్రావెల్, స్కూల్ బ్యాగులను సత్య విద్యాసంస్థలు, ధీర ఫౌండేషన్ వారు కలసి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ ఆర్గనైజేషన్ వారు సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావుకు, ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. బొత్స సందీప్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేసి సమాజానికి సేవ చేయాలని ఈ ఆర్గనైజేషన్ వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్. ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి.సాయి దేవమణి, సారథి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రదీప్ పాల్గొన్నారు.

# వైసీపీ పాలనతో ప్రజల ఖర్మ కాలింది

## – టిడిపి రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు



**నెల్లిమర్ల, జనవరి 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజల ఖర్మ కాలిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపు పేట 19వ వార్డులో ఆ వార్డు ఇన్‌చార్జ్ కాళ్ల సత్యవతి ఆధ్వర్యంలో ఆదివారం ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజుతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖర్, పతివాడ తమ్మినాయుడు తదితరులు ఇదేం ఖర్మ... పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆ వార్డులో పర్యటించి వైసిపి పాలనపై ప్రజాభిప్రాయం చేశారు. వైసిపి హయాంలో సంక్షేమ పథకాల మంజూరు, కోత, అమలు తదితర విషయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను ఫార్మేట్‌లో పొందుపరిచి అధిష్టానానికి నివేదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు.రాష్ట్రంలో హిట్లర్ పాలన సాగుతున్నదని అన్నారు. సిఎం ఏకపక్షంగా పాలన చేస్తున్నారని అన్నారు. బ్రిటిషు వారి కాలంలో ఉన్న చట్టాలను అమలు చేసి కఠినతర అంక్షలు పెట్టడం దారుణమని అన్నారు. సెక్షన్ 30, జిఓ 1 లను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తన స్వంత నియోజక వర్గంలో పర్యటించేందుకు సైతం వైసిపి ప్రభుత్వం ఆటంకాలు సృష్టించడం అరాచకమేనని అన్నారు. సిఎం జగన్ పాలనా తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,తగిన సమయం వచ్చినపుడు ప్రజలు ఓటుతో బుద్ది చెబుతారన్నారు. వైసిపి పాలనకు కాలం చెల్లిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు భోగాపురం సిహెచ్‌సి మాజీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, కౌన్సిలర్లు కింతాడ కళావతి, ముడిమంచి లక్ష్మి, నరవ రామలక్ష్మి, కాళ్ల సత్యవతి, బొలే కృష్ణమూర్తి, కాళ్ల రాజశేఖర్, మద్దిల శ్రీను,పోలుబోతు సత్యనారాయణ, బయిరెడ్డి రమణ,మాత గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'మాయ' పుస్తక ఆవిష్కరణ



**కురుపాం, జనవరి 8 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ కవి, కథా రచయిత గంటేడ గౌరినాయుడు మాస్టారు రచించిన 'మాయ' కథల పుస్తకాన్ని కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహ కళాసాహితి ఆధ్వ ర్యంలో మన్యం జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, చాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.వి.ఆర్.కృష్ణాజి ఆవిష్కరించారు. ఆదివారం కళాసాహితి ప్రారంభ మొట్టమొదట అధ్యక్షులు ఆకుల జగదీష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. మాయ పుస్తకంను కథ, రచనలపై రిచర్చ్ చేస్తున్న అల్లి మోహన్ పుస్తక పరిచయం చేసారు. ఈ సందర్భంగా కృష్ణాజీ మాట్లాడుతూ నాగావళి పరివాహక ప్రాంతాల్లో కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు సహజీవనం, మాండలిక భాషలో కళ్ళకు కట్టిన రచయిత గౌరునాయుడు అన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలకు ప్రశ్నించే తత్వం అలవాటు కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు, సమస్యలపై ఇతర ప్రాంతాల్లో వారు స్వార్థ రాజకీయాలు కోసం సభలు పెట్టి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. రచనలు ద్వారా మన సమస్యలు ప్రజాలమధ్యకు తీసుకువెళ్లాలన్నారు. భవిష్యత్‌లో స్నేహకళాసాహితీ ద్వారా మరింత మంది కొత్త రచయితలు తయారు కావాలని సూచించారు. కళాసాహితి కురుపాం వట్టి మారుమూల 30 ఏళ్ల క్రితం పుట్టి, దీని పేరుపై 30 కథల పుస్తకాలు రచించి ముద్రించడం గర్వించ దగ్గ విషయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హిందీ ప్రచార సభ మంచిపల్లి శ్రీరాములు, మాజీ జడ్పీటిసి అంధవరపు కోటేశ్వరరావు, వ్యాపార వేత్త బరాటం గుంప సోమేశ్వర రావు, రచయితలు ఎన్.కె.బాబు, మల్లిపురం జగదీష్, చింత అప్పలనాయుడు, సిరికి స్వామి నాయుడు, పక్కి రవీంద్రనాథ్, స్నేహకళాసాహితీ సభ్యులు రామకృష్ణ, జగధీష్, శ్రీనివాస్, కృష్ణ, గంగాధర్, వెంకటరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అపరాలు సాగులో జాగ్రత్తలు పాటించండి


## – ఏడిఏ మహా రాజన్




**గజపతినగరం, జనవరి 8 ప్రభాతవార్త :** అపరాల సాగు రైతులు చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని గజపతినగరం సబ్ డివిజన్ ఏడిఏ కె.మహారాజన్ అన్నారు. ఆయన నియోజవర్గంలోని అపరాల సాగును పరిశీలించిన అనంతరం రైతు లకు పలు సూచనలు, జాగ్రత్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఈ రబీ సీజన్‌లో 13,564 ఎకరాలలో అపరాల సాగు చేయబడుతుందన్నారు. ఈ పంటను పరిశీలించగా, మారుకా మచ్చల పురుగు, బూడిద తెగలు ఎక్కువుగా ఆశించడం జరిగిందన్నారు. బూడిద తెగులు పంట విత్తిన 3035 రోజుల తర్వాత గాలిలో తేమ ఎక్కువుగా ఉన్నపుడు ముదురు ఆకులపై బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగ కనపడి, అవి క్రమేణ పెద్దవై ఆకులపైన, దిగువ భాగాలు, కాయలకు వ్యాపిస్తుందన్నారు. ఈ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1మి.లీ/లీటరు, 13.0.45 పోషక ఎరువును 5గ్రాములు/లీటరు నీటికి కలిపి 200 లీటర్లు పిచికారి చేయాలన్నారు. అదే విధంగా మారుకా మచ్చల పురుగు మొదటి రెండు దశల్లో పూమొగ్గల లోపల తింటాయని, తరువాత దశలలో లేత ఆకులను, పూతను, లేత పిందెలను, కాయలను కలిపి గూడుగా చేసుకొని కాయ అడుగుభాగాన చిన్న రంద్రం చేసి లోపలికి వెళ్లి కాయలను గింజలను తినివేసి వాటిని డొల్ల చేస్తుందన్నారు. ఈ పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ లీటరుకు 0.4 గ్రాములు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

# లాభాల బాటలో డీసీఎంఎస్..

## – ఆరునెలల్లో రూ.15 కోట్ల టర్నోవర్ – డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ అవనాపు భావన



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)ను లాభాల బాటలో నడిపిం చేందుకు ప్రణాళిక తయారు చేశామని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన తెలిపారు. ఒకవైపు రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మరొకవైపు వివిధ సంస్థలకు లాభాపేక్షలేని విధంగా సరసమైన ధరలకు వివిధ రకాల వస్తువు లను విక్రయిస్తున్నామని చెప్పారు. ఆదివారం డీసీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె గడచిన ఆర్థిక సంవత్సరంలో 19.6 కోట్ల రూపాయల టర్నోవర్‌గా ఉన్న సంస్థను ఈ ఆర్థిక సవంత్సరంలోని ఆరు నెలల కాలానికి 15 కోట్ల రూపాయల టర్నోవర్‌తో లాభాల బాటలోకి తీసుకు వచ్చామని వెల్లడించారు. జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పి ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ల పూర్తి సహాయ సహకారాలు వల్ల డీసీఎంఎస్ లాభాల బాటలో నడిపిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఏపీ మోడల్ స్కూల్స్, సోషల్ హెల్ఫేర్ హాస్టల్స్ తో పాటు ప్రభుత్వ అందులు, దివ్యాంగుల పాఠశాలలకు, టీటీడీ దేవస్థానం వేద పాఠశాలకు, పైడితల్లమ్మ, పొలమాంబ దేవస్థానాలకు ఫుడ్ ప్రావిజెన్స్‌ను సప్లై చేస్తున్నామని తెలిపారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ యోజన పథకం కింద ఐసీడీఎస్ కేంద్రాలకు కూడా ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సుమారు 7 మెట్రిక్ టన్నులు, ఎరువులు సుమారు 227 మెట్రిక్ టన్నులను సరసమైన ధరలకు అందచేశామని వివరించారు. ప్రపంచం డిజిటలైజేషన్ వైపు పరుగులు తీస్తున్న ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వ పాఠశాలను డిజిటలైజేషన్ చేసేలా సీఎం జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారని, అందులో భాగంగా తమ సంస్థ ద్వారా విజయనగరం జిల్లాలో వందకు పైగా, విశాఖలో 75 స్కూల్స్‌కి డిజిటలైజేషన్ పరికరాలను కూడా డీసీఎంఎస్ ద్వారా సరఫరా చేశామని చెప్పారు. రైతులను సేంద్రియ సాగు చేసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యునైటెడ్ నేషన్ 2023ను 'అంతర్జాతీయ మిల్లెట్స్ ఇయర్'గా డిక్లర్ చేసిందన్నారు. అందులో భాగంగా మిల్లెట్స్ సాగు కోసం రైతులను ప్రోత్సహిస్తూ, తమ సంస్థ ద్వారా మిల్లెట్స్‌కి మార్కెట్ కల్పించేలా చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 09 జనవరి 2023

# శ్రీవేణుగోపాల స్వామికి ఘనంగా నవనీత సేవ



**బొబ్బిలి, జనవరి 8 ప్రభాతవార్త :** శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో నవనీత సేవతో పాటు విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ అనువంశిక ధర్మకర్తలు ఆర్‌విఎస్‌కె సుజయ్ కృష్ణరంగారావు, ఆయన సోదరులు ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబి నాయన) ఆధ్వర్యంలో స్వామివారికి నవనీత సేవలు నిర్వహించారు. పూలంగినీ సేవతో పాు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దేవదేవుని ఆశీర్వదాలు అందుకున్నారు వేదమంత్రాలు, బాజా భజంత్రీలతో, కోలాటాలతో ఈ నవనీత సేవను నిర్వహించారు. విజయనగరం మహారాజు పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# నేటి నుంచి సంక్రాంతి ఆర్టీసీ స్పెషల్ బస్సులు

## విజయనగరం బస్సు స్టేషన్ మీదుగా హైదరబాద్‌కు రాకపోకలు



**విజయనగరం కొర్పొరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం నుంచి ఈ నెల 12వతేదీ వరకు విజయనగరం బస్సు స్టేషన్ మీదుగా హైదరాబాద్‌కు స్పెషల్‌బస్సులు నడపనున్నారు. పాలకొండ, పార్వతీపురం, సాలూరు, విజయనగరం డిపోల నుంచి విజయనగరం బస్సు స్టేషన్ మీదుగా ఈ బస్సులను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా హైదరాబాద్ నుంచి విజయనగరం బసు స్టేషన్ మీదుగా ఆయా ప్రాంతాలకు వెళ్ళేందుకు కూడా చర్యలు చేపట్టారు. ఈ మేరకు సంక్రాంతి పండుగ కోసం 27 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. సోమవారం విజయనగరం డిపో నుంచి ఒక బస్సు బయలదేరగా, ఈ నెల 10వ తేదీన పాలకొండ, పార్వతీపురం, సాలూరు, విజయనగరం డిపోల నుంచి ఆరు బస్సులు, 11న పదిబస్సులు, 12న మరో పదిబస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అవసరమైతే మరిన్ని సర్వీసులను నడపాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణీకులపై ఎటువంటి భారం వేయకుండా సాధారణ చార్జీలతో బస్సులను నడుపుతారు. పండగ తరువాత 16,17 తేదీల్లో పాలకొండ, పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి ప్రాంతాల నుంచి హైదరాబాద్ వెళ్ళేందుకు తిరిగి బస్సులను నడుపుతారు. అవసరమైతే ప్రయాణీకుల డిమాండ్ బట్టి మరికొన్ని బస్సులను నడిపేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. పండుగ రోజుల్లో రెండు వైపులా ప్రయాణం సాగించేందుకు ఆన్‌లైన్‌లో ఒకేసారి టిక్కెట్లు బుక్‌చేసుకునే వారికి పదిశాతం రాయితీని కల్పించారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్స్‌కు టిక్కెట్ చార్జీలో 25 శాతం రాయితీని అందిస్తారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వరకు రైళ్ళలో వచ్చే ప్రయాణీకుల కోసం కనెక్టివిటిగా ఆర్టీసీ బస్సులను విశాఖ రైల్వేస్టేషన్ నుంచి విజయనగరం మీదుగా పార్వతీపురం వరకు ప్రత్యేక సర్వీసులను నడుపుతామని విజయనగరం డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు వెల్లడించారు. అదేవిధంగా విజయనగరం నుంచి హైదరాబాద్ వెళ్ళే ప్రయాణీకుల కోసం బిహెచ్‌ఇఎల్ వరకు, తిరిగి విజయనగరం వచ్చేందుకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతు న్నామని ఆయన తెలిపారు. ఆర్టీసీ కల్పిస్తున్న ఈ ప్రత్యేక బస్సు సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పండుగ రోజుల్లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులను నడుపుతామని శ్రీనివాసరావు తెలిపారు.

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

## – 72.6 శాతం హాజరు




**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలు ప్రశాం తంగా జరి గాయి. ఈ పరీక్ష కోసం జిల్లా కేంద్రంలోనే 13 కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 5,530 మంది దర ఖాస్తు చేసుకున్నారు. 3994 మంది పరీక్షకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాల మేరకు పరీక్షల ఏర్పాట్లను, నిర్వహణను డిఆర్ఓ గణపతిరావు పర్యవేక్షిం చారు. ఆదివారం ఆయన జె.ఎన్.టి.యూ, సీతం, శ్రీ చైతన్య, గాయత్రి కాలేజీలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలకు నోడల్ అధికారులుగా నియమించిన జిల్లా అధికారులు పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.

# తలశీమియా పిల్లల కోసం ప్రత్యేక రక్తదాన శిబిరం




**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో గత మూడు సంవత్స రాలుగా విఆర్ ఫర్ యు వెల్ఫేర్ అసోసి యేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు, అత్యవసర రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. ఈ సేవా కార్యక్ర మాల్లో భాగంగా స్వచ్ఛంద సంస్థ ప్రారం భించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా తలశీమియా పిల్లలకు రక్త కొరత ఉందని తెలుసుకుని అత్యవసర రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కుమార్ నవీన్ మాట్లాడుతూ ప్రతి 21 రోజులకు ఒకసారి రక్త మార్పిడి చేయించుకోపోతే ప్రాణపాయమున్నది తలశీమియా పిల్లలకు తమ వంతు సహాయంగా 40 మంది యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మేము సైతం తలసీమ పిల్లలకు అండగా ఉంటామని ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కౌశిక్ ఈశ్వర్‌కి శ్రావణి కొలగట్లుకి మరియు కాత్యాన్ని జగన్నా గారికి కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో మరిన్ని రక్తదానం శిబిరాలు తలసీమ పిల్లలకు నిత్యం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ వాలంటీర్లు విద్యా బ్లడ్ బ్యాంక్ మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# లూయిస్ బ్రెయిలీ సేవలు అమూల్యం : జిల్లా పరిషత్ ఛైర్మన్



**విజయనగరం (ప్రభాత వార్త) :** అంధత్వాన్ని జయించి అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన లూయిస్ బ్రెయిలీ సేవలు అమూల్యమైనవని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం విజయనగరంలో సారథి వెల్ఫేర్ అసోసియేషన్, విజువల్ ఛాలెంజ్‌డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల సంక్షే మానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు, నగరపాలక డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు

## మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



**గజపతినగరం, జనవరి 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ కె.ఎ.నాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని కాలంరాజుపేట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజల కోసం పని చేస్తుందన్నారు. తన హయాంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని అన్నారు. భవిష్యత్తులో అదే స్ఫూర్తితో పని చేస్తానని, అన్ని వర్గాలకు అండగా ఉంటానని, తనకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సమయంలో 13 వంతుల కాలువ నీరు తీసుకుని వెళ్లడానికి రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి వారితో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సివ్వల సూర్యనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకులు పివివి గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, క్లస్టర్ ఇంఛార్జి వైకుంఠం ప్రదీప్ కుమార్, పార్టీ నాయకులు రాంజీ రాజు, గుంట్రోతు గోవింద, మజ్జి గోవింద, గ్రామ పార్టీ అధ్యక్షులు గేదెల సత్తిబాబు, గ్రామ పార్టీ నాయకులు గౌరీ నాయుడు, శంకర్రావు, పోలినాయుడు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు అవంతీస్ విద్యార్థులు




**గరివిడి, జనవరి 8 ప్రభాతవార్త :** స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు వివిధ గేమ్స్, స్పోర్ట్స్‌లో పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు విజయవాడ జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. బాడ్మింటన్ (బాలికలు), టేబుల్ టెన్నిస్ (బాలికలు) డబుల్స్,లో ప్రథమ స్థానాన్ని, సింగిల్స్‌లో ద్వితీయ సాధనాన్ని, కబడ్డీ (బాలురు)లో ప్రథమ స్థానాన్ని ఈ కళాశాల విద్యార్థులు సాధించారు. అలాగే వందమీటర్లు పరుగు (బాలురు)లో తృతీయ, 200 మీటర్లు పరుగు, షాట్‌పుట్, డిస్కస్ త్రో (బాలురు)లో తృతీయ స్థానాన్ని సాధించారు. 200 మీటర్ల పరుగు (బాలికలు) 800 మీటర్లు పరుగు (బాలికలు)లో తృతీయ స్థానాన్ని కళాశాల విద్యార్థులు సాధించారు. కబడ్డీలో బెస్ట్ డిఫెండర్‌గా కళాశాల విద్యార్థులు నిలిచారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఎం.బార్గవి, ఎన్.హరి కృష్ణ, ఎ.శోభన్, నవ్య, స్రవంతి, కంది స్వప్న, తేజవర్ధన్, రమ్య, అలేఖ్య, కిశోర్, శివశంకర్, ప్రసాద్, ఐ.గంగరాజు, ఎం.గణేష్‌దొర పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీకలు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఆటలు పోటీలకు తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఎంపికపట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జయప్రసాద్, పి.డి వడ్డాది వెంకటకుమార్, ఎం.ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరిక్షిత్ రాజు, పుష్పశ్రీవాణి



**కురుపాం, జనవరి 8 ప్రభాతవార్త :** మండలంలో వలసబల్లేరు గ్రామానికి చెందిన పాలక లలిత మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు పరిక్షిత్తు రాజు పరామర్శించారు. ఈ మధ్యన వలసబల్లేరు గ్రామానికి చెందిన పాలక లలిత (44) ద్విచక్ర వాహనంపై వెళుతూ చీర కొంగు టైరుకు చుట్టుకొని మృతి చెందిన సంఘటన విధితమే. ఈ మేరకు విషియం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# యువశక్తితో యువతకు భరోసా

## – జనసేన పార్టీ పిఎసి సభ్యుడు ముత్తా శశిధర్



**సంతకవిటి, జనవరి 8 ప్రభాతవార్త :** సంతకవిటి మండలం నాయకులు గొర్లె గోవిందరావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 7గంటలకు సంతకవిటి హెడ్ క్వార్టర్‌లో జనసేన యువశక్తి కార్యక్రమంపై సమీక్షా సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ సభ్యులు ముత్తా శశిధర్ గారు పాల్గొని దిశ నిర్దేశం చేశారు. యువతకు భరోసా నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని జనవరి 12వ తేదీన జరగబోయే యువశక్తి కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు. ఈ మేరకు ఆయన యువశక్తి పోస్టర్స్ ఆవిష్కరించారు. రాజాం నియోజకవర్గం నాయకులు ఉర్లాపు పోలరాజు(యు.పి. రాజు) మాట్లాడుతూ ఈ యువశక్తి కార్యక్రమంలో యువత అందరూ పాల్గొని యువత ఎదురుకుంటున్న పలు సమస్యలు ను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి శివప్రసాద్ మరియు మండల నాయకులు ఎన్ని సత్యం జనసైనికులు యువత తదితరులు పాల్గొన్నారు.

# 108 సేవలపై ప్రజలకు అవగాహన



**వంగర, జనవరి 8 ప్రభాతవార్త :** వంగర మండలం తలగాం గ్రామంలో 108 సేవలపై సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 108 సేవలను ఎటువంటి అనారోగ్యపాలైన, గర్భిణీ స్త్రీల చెకప్ కైనా ప్రసవానికైనా హాస్పటల్‌కు తరలించడానికి 108 సేవలను వినియోగించుకోవాలని తలగాం గ్రామ ప్రజలకు 108 సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి బి.విశ్వనాథం, పైలట్ యు.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రమాదం నుంచి వృద్ధురాలిని కాపాడిన రైల్వే పోలీసులు



**పార్వతీపురం (ప్రభాత వార్త) :** స్థానిక రైల్వే పోలీస్ అధికారులు ఓ వృద్ధురాలిని ప్రమాదం నుంచి రక్షించారు. ఆమె బంగారు నగలతో పాటు లగేజీని అందించి రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీనివాసరావు అప్పగించారు. ఆదివారం బెలగాం, టౌన్ రైల్వే స్టేషన్‌లో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ నుండి వచ్చే బొకారో అలెప్పి రైలులో విజయవాడ నుంచి కోలా కాసులమ్మ అనే వృద్ధురాలు నాలుగు మూటలు లగేజీతో బెలగాం రైల్వే స్టేషన్‌లో దిగేందుకు ప్రయత్నించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులతో బొకారో రైలు విపరీతమైన రద్దీగా ఉండడంతో ఆమె లగేజీతో దిగేందుకు ఇబ్బంది పడింది. ఈ తరుణంలో జనసేన నాయకులు వి.దాలినాయుడు ఆమె లగేజీ సగం దించే సమయానికి రైలు బండి కదిలిపోవడంతో ఆమె రైలు నుంచి గెంతేందుకు ప్రయత్నించింది. దీంతో ఆమెకు నచ్చజెప్పి వెక్కి ఉంచారు. బెలగాంలో దించిన లగేజీలో బంగారు ఆభరణాలు ఉన్నాయంటూ రోధించడంతో స్టేషన్ మాస్టర్ స్పందించి టౌన్ రైల్వే స్టేషన్‌లో ఉన్న రైల్వే పోలీస్ అధికారి టి.రత్నాకర్‌కు సమాచారాన్ని అందజేశారు. టౌన్ స్టేషన్‌లో కూడా మిగిలిన లగేజీతో ట్రైన్ కదిలిపోయే సమయంలో దూకేందుకు ప్రయత్నించిన వద్ధురాలిని రత్నాకర్ చాకచక్యంగా కిందకి దించి ప్రమాదం నుండి రక్షించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి టౌన్ రైల్వే స్టేషన్ నుండి బెలగాం రైల్వే స్టేషన్ తీసుకువచ్చి ఆమె లగేజీని, బంగారు ఆభరణాలను అప్పగించారు. దీంతో వృద్ధురాలు సంతోషించింది. ఈ సందర్భంగా వృద్ధురాలిని కాపాడిన రైల్వే అధికారులను స్థానికులు అభినందించారు.

# ప్రభుత్వ రంగ బ్యాంకులకు పటిష్టం చేయాలి

## – బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి మురళీ శ్రీనివాస్




**విజయనగరం కార్పొరేషన్, జనవరి 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ బ్యాంకులను మరింత పటిష్టం చేయాలని జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి కంది మురళీశ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం అమరభవన్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను, సవాళ్లను త్వరితగతిన పరిష్కరించపోతే ఎఐబిఇఎ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటు పరం చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఉత్సాహం చూపుతుందని, దీనిని నిలువరించకపోతే సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వరంగ బ్యాంకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో పట్టిపీడిస్తున్న ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకులపై నమ్మకంతో ప్రజలు తమ నగదును బ్యాంకుల్లో డిపాజిట్ రూపంలో దాచుకుంటున్నారని, అయితే బ్యాంకింగ్ యాజమాన్యాలు తీసుకుంటున్న ఔట్‌సోర్సింగ్ విధానాల వలన ప్రజల నగదుకు భద్రత కొరవడుతుందని ఆయన అన్నారు. ఈ విధానం వలన బ్యాంకింగ్ వ్యవస్థలో పూర్తిస్థాయిలో ఉద్యోగ నియామకం నిలిచిపోయిందని చెప్పారు. అందువలన తక్షణమే ఔట్‌సోర్సింగ్ విధానానికి స్వస్తిపలికి పూర్తిస్థాయి ఉద్యోగులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వి.ప్రసాద్ మాట్లాడుతూ పటిష్టవంతంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ బ్యాంకుల్లో వేలాది కోట్ల రూపాయలను బడా పారిశ్రామిక వేత్తలు రుణంగా తీసుకుని ఎగవేతకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అటువంటి రుణ ఎగవేతదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రుణ ఎగవేతదారుల నుంచి రుణ మొత్తాన్ని వసూలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘ నాయకులు తాలాడ రవికుమార్, శ్రావన్‌కుమార్, శ్రీనివాసరావు, ఎజాగభూషణరావు, చిన్నారావు, శర్మ పాల్గొన్నారు.

# సత్తాచాటిన పాలిటెక్నికల్ విద్యార్థులు



**శృంగవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త :** ఎస్.కోట శ్రీరంగా పోలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభను చాటారు. వాలీబాల్, బాల్ బాడ్మింటంన్, త్రిపుల్‌జంప్ ఆటలపోటీలలో సత్తాచాటి రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికయ్యారు. కళాశాల అధ్యాపకులు రవి, పిఇటి గణేష్ పర్యవేక్షణలో సూరిబాబు, ధర్మ,దుర్గాప్రసాద్‌లు పోటీలలో సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన వీర బొబ్బిలి మాజీ సైనికులు సంఘం



**బొబ్బిలి, జనవరి 8 ప్రభాతవార్త :** వీర బొబ్బిలి మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో200మందికి దుప్పట్లు పంపణీ చేసారు. ఆదివారం పాతబొబ్బిలి దయగలగోడ 3సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా మింది విజయమోహనరావు మాజీ సైనికల సంఘం అద్యక్షులు రెడ్డి దామోదరరావు అద్యక్షతన తన సొంత నిధులు నూతన అద్యక్షడుగా ఎన్నికైనందుకు పేదలకు దుప్పట్లు పంఫిణీ చేసారు. అనంతరం దయ గల గోడ ప్రతినిధులు విజయమోహనరావుకు. సభ్యులకు ఘణంగా సన్మానించి జ్యాపికలు అందజేసారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ చోడిగంజి రమూషనాయుడు, మాజీ సైనిక జేసి రెడ్డి అప్పలనాయుడు, బి.ఈశ్వరరావు,ఎస్‌సతీష్. డాక్టర్ చైతన్య ఎంఎల్ రావు, గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు ఆధ్వర్యంలో మొత్తం కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా గొర్లె శ్రీరాములునాయుడు వర్ధంతి



**వీరఘట్టం, జనవరి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు మాజీ మంత్రి, కాపు నాయకులు గొర్లె శ్రీరాములు నాయుడు 18వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు మత్స పుండరీకం మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు కొనియాడారు. తూర్పుకాపులకు బిసి డి రిజర్వేషన్ వచ్చింది అతనివల్లేనని, జిఓ అంటే గొర్లె ఆర్డర్. ఆయన అడుగుజాడల్లో నడవాలని తూర్పుకాపు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు మండలం నాయకులు మాచర్ల అనిల్‌బాబు, కలమట అసిరినాయుడు, కర్నేన సాయిపవన్, కోడి వెంకటరావు, తదితర తూర్పుకాపు సభ్యులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పండి : శత్రుచర్ల



**జియ్యమ్మవలస (ప్రభాత వార్త) :** ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతున్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని టిడిపి సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు పిలుపునిచ్చారు. మండలంలోని తురక నాయుడువలసలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయరామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల నడ్డి విరిచిందన్నారు. నిత్యవసర వస్తువులు కరెంట్ ఛార్జీలు, గ్యాస్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచి పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి ఇప్పటి నుంచే అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జగదీశ్వరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. సకాలంలో రైతు పండించిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వారు తీవ్ర నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, మండల అధ్యక్షులు పళ్ళ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి లంక గోపాలం, నాయకులు శ్రీరామ్మూర్తినాయుడు, కృష్ణబాబు, సత్యంనాయుడు తురక నాయుడువలస సర్పంచ్ పి.సునీత, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగరలో ఘనంగా కందికొత్తల పండగ పూజలు



**గుమ్మలక్ష్మీపురం (ప్రభాత వార్త) :** మండలంలోని మారుమూల పంచాయతీ కేంద్రమైన వంగరలో ఆదివారం కందికొత్తల పండుగ వేడుకలను గిరిజనులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు బిడ్డిక పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి గ్రామ దేవతకు పూజలు నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండాలని, పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన గ్రామం, గిరిజన బతుకులు బాగు పడాలంటే మళ్లీ టిడిపి అధికారంలోకి రావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు బిడ్డిక సుధా ఉన్నారు.

# అసెంబ్లీ టికెట్ బీసీలకు స్వాగతిస్తాం

## – వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు అవనాపు విక్రమ్



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీల సంఖ్య 90 శాతం ఉందని, వైఎస్ఆర్ పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తునందున రానున్న ఎన్నికల్లో బీసీలకు టికెట్ ఇస్తే స్వాగతిస్తామని వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు అవనాపు విక్రమ్ అన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో బీసీల, మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని చెప్పారు. విజయనగరంలో బీసీలకు రాజ్యాధికారం రావాలని, ఆ దిశగా పార్టీ పెద్దలు ఆలోచన చేస్తారని, వచ్చే ఎన్నికల్లో కాకపోయినా, 2029 నాటికైనా తమ పార్టీ బీసీలకు టికెట్ ఇస్తారన్న అశాభావం వ్యక్తం చేశారు. విజయనగరం అసెంబ్లీలో ఏడాది కాలంగా బీసీ నినాదం గట్టిగా ఉందని, మరో వైపు నగరంలో బీసీ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం కూడా బీసీల గుర్తింపు తగ్గ పరిణామాలుగా ఆయన అభివర్ణించారు. అదేవిధంగా తాము ఏదో స్వార్థంతో రాజకీయాల్లోకి రాలేదని, తమ తండ్రి స్వర్గీయ అవనాపు సూరిబాబు ప్రజలకు సేవ చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి వచ్చారని, తమ చిన్న నాటి నుంచి తండ్రి ఆశయాలకు తగ్గట్టుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు తమ వంతు సేవలను అందిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో మహిళలకు 50 శాతం పదవులను కేటాయించడం ద్వారా తన భార్య భావనకు డీసీఎంఎస్ పదవి దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పి ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి అవుతారని, ఆ దిశగా తమకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, పార్టీ విజయానికి తమ వంతు కృషిని అందిస్తామన్నారు.

# ఆడారి తులసీరావు మరణం తీరనిలోటు



**శృంగవరపుకోట, జనవరి 8 ప్రభాతవార్త :** విశాఖ డైరీ చైర్మన్ ఆడారితులసీరావు మరణం తీరనిలోటని గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కాంద్రేగుల విశ్వేశ్వర రావు తెలిపారు. ఆదివారం భవానీనగర్‌లో గౌరీ సేవాసంఘం భవానీనగర్, భర్తాపురం, గవరపాలేం, గౌరీపురం ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆడారి తులసిరావు విశాఖడైరీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. పాడిరైతుల కుటుంబాలకు విధ్య, వైద్య పరంగా అనేక సౌకర్యాలు కల్పించారన్నారు. ఆడారి తులసీరావు డైరీ అభివృద్ధికి, ఉత్తరాంధ్ర పాలరైతుల కుటుంబాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి పెంటకోట తాతం నాయుడు, కార్యవర్గ సభ్యులు, పాలరైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు సమానత్వమే లక్ష్యంగా పనిచేయాలి



**సాలూరు, జనవరి 8 ప్రభాతవార్త :** 13వ జాతీయ మహాసభలు జయప్రదం కావాలని ఏ ఐడబ్ల్యూఏ (ఐద్వా) పట్టణ కమిటీ నాయకులు టి.ఇం దు,నాగమణి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత ఐద్వా మహాసభలు కేరళ తిరువనంత పురంలో ఈనెల 13 నుండి 16 తేది వరకు జరుగుతా యని జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ జెండా ఆవిష్క రించమన్నారు. మహాసభల్లో స్వాతంత్ర పోరాటం, మ హిళలు పాత్ర, మహిళల హక్కుల సాధన అనే అంశాల పై చర్చిస్తారని అన్నారు. మహిళ అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా మహిళ ప్రతినిధులు కొత్తమ్మ, తౌడమ్మ, సరస్వతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైకాపా మండల సమావేశం

**గజపతినగరం, జనవరి 9 ప్రభాతవార్త :** ఈ నెల 9న మధ్యాహ్నం రెండు గంటలకు గజపతినగరం మండల పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు వైకాపా అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి పి.ఎన్.మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గజపతినగరం పార్టీ కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ, ఎఎంసి చైర్మన్, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు.

# అభ్యుదయ పాఠశాలలో మెగారక్తదాన శిబిరం

**బొబ్బిలి, జనవరి 8 ప్రభాతవార్త :** స్థానిక అభ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ చింతాశారద, కరస్పాండెంట్ ఎం కూర్మినాయుడు అద్యర్యంలో మెగా రక్తదాన విభిరం ఏర్పాటు చేసారు. ఈరక్తధాన శిబిరంకు 202 యూనిట్లు రక్తనిధులను శేఖరించామని ప్రిన్సిపాల్ శారదతెలియజేసారు. ఈశిబిరంకు రాజా కళాల నుంచే 65 మంది విద్యార్దులు రక్తదానం చేసారని అన్నారు. ఎన్‌వివిఎన్ బ్లడ్ బ్యాంకు విజయనగరం వారిచేసి ఈకార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రక్తధానంచేసిన ప్రతి ఒక్కరు మరోకరి ప్రాణాపాయంలో ఉన్న వారిని కాపాడడంలో కీలకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంకువిద్యార్దులు ఉపాధ్యాయులు వంజరాపు జగదీశ్వరరావు హాజరైన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




**విజయనగరం (ప్రభాత వార్త) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఎన్‌సిఎస్ థియేటర్ వెనుక గల ఇన్‌స్పైర్ స్కూల్ ఆవరణలో టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఏపీ టైక్వాండో అసోసియేషన్ నిర్వహణలో విజయనగ రానికి చెందిన విన్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోచ్‌లు, క్రీడాకారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు జీవితంలో భాగస్వా మ్యం కావాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢ త్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం వల్ల టైక్వాండో క్రీడాకారులు మరింత మెలకువలు నేర్చుకొని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను సత్కరించారు. చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిఫరీ కోదండరాం, పెద్దింటి లక్ష్మీనారాయణ, క్రీడాకారులు ఉన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



**సీతానగరం (ప్రభాత వార్త) :** మండలంలోని గుచ్చుమిలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇంకా అర్హులైన పేదలు ఉంటే వారికి అందించడానికి ప్రయత్నిస్తుందన్నారు. అంతేకాక సమస్యను అక్కడికక్కడ పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఎం.బాబ్జీ, ఎంపిటిసి సభ్యులు చల్లాపు జగదీష్, సర్పంచ్ శ్రీదేవి, వైసిపి నాయకులు బి.శ్రీరాములునాయుడు, శంకరరావు, ఎం.మన్మధరావు, ఎం.ధనుంజయనాయుడు, బి.చిట్టిరాజు, బి.సూర్య నారాయణ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# భారత్ సిరీస్‌తోనే ఫామ్‌లోకి వచ్చా!

## మా ఓటమిని శాసించిన సూర్యకుమార్

## శ్రీలంక కెప్టెన్ దసున్ షనక

**రాజ్‌కోట్:** టి20 మూడో మ్యాచ్‌లో సూర్య కుమార్ అసాధారణ ఇన్నింగ్స్‌కు తల వంచాల్సి వచ్చిందని శ్రీలంక కెప్టెన్ దసున్ షనక అన్నాడు. శ్రీలంక మూడో మ్యాచ్‌లో 91 పరుగులతో చిత్తయింది. ఈమ్యాచ్ తర్వాత ఓటమిపై స్పందించిన షనక సూర్య ఒక్కడే తమ విజయావకాశాలను దెబ్బతీసా



డన్నాడు. ఈమ్యాచ్‌లో ఓడినా టీమ్‌గా ఎన్నో సానుకూల అంశాలు లాభించాయన్నాడు. భారత్‌కు రాకముందు ఫామ్‌లో లేనని, సిరీస్‌ప్రారంభమైన తర్వాతనే ఫామ్‌లోకి వచ్చానన్నాడు. తన వ్యక్తిగత ప్రదర్శన తనకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈసిరీస్‌లో మా ఆటగాళ్లకూడా అద్భుతమైన పోరాటం చూపించారు. చాలా సానుకూల అంవాలున్నాయి. నాకు వేలికి గాయం ఉండటంతోనే ఈసిరీస్‌లో ఎక్కువ బౌలింగ్‌చేయలేదు.

వన్డేల్లో బౌలింగ్‌తోరాణిస్తా. ఈ సిరీస్‌లోభారత్ అద్భుతంగా ఆడింది. సూర్య ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మైదానంలో మా క్రికెటర్లనుప్రశాంతంగా ఉంచాలనుకున్నానని, పరిస్థితులకు తగ్గట్లు ఆడటం ఎలాగో నేర్చుకోవాలనుకున్నా అని షనక వెల్లడించాడు.




# నా ఆటవెనుక ఎంతోకష్టం ఉంది..

## సూర్యకుమార్ వెల్లడి

**రాజ్‌కోట్:** శ్రీలంకతోజరిగినమూడో వన్డేలో భారత్ జట్టును గెలిపించిన సూర్యకుమార్ తన కష్టానికి ఫలితం వచ్చిందని చెప్పాడు. ఈమ్యాచ్‌లో సూర్యకుమార్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. 200కిపైగా స్ట్రైక్‌రేటుతో లంకబౌలర్లపై విరుచుకుపడిన ఆతడు ఎడాపెడా బౌండరీలు బాదేశాడు. కేవలం 51 బంతుల్లోనే 112పరుగులతో అజేయంగానిలిచాడు. తొమ్మిదిఫోర్లు, ఏడు సిక్సులున్నాయి. ఆతడికే ప్లేయర్ఆఫ్‌దిమ్యాచ్ వరించింది. ఈక్రమంలో సూర్య మాట్లాడుతూ తన ఆటవెనుక చాలా కష్టం దాగుందని చెప్పాడు. మ్యాచ్‌కోసం ప్రిపేర్ అయ్యే సమయంలో మాపై ఒత్తిడి తెచ్చుకోడంకూడా ముఖ్యం. ప్రాక్టీస్‌లో ఆపనిచేస్తే మ్యాచ్ ఆడటంకొంచెం సువవవుతుంది. ఆటలో చాలా హార్డ్‌వర్క్ ఉంటుంది. క్వాలిటీ ప్రాక్టీస్ సెషన్స్‌కూడా ముఖ్యం. నీ ఆటేంటో అర్థంచేసుకుని దానికి తగ్గట్లే ప్రిపేర్‌కావాలని సూర్యకుమార్‌యాదవ్ వివరించాడు. బ్యాటర్‌కు వెనుకవైపు ఉండే బౌండరీలు 50నుంచి 60 మీటర్లుమాత్రమే ఉంటాయని వాటిని తాను టార్గెట్‌చేసానని సూర్య చెప్పాడు. తన ఆటవిషయంలో హెడ్‌కోచ్‌రాహుల్‌ద్రావిడ్ పెద్దగా జోక్యంచేసుకోడని చెప్పినసూర్యకుమార్ రాహుల్‌భాయ్ నా ఆటను నన్ను ఎంజాయ్‌చేయడానికి వదిలేస్తాడు. నీ ఆటతీరును నువ్వు బాగా ఎంజాయ్‌చెయ్యి.నువ్వు ఎలా ఫీలవుతున్నావో దాన్ని ఎక్స్‌ప్రెస్‌చెయ్యి అంతే ఇంకేం ఆలోచించవద్దు అని రాహుల్‌చెప్పాడని ఎస్కేవై అన్నాడు.

# పేరుప్రతిష్టలు కోరుకోవడం ఒక జబ్బు

## ఇర్ఫాన్ జయంతిరోజున కోహ్లీ పోస్ట్ వైరల్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేసిరీస్‌ప్రారంబానికి ముందు టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ సస్పెన్స్ ఇన్‌స్టాస్టోరీపోస్టు చేసాడు. దివంగత బాలివుడ్‌నటుడు ఇర్ఫాన్‌ఖాన్‌సూక్తిని విరాట్ ఇన్‌స్టాలోపోస్టుచేయడం చర్చలకు తావిచ్చింది. పేరుప్రఖ్యాతులు కావాలనుకోవడం ఓజబ్బు. ఏదో ఒకరోజు ఈజబ్బునుంచి ఈకోరికనుంచి బయటపడేందుకు నేను కోరుకుంటానని, పేరుప్రఖ్యాతులు పెద్ద సమస్యకానేకాదని, జీవితాన్ని అనుభవించడం, సాధారణంగా గడపడం సరిపోతుందని గతంలో ఇర్ఫాన్‌ఖాన్ పేర్కొన్న సూక్తిని కోహ్లీ ఇన్‌స్టాస్టోరీగాపోస్టుచేసాడు. జనవరి 7న ఇర్ఫాన్‌జయంతి. దేశంలోని ప్రతిభకలిగిన నటుల్లో ఒకడిగా గుర్తింపుపొందిన ఇర్ఫాన్ 2020 ఏప్రిల్‌లోకన్ను మూసాడు.

సుదీర్ఘకాలం కేన్సర్‌తోపోరాటంలో ఆయన చివరకు కన్నుమూసాడు. విరాట్‌సతీమణి అనుష్కశర్మకూడా అదే రోజురాత్రి అదేపోస్టుచేసింది. ఇర్ఫాన్ మాట్లాడిన ఫేమస్ క్లిప్‌ను కూడా జతచేసింది. శ్రీలంక సిరీస్‌కు దూరంగా ఉన్న కోహ్లీ జనవరి 10నుంచి ప్రారంభం అవుతున్న వన్డేసిరీస్‌కోసం సన్నద్ధం అవుతున్నాడు.

గువాహతి వేదికగా తొలివన్డే జరుగుతుండగా కోహ్లీ ఆదివారమేముంబైనుంచి బయలుదేరి అక్కడికిచేరాడు. ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్‌జరిగేక్రమంలో బిసిసిఐ మొత్తం ఫోకస్ వన్డేక్రికెట్‌పైనే ఉంచింది. బంగ్లాదేశ్‌పై సెంచరీచేసిన కోహ్లీ వన్డేల్లో మూడున్నరేళ్లసెంచరీల కరువును తీర్చుకున్నాడు.

# సెంచరీ చేసిన చేతులు ముద్దాడిన చాహల్



**రాజ్‌కోట్:** శ్రీలంకతో జరిగినమూడో టి20లో సూర్యకుమార్ యాదవ్ అద్భుత శతకంతో భారత్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు. సూర్య ఆటతీరునుప్రత్యక్షంగా చూసిన రాజ్‌కోట్‌వాసులు పులకించిపోయారు. మిస్టర్ 360 ఆటకు మొత్తం ఫిదా అయ్యారు. సూర్య ఆటను సమీపంనుంచి చూసిన భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అయితే తనను తాను మైమరిచిపోయాడు. మ్యాచ్‌అనంతరం ఎవరూ ఊహించని విదంగాసెంచరీ బాదిన చేతులు ఇవేనా అన్నట్లు ఎస్కేవై చేతులు తనచేతుల్లోకి తీసుకుని కళ్లకు అద్దుకుని చాహల్ తర్వాత ముద్దాడాడు. ఇపుడు ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. మ్యాచ్‌తర్వాత డ్రెస్సింగ్‌రూమ్‌కు చేరిన సూర్య రిలాక్స్ అవుతుండగా అప్పటికే అక్కడ సోఫాలో ఉన్న చాహల్ సూర్యకు తానే బ్యాటింగ్‌శిక్షణ ఇచ్చానన్నట్లు సైగచేసాడు. వెంటనే స్పందించిన సూర్య ఈయనే నాబ్యాటింగ్‌కోచ్ అని చాహల్‌ను విడియోతీస్తున్న వ్యక్తికి పరిచయంచేసాడు. సూర్య నాటౌట్ శతకానికి ఫిదా అయిన కోహ్లీ ఫైర్‌సింబల్‌తో సూర్యను ట్యాగ్‌చేసి ఇన్‌స్టాపోస్టుచేస్తే థ్యాంక్స్ చెప్పిన సూర్య తర్వాత కేక్‌కట్‌చేసి అభిమానులను అలరించాడు. టి20ల్లో సత్తాచాటిన సూర్య శ్రీలంకతో వన్డేసిరీస్‌లోనూ బరిలోకి దిగనున్నాడు. కివీస్‌తో వన్డేసిరీస్‌లోను ఆడినా సూర్య ఆశించినట్లు రానించలేదు. ఈ ఏడాది వన్డేవరల్డ్‌కప్ క్రమంలో సూర్యవన్డేల్లోనూ రాణిస్తే భారతజట్టు బ్యాటింగ్ మరింత బలపడుతుందని అంచనా. సూర్యను టెస్టుల్లోకూడా ఆడించాలని గౌతమ్‌గంభీర్‌లాంటిమాజీలు డిమాండ్‌చేస్తున్నారు.

# డబ్ల్యుటిసి ఫైనల్‌లో శ్రీలంకనుంచే భారత్‌కు ముప్పు!



**సిడ్నీ:** దక్షిణాఫ్రికాతో సిడ్నీవేదికగాజరిగిన మూడోటెస్టుడ్రాగాముగిసింది. దీనితోమూడుమ్యాచ్‌లసిరీస్‌ను 2:0తో ఆస్ట్రేలియా సొంతంచేసుకంది.వరల్డ్ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ను ఆస్ట్రేలియా దాదాపుగా ఖరారుచేసుకుంది. డబ్ల్యుటిసి పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా 75.56శాతంతో తమ అగ్రస్థానాన్ని మరింత సుస్థిరంచేసుకుంది.

అలాగే రెండోస్థానంకోసం పోటీపడుతున్న దక్షిణాఫ్రికా ఇపుడు 48.72 శాతంతో నాలుగోస్థానానికి పడిపోయింది. మూడోస్థానంలో శ్రీలంక 55.33శాతంతో ఉంది. బంగ్లాదేశ్‌పై సిరీస్‌విజయంతో టీమిండియా 99 పాయింట్లతో 58.93శాతంతో రెండోస్థానంలోకొనసాగుతోంది. మరోవైపుఐదోస్థానంలో 46.97 శాతంతో ఇంగ్లండ్ ఉంది. ఆసీస్‌చేతిలో 0:2 తేడాతోదక్షిణాఫ్రికా ఓడిపోవడంతో వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కు భారత్‌చేరడం సులువు అయింది. కానీ మూడోస్థానంలోఉన్నశ్రీలంకనుంచి టీమిండియాకు ముప్పు ఉంది. స్వదేశంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను 4:1తో భారత్‌ఓడిస్తే ఎలాంటి సంబంధంలేకుండా రోహిత్‌సేన 61.92 పాయింట్లతో ఫైనల్‌కు చేరుతుంది. అలాగే శ్రీలంక ఈ ఏడాది మార్చిలో న్యూజిలాండ్‌పర్యటనకువెళ్లనుంది పర్యటనలోభాగంగారెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్ ఆడుతుంది. ఒకవేళ సిరీస్‌ను లంక క్లీన్‌స్వీప్‌చేస్తే శ్రీలంక ఖాతాలో 61.11 పర్సంటేజి పాయింట్లకు చేరుతుంది.

# ఆరేడునెలలు పంత్‌కు బిసిసిఐ పూర్తి జీతం

## పెద్దమనసు చాటుకున్న నియంత్రణ మండలి

**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బిసిసిఐ మరోసారి పూర్తి అండగా నిలిచింది. ఇప్పటికే పంత్‌ఆరోగ్యాన్ని ప్రతి నిత్యం పర్యవేక్షిస్తున్న బిసిసిఐ మరో కీలకనిర్ణయం తీసుకుంది. రాబోయే ఆరేడునెలలు గాయంతో



పంత్‌క్రికెట్‌కు దూరం అయినా ఆతడి మొత్తం జీతాన్ని చెల్లించాలనినిర్ణయించింది. ప్రస్తుతం బిసిసిఐ సెంట్రల్‌కాంట్రాక్టు ఏ కేటగిరీలో ఉన్నాడు. అంటేప్రతి ఏటా 5కోట్లరూపాయలు జీతంరూపంలో పంత్‌కు అందుతుంది. ఇపుడు పంత్‌కొన్ని నెలలపాటుక్రికెట్‌కు దూరమైనా ఆతడికిపూర్తిజీతం అందుతుంది. అలాగే పంత్‌కు ఊపిఎల్‌లో ఢిల్లీ కేపిటల్స్ కాంట్రాక్టుకూడా ఉంది. ఇందుకుగాను రూ.16 కోట్ల వేతనం అందుతుంది. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న పంత్ ఈ ఏడాద ఐపిఎల్‌కు దూరం అయినట్లే. ఈక్రమంలో ఐపిఎల్ 2023 ఆడకపోయినా మొత్తంచెల్లిం చాలని బిసిసిఐ ఆదేశాలు జారీచేసిందని వినికిడి. సెంట్రల్‌కాంట్రాక్టుపొందిన ఆటగాళ్లకు బీమాఉంటుంది. గాయపడితే బోర్డు మొత్తం చెల్లిస్తుంది. ఐపిఎల్‌లోకూడా ఇదేవిధానం అమలులోఉంది. ఐపిఎల్‌లోఫ్రాంచైజీకాకుండా బీమా సంస్థలు ఆటగాడికి మొత్తంచెల్లిస్తాయి. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో పంత్ చికిత్సపొందుతున్నాడు. ఆతడికిమోకాలి సర్జరీ విజయవంతం అయింది.

# ఐసిఐసిఐ మ్యూచువల్ ఫండ్స్‌లో టాప్ టెన్ ఇవే

**ముంబై, జనవరి 8:** రోజురోజుకు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య పెరుగు




తోంది. గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం చాలా మంది రాబడిని ఇస్తున్నాయి. ఐసిఐసిఐ కమోడిటీ మ్యూచువల్ ఫండ్ పథకం గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 40.48శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.3.30 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ టెక్నాలజీ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 32.44 శాతం రాబడిని ఇస్తోంది. ఈపథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.61 లక్షలకు పెంచింది. అదేవిధంగా ఐసిఐసిఐ స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్ పథకం గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 29.09శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.36 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ గత 3 సంవత్స రాలుగా ప్రతి సంవత్సరం సగటున 26.21 శాతం రాబడిని ఇస్తోంది. ఈపథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.17 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఇండియా

ఆపర్చునిటీస్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 25.63శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.14 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ వాల్యూ

డిస్కవరి మ్యూచువల్ ఫండ్ పథకం గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 25.37 శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3సంవత్సరాలలో రూ.లక్ష పెట్టు బడిని రూ.2.12 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ థీమా టిక్ అడ్వాంటేజ్ ఫండ్ మ్యూచు వల్ ఫండ్ పథకం గత 3 సంవ త్సరాలుగా ప్రతి సంవత్సరం సగటు న 24.23శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టు బడిని రూ.2.05 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఫార్మా హెల్త్‌కేర్ అండ్ డయాగ్నోస్టిక్స్ మ్యూచు వల్ ఫండ్ పథకం గత

మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 23.64 శాతం రాబడిని అందిస్తోంది. ఈ పథ కం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ.2.02 లక్షలకు పెంచింది. ఐసిఐసిఐ ఎంఎన్‌సి మ్యూచువల్ ఫండ్ పథకం గత మూడు సంవత్సరాలుగా ప్రతి

సంవత్సరం సగటున 23.27శాతం రాబడిని ఇస్తోంది. ఈ పథకం 3 సంవత్సరాలలో రూ.లక్ష పెట్టుబడిని రూ. 2.00 లక్షలకు పెంచింది. అదేవిధంగా ఐసిఐసిఐ డివిడెండ్ దిగుబడి ఈక్విటీ మ్యూచు వల్ ఫండ్ పథకం గత 3 సంవత్సరాలుగా ప్రతి సంవత్స రం సగటున 23.04శాతం రాబడిని ఇస్తోంది. ఈ

# ఐపిఒకు ముందే పెరుగుతున్న స్టాక్

**ముంబై, జనవరి 8:** టాటా టెక్నాలజీస్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కాక ముందే భారీగా పెరుగుతోంది. అన్‌లిస్టెడ్ మార్కెట్లో టాటా టెక్నాలజీస్ స్టాక్ గత 3 వారాల్లో 30శాతం పెరిగింది. టాటా టెక్నాల




జీస్ ఐపిఒకి టాటా మోటార్స్ ఆమోదం తెలిపినప్పటి నుంచి అన్‌లిస్టెడ్ మార్కెట్లో టాటా టెక్నాలజీస్ స్టాక్ పెరుగుతూనే ఉంది. ఈ షేరు ప్రస్తుతం అన్‌లిస్టెడ్ మార్కెట్లో దాదాపు రూ.7,300 ట్రేడ్ అవుతోంది. ఈ స్టాక్ అంతకుముందు రూ.5,500గా ఉంది. ఇటీవల కంపెనీ ప్రతి

షేరుకు బదులుగా ఒక బోనస్ షేరును ఇవ్వాలని నిర్ణయించింది. దీని కోసం జనవరి 16, 2023 రికార్డ్ తేదీగా నిర్ణయించారు. అలాగే షేర్ స్ప్లిట్ చేయనున్నారు. ఒక షేర్‌ను 5 షేర్లుగా విభజించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. టాటా టెక్నాలజీస్‌లో పెట్టుబడుల ఉపసంహరణను కంపెనీ పరిశీలిస్తున్నట్లు టాటా మోటార్స్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. టాటా టెక్నాల

జీస్ టాటా మోటార్స్ అనుబంధ సంస్థ. ఉత్పత్తి ఇంజినీరింగ్, డిజిటల్ సేవలతో అనుసంధానించిన టాటా టెక్నాలజీ ఐపిఒను తీసుకురావ

డానికి అవసరమైన ప్రారంభ చర్యలను ప్రారంభించింది. టాటా మోటార్స్ ప్లాన్ విజయవంతమైతే, 2004లో టిసిఎస్ ఐపిఒ తర్వాత టాటా గ్రూప్ తీసుకొచ్చిన మొదటి ఐపిఒ ఇదే అవుతుంది. సుమారు 18 సంవత్సరాల క్రితం

దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐపిఒ వచ్చింది. అప్పట్లో రతన్ టాటా గ్రూప్ చైర్మన్‌గా ఉండేవారు. అయితే 2017లో ఎన్ చంద్రశేఖరన్ టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టాటా గ్రూప్ కంపెనీకి ఇదే తొలి ఐపిఒ అవుతుంది.

# వాణిజ్యం

# భారత్‌లో ప్రతి పావు గంటకో లగ్జరీ కారు అమ్మకం

**న్యూఢిల్లీ, జనవరి 8:** అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు, పొరుగున ఉన్న చైనా ఆర్థికంగా కష్టాలను చూస్తుంటే, భారతీయులు ప్రతి పావు గంటకో ఖరీదైన కారును, అంటే గంటకు నాలుగు కార్ల చొప్పున 2022లో కొనుగోలు చేశారు. దేశ ఆర్థిక రంగ కార్యకలాపాలు కరోనా లాక్‌డౌన్‌ల దశ నుంచి పూర్తిస్థాయిలో సాధారణంగా మారిపోవడంతో, వాహన అమ్మకాలు కరోనా ముందు నాటి గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 2022లో మన దేశంలో సుమారు 38వేల లగ్జరీ కార్లు అమ్ముడుపోయాయి. అంటే రోజుకు 104 కార్ల చొప్పున కంపెనీలు విక్రయించాయి. 2021లో ఉన్న గణాంకాలతో పోలిస్తే 50శాతం ఎక్కువ. కానీ 2018లో నమోదైన లగ్జరీ కార్ల అమ్మకాల రికార్డు 40వేల మార్క్ ఇంకా అధిగమించలేదు. రూ.10లక్షల కు పైన ఖరీదైన కార్లు గతేడాది 37.9లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. 2021తో పోలిస్తే 23 శాతం ఎక్కువ. రూ.కోటి అంతకు మించిన ధరతో కూడినవి

లగ్జరీ కార్ల కిందకు వస్తాయి. లగ్జరీ కార్ల విక్రయాల్లో మెర్సెడెజ్ బెంజ్, బిఎండబ్ల్యూ, ఆడి మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. మెర్సెడెజ్ బెంజ్ వద్ద ప్రస్తుతం 6వేల కార్లకు బుకింగ్‌లు



ఉన్నాయి. వీటికి నాలుగు నుంచి తొమ్మిది నెలల వెయిటింగ్ ఉంది. వృత్తి నిపుణులు, అధిక వేతనాల్లోని యువ వర్గం కార్ల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తున్నారు.

# ఆ పరిశ్రమలో ఉద్యోగులకు భారీ డిమాండ్

**ముంబై, జనవరి 8:** గడచిన యేడాది కాలంలో కార్మికులు, గ్రే కాలర్ ఉద్యోగాలు నాలుగు రెట్లు పెరిగాయి. డిజిటైజేషన్, ఆటోమేషన్, మారుతున్న పని విధానాలు తదితర అంశాలు ఇందుకు కారణం. క్వెస్ కార్ప్ అనుబంధ సంస్థ బిలియన్ కెరియన్స్ ప్లాట్‌ఫామ్‌లో నమోదైన పోస్టింగ్స్‌కు సంబంధించిన డేటాలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. 2021లో బ్లూ, గ్రే కాలర్ పరిశ్రమలో ఖాళీలు 26.26 లక్షలుగా ఉండగా, 2022లో 1.05 కోట్లకు పెరిగాయి. డేటా ప్రకారం కంపెనీ ఉత్పాదకతను, సమర్థతను పెంచుకునేందుకు నైపుణ్యాలున్న వారిని పెద్ద ఎత్తున తీసుకోవడంపై దృష్టిపెడుతున్నాయి. టెక్నాలజీ ద్వారా హైరింగ్ ప్రక్రియలను రిక్రూటర్లు గణనీయంగా మెరుగుపర్చుకుంటారని, ఉద్యోగులను అటే పెట్టుకోవడంపైనా దృష్టిపెట్టనున్నారని బిలియన్ కెరియర్స్ సీనియర్ విపి అజయ్ కుమార్ సింగ్ తెలిపారు.



# బోనస్ షేర్లను ప్రకటించిన 'రెహతాన్'

**ముంబై, జనవరి 8:** రెహతాన్ ఇన్వెస్టర్లకు ఉచితంగా బోనస్ షేర్లను అందిస్తోంది. దీని ద్వారా తన పెట్టుబడిదారులకు కనక వర్షం కురిపిస్తోంది. ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ తన ఇన్వెస్టర్లకు ఒకేసారి రెండు ప్రయోజనాలను అందిస్తోంది. అవేంటంటే, తన పెట్టుబడిదారులకు కంపెనీ బోనస్ షేర్లను అందించడంతో పాటు స్టాక్ స్పినట్ కూడా చేయనున్నట్లు ప్రకటించింది రెహతాన్ టిఎంటి. కంపెనీ ప్రస్తుతం టిఎంటి బార్లు, రౌండ్ బార్లను తయారు చేసే వ్యాపారంలో ఉంది. 2022 సెప్టెంబరులో మార్కెట్లోకి వచ్చిన రెహతాన్ టిఎంటి ఎస్ఎంఇ ఐపిఒ భారీ లాభాలు పొందింది. అప్పట్లో ఒక్కో షేరుకు కంపెనీ రూ.70కి షేర్లను ఐపిఒ సమయంలో ఇష్యూ చేసింది.

కానీ ఈ రోజు ఈ స్టాక్ రూ.440 వద్ద కొనసాగుతోంది. అంటే స్టాక్ ఈ కాలంలో ఇన్వెస్టర్లకు 528.57 శాతం రాబడిని అందించింది. ఐపిఒ సమయంలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు కేవలం నెలల కాలంలోనే మంచి రాబడిని పొందుతున్నారు. అలా లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి మార్కెట్ విలువ ప్రకారం రూ.6.83 లక్షల రాబడి లభించింది.

రెహతాన్ టిఎంటి కంపెనీ బోర్డు ఒక్కో ఈక్విటీ షేరును 10 షేర్లుగా విభజించాలని నిర్ణయించింది. దీని కోసం బోర్డు తన ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం ఒక్కో స్టాక్ ఫేస్ వాల్యూ రూ.10గా ఉంది. షేర్ల స్ప్లిట్ తర్వాత ఫేస్ వాల్యూ ఒక్కో షేరుకు తగ్గనుంది. మార్కెట్లో షేర్ల లిక్విడిటీని పెంచేందుకు కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా మరింత సరసమైన ధరకు షేర్లు అందుబాటులో ఉంటాయని, అది ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్ అని



చెప్పుకోవాలి. రికార్డు తేదీ వరకు కంపెనీ ఈక్విటీ షేర్‌హోల్డర్లు కలిగి ఉన్న ప్రతి 4 షేర్లకు 11బోనస్ షేర్లను జారీచేయడానికి బోర్డు ఆమోదం తెలిపింది. రికార్డు తేదీని కంపెనీ త్వరలోనే ప్రకటించనుంది. కంపెనీ రెండు ప్రకటనల తర్వాత ఇన్వెస్టర్లలో కొత్త జోష్ మొదలైంది. 2023 ఫిబ్రవరిలో కంపెనీ వెల్లడించనున్న ఫలితాల కోసం వేచి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పటి వరకు షేరుకు రూ.400 బలమైన మద్దతు స్థాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.